




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 4 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 101

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహుళ నవమి మ.12.28, అనూరాధ తె.3.50 వర్జ్యం ఉ.7.15 నుంచి 11.04 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం సా.4.26 నుంచి 5.12 వరకు

## పంజాబ్ గవర్నర్ రాజీనామా



6లో

- రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన పురోహిత్
- చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ పదవికి కూడా రాజీనామా
- వ్యక్తగత కారణాలతో రాజీనామా చేస్తున్నానన్న పురోహిత్

## రాజకీయ కురువృద్ధుడు అద్వాణీకి భారతరత్న పురస్కారం

- తనకు భారతరత్న రావడంపై కంటతడి పెట్టుకున్న అగ్రనేత!
- ఇది తన సేవలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవమన్న అద్వాణీ
- దేశం తనకు అప్పగించిన ప్రతి పనిని శక్తివంచన లేకుండా నిర్వహించానన్న అద్వాణీ
- దీన్ దయాళ్ ఉపాధ్యాయ, వాజ్ పేయిని తలుకుచున్న వైనం
- అద్వాణీకి భారతరత్న.. ఎంతో ఆనందంగా ఉందన్న మోడీ
- అద్వాణీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రకటించిన భారత ప్రభుత్వం
- అద్వాణీతో మాట్లాడి, అభినందనలు తెలియజేశానన్న మోడీ
- దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవన్న ప్రధాని




రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో గౌరవించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. దేశాభివృద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు. అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపా.

## మైనారిటీలకు సీఎం రేవంత్ పెద్దపీట

- అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- మైనార్టీల పక్షపాతిగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు
- వారి బాగోగులు తాను స్వీకరిస్తా
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- సచివాలయంలో మైనారిటీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ
- పలు అంశాలపై లోతుగా చర్చ
- హాజరైన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, వివిధ జిల్లాల మైనారిటీ ప్రతినిధులు



3లో

మైనారిటీల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించినట్లు చెప్పారు. శనివారం ఆయన రాష్ట్ర సచివాలయంలో మైనార్టీ ప్రతినిధులకు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ మాత్రమే మైనారిటీల పక్షపాతి అని నిరూపించుకున్నదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో సహకరించిన మైనార్టీ ప్రజానీకానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్కారు తరపున సేవాలాల్ ఉత్సవాలు



- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పరిశీలిస్తామని హామీ
- సీఎంతో భేటీ అయిన ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

వివరాలు-3లో

## మాల్దీవుల్లో సైన్యం ఉపసంహరణకు భారత్ ఓకే



6లో

- భారత సైనిక సిబ్బందిని వెనక్కు తీసుకోవాలన్న అధ్యక్షుడు ముయిజ్జు
- సైనిక సిబ్బంది స్థానంలో భారత్ పౌర సిబ్బందిని రంగంలోకి
- మార్చ్ 10లోగా ఒక వాయుసేన స్థావరంలో పౌర సిబ్బంది మోహరింపు

## ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం

- పాల్గొన్న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

ఐఎన్ఎస్ సంధాయక్ సర్వే నౌకను భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం జాతికి అంకితం ఇచ్చారు. తూర్పు నౌకాదళ ముఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో విశాఖలోని నేవల్ డాక్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో నౌకాదళ అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్కర్ పాల్గొన్నారు.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నా సైన్యం మీరే

- జరిగిన మంచిని వంద మందికి చెప్పాలి
- 57 నెలల్లో మీ బిడ్డ 124 సార్లు బటన్ నొక్కాడు
- ఆ అక్క చెల్లెమ్మలే మన స్టార్ క్యాంపెయినర్లు
- ఏలూరు జిల్లా దెందులూరులో నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




2లో

## ఉద్యోగుల ప్రాణాలు తీసేది జగన్ ప్రభుత్వం



2లో

- ఉద్యోగులారా ఆత్మహత్యలొద్దు..ఆత్మస్థైర్యంతో ఉండండి
- నరహంతక వైసీపీ పాలనని అంతమొందిద్దాం రండి
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు

## దూడూ బసవన్నలు మనకొద్దు

- కొట్లాడే ఎంపీలు కావాలి
- ఫిబ్రవరి 9 వచ్చింది..రుణమాఫీ ఎక్కడ..?
- మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- గ్రేటర్‌లో అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించిన నగరవాసులు
- పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



3లో

పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై కొట్లాడే ఎంపీలు కావాలి..కానీ దూడూ బసవన్నలు కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

## అంతా ఇంతే!




సంతోషం సార్ దీనికైనా ఎవరూ అడ్డు పడలేదు

## జగన్ రెడ్డికి శాంతి భద్రతలపై శ్రద్ధ లేదు

- తహసీల్దార్ రమణయ్య హత్య రాష్ట్రంలోని శాంతి భద్రతలకు అద్దం పడుతోంది
- చట్టబద్ధంగా పనిచేస్తూ వైసీపీ నేతల అవినీతికి అడ్డుతగిలిన అధికారులపై వేధింపులు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



2లో

సీఎం జగన్ రెడ్డికి తన ఆర్థిక భద్రతపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని శాంతి భద్రతలపై లేకపోవటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

- బీసీలను మోసం చేస్తున్న బీజేపీ
- బీసీ బిల్లు పెట్టేందుకు నిర్లక్ష్యమే
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రి ఏర్పాటు పై మౌనం
- తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 9 ఎంపీ సీట్లు ఇవ్వాలి
- బీసీ వ్యతిరేక పార్టీలకు తగిన గుణపాఠం తప్పదు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



వివరాలు-3లో

## ఉగ్రవాదులకు, కాంగ్రెస్ వారికి తేడా లేదు

- దక్షిణ, ఉత్తర దేశాలుగా విభజించాలన్న కాంగ్రెస్ ఎంపీపై బండి సంజయ్ ఆగ్రహం
- అయోధ్య రామాలయాన్ని నిర్మించింది మేమే.. ఏం చేసుకుంటారో చేసుకోండన్న బండి సంజయ్
- అద్వాణీకి భారతరత్న ఇవ్వడంపై హర్షం

పత్యేక దేశంగా ప్రకటించాలని తీవ్రవాదులు, ఖలిస్థాన్ దేశం కావాలని ఉగ్రవాదులు చెబుతున్నారని... ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ సురేశ్ దేశాన్ని దక్షిణ దేశంగా, ఉత్తర దేశంగా విభజించాలని దారుణమైన వ్యాఖ్యలు చేశారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మండిపడ్డారు.



6లో



## చంద్రబాబు ఉచ్చులో ఉన్నంత కాలం షర్మిల మాకు రాజకీయ శత్రువు

● వైఎస్సార్ కుటుంబంలో చంద్రబాబు చిచ్చుపెడుతున్నారన్న ● వైఎస్ కుటుంబం విడిపోవడానికి చంద్రబాబే కారణమని ఆరోపణ ● షర్మిల కాంగ్రెస్‌లో చేరడం చంద్రబాబు కుట్ర అని వెల్లడి

ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుపై విమర్శనాస్త్రాలు సంధించారు. వైఎస్సార్ కుటుంబంలో చంద్రబాబు చిచ్చుపెడుతున్నారని అన్నారు. వైఎస్సార్ కుటుంబంలో చీలికలు రావడానికి ముఖ్య కారకుడు చంద్రబాబేనని, షర్మిల కూడా చంద్రబాబు ఉచ్చులో పడ్డారని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఉచ్చులో ఉన్నంత కాలం షర్మిలను తాము రాజకీయ శత్రువుగానే భావిస్తామని స్పష్టం చేశారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడం వెనుక చంద్రబాబు కుట్ర ఉందని ఆరోపించారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో చచ్చిపోయిందని... కాంగ్రెస్ లో ఉన్నవాళ్లంతా ఎప్పుడో వైసీపీలోకి వచ్చేశారని వివరించారు. రఘువీరా, షర్మిల, గిడుగు రుద్రరాజు, కేవీపీ.. ఈ నలుగురు మాత్రమే చచ్చిన కాంగ్రెస్ పార్టీని మోస్తున్నారని ఎద్దేవా చేశారు.

# నా సైన్యం మీరే



● జరిగిన మంచిని వంద మందికి చెప్పాలి ● 57 నెలల్లో మీ బిడ్డ 124 సార్లు బటన్ నొక్కాడు
● ఆ అక్క చెల్లెమ్మలే మన స్టార్ క్యాంపెయినర్లు ● ఏలూరు జిల్లా దెందులూరులో నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఏలూరు జిల్లా దెందులూరు : వచ్చే ఎన్నికలు పేదల భవిష్యత్తును నిర్ణయించేవని, జరిగిన మంచిని వంద మందికి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కేడర్‌కు పిలుపు ఇచ్చారు. శనివారం ఏలూరు జిల్లా దెందులూరులో నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానుల్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికలప్పుడు కొందరు వాగ్దానాలు చేస్తారు.. మేనిఫెస్టోలు రిలీజ్ చేస్తారు. ఆ తర్వాత చెత్త బుట్టలో పడేస్తారు. అది వాళ్లకు అలవాటైన పనే. అయితే 99 శాతం హామీల అమలుతో మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చేందే మీ జగన్. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. కళ్లుండి ఈర్ష్యతో చూడలేని కబోదిలు ఏమంటున్నారో అంతా వింటున్నారు. అబద్ధాల పునాదుల మీద వాళ్ల ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఈ ఎన్నికలు ఎందుకు ముఖ్యమో, అవసరమో ప్రతీ ఒక్కరికీ మీరే చెప్పాలి. కేవలం ఒక ఎమ్మెల్యే, ఎంపీనో ఎన్నుకునే ఎన్నిక కాదు. ఈ ఎన్నికలు ఈ రాష్ట్రంలో ఈ 57 నెలలుగా పేదలకు అందుతున్న సంక్షేమాన్ని నిర్ణయించే ఎన్నికలివి. ప్రతీ ఒక్కరికీ చెప్పాలని పార్టీ కేడర్‌కు సీఎం జగన్ సూచించారు.


**ఆ అక్క చెల్లెమ్మలే మన స్టార్ క్యాంపెయినర్లు :** రూ. 3 వేలు చేసిన పెన్షన్ 1వ తేదీ ఉదయాన్నే అందాలన్నా, ఇంటికే ఆ పెన్షన్ రావాలన్నా, భవిష్యత్ లో పెరగాలన్నా, ఇంటికే ఆ పెన్షన్ రావాలన్నా, మీ ఊరికే మీ ఇంటికే వైద్యం అందాలన్నా, వైద్యం కోసం ఏ పేదవాడూ అప్పుల పాలు అయ్యే పరిస్థితి రాకూడదన్నా, అది మనందరి ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం మాత్రమే ఆ పని చేయగలదని ఇంటింటి వెళ్లి చెప్పండి. మన అవ్వా తాతలు, వికలాంగులు, వితంతువులు, వైద్య సేవలు అందుకుంటున్న వారు ప్రతి ఇంట్లో నుంచి ఒకరు స్టార్ క్యాంపెయినర్లుగా రావాలని చెప్పండి. బయటకొచ్చి ప్రతి ఒక్కరూ కనీసం వంద మందితో జరుగుతున్న మంచి గురించి చెప్పాలన్నారు. అక్కా చెల్లెమ్మలకు అమ్మ ఒడి, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం కొనాగాసాలన్నా, సున్నా వడ్డీ రావాలన్నా, ఆసరా తప్పకుండా చెల్లించిన మీ అన్న ప్రభుత్వమే ఇవన్నీ చేయగలదని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పండి. ఆ అక్కచెల్లెమ్మలే మన స్టార్ క్యాంపెయినర్లుగా బయటకు రావాలని చెప్పాలన్నారు.

**57 నెలలో మీ బిడ్డ 124 సార్లు బటన్ నొక్కాడు :** 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చి మనం ప్రారంభించిన 22 లక్షల ఇళ్ల నిర్మాణంతోపాటు పేద అక్కచెల్లెమ్మలకు సొంతింటి కల నెరవేరాలన్నా, మహిళా సాధికారతకు ఏ మంచి జరగాలన్నా మీ అన్న ప్రభుత్వమే చేయగలదని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పండి. స్టార్ క్యాంపెయినర్లుగా మారాలని చెప్పండి. గవర్నమెంట్ బడులు మారాలన్నా, ఇంగ్లీషు మీడియం చదువులు రావాలన్నా, ప్రతి క్లాస్ రూములో డిజిటల్ బోధనతో మొదలు ప్రతి పిల్లాడి చేతిలో ట్యాబులు రావాలన్నా, పెద్ద చదువులు 100 శాతం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చే విద్యా దీవెన, వసతి దీవెన ఇవ్వాలన్నా, అంతర్జాతీయ చదువులు అందాలన్నా మీ అన్న ప్రభుత్వం మాత్రమే చేయగలదని చెప్పాలన్నారు. పిల్లల తల్లిదండ్రులంతా మంచి చేస్తున్న మన ప్రభుత్వానికి అండగా ఉండాలని, 100 మందికి చెప్పాలని, మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రతి తల్లిదండ్రులకూ చెప్పండి. గ్రామాల్లో ప్రతి రైతన్నకూ చెప్పండి. రైతు భరోసా కొనసాగాలన్నా, ప్రతి రైతన్నకూ మెరుగైన ఆర్బీకే సేవలు అందాలన్నా, ఉచితంగా ఇన్సూరెన్స్ రావాలన్నా, సీజన్ ముగిసేలోపే ఆ రైతన్నకు ఇన్ పుట్ సబ్సిడీ దొరకాలన్నా, పగటిపూటే ఉచిత విద్యుత్, దళారీ వ్యవస్థ పోయి రైతన్నకు మద్దతు ధర అందాలన్నా కేవలం జగనన్న మాత్రమే చేయగలడు అని ప్రతి రైతన్నకూ వెళ్లి చెప్పండి. ప్రతి రైతన్న స్టార్ క్యాంపెయినర్ కావాలన్నారు. ఈ 57 నెలల్లో ఏకంగా మీ బిడ్డ 124 సార్లు ప్రజల కోసం మీ బిడ్డ బటన్ నొక్కాడు. ఏకంగా రూ.2.55 లక్షల కోట్లు నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కడం, నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి వెళ్లిపోవడం, లంచాలు లేవు, వివక్ష లేదు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మనందరి ప్రభుత్వం 2.55 లక్షల కోట్లు పేద కుటుంబాలకు పంపిందన్నారు. ఇంత మంచి చేసిన ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో ఆ ప్రతి ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ జగనన్న 124 సార్లు మనకోసం బటన్ నొక్కాడు, జగనన్న కోసం మనం కేవలం ఒక్కసారి, రెండు బటన్లు నొక్కలేమా అని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పాలని కోరారు. జగనన్నకు ఓటు వేయకపోవడం అంటే ప్రతిపక్షాలకు ఓటు వేయడం అంటే దాని అర్థం, ఈ స్కీముల రద్దుకు మనమే ఆమోదం తెలిపినట్లవుతుందని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పండి. ఈరోజు నెల 1వ తేదీన పొద్దున్నే చిరునవ్వుతో ప్రతి అవ్వాతాత, ప్రతి అన్న తమ్ముడు, చెల్లెమ్మకూ ఇంటి వద్దకే వచ్చి సేవలు అందుతున్నాయి.

**వారంతా నాన్ రెసిడెంట్ ఆంధ్రాస్ :** 14 ఏళ్లు సీఎంగా చేసినా కూడా చెప్పుకొనేందుకు ఏమీ లేదు కాబట్టి చంద్రబాబు రాజకీయం అంతా పొత్తులు, జిత్తులు, నక్కజిత్తులుగా సాగుతోంది. నేను ఇది చేశా నాకు ఓటేయండి అని అడగాల్సిన వ్యక్తి.. చెప్పుకొనేందుకు ఏదీ లేదు కాబట్టి పొత్తులు, జిత్తులు, నక్కజిత్తులతో సాగుతోంది. ఈ మధ్య ఈ చంద్రబాబుకి ఎన్టీరామారావు గుర్తుకొస్తున్నారు. వెన్నుపోటు పొడిచేదీ ఆయనే, మళ్లీ ఎన్నికలప్పుడు ఎన్టీఆర్ ను గుర్తు తెచ్చుకొనేదీ ఆయనే. ఈ మధ్య కాలంలో తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా అంటున్నారు. ప్రజల్ని కాదు, పార్టీలను పిలుస్తున్నాడు. దత్తపుత్రుడిని పిలుస్తున్నాడు. నేనిచ్చే ప్యాకేజీ కోసం రా కదలిరా అని దత్తపుత్రుడిని పిలుస్తున్నాడు. వదినమ్మను పిలుస్తున్నాడు, కమలం పార్టీలో చేరి అక్కడ నా మనిషిగా రా కదలిరా అని వాళ్ల వదినమ్మను పిలుస్తున్నాడు. రాష్ట్రాన్ని అన్యాయంగా, అడ్డగోలుగా విడగొట్టిన రాష్ట్ర ద్రోహుల పార్టీని, వైయస్సార్ మరణం తర్వాత ఆయన పేరును అన్యాయంగా చార్జ్ షీట్ లో పెట్టిన నమ్మక ద్రోహుల పార్టీని నువ్వు కూడా రా కదలిరా అని చంద్రబాబు పిలుస్తున్నాడు. బాబుకు, దత్తపత్రుడికి, వదినమ్మకు, చంద్రబాబు బ్యాచ్‌కు., ఈనాడు కు, వారికి సంబంధమే లేదు. ఏ ఒక్కరూ మన రాష్ట్రంలో ఉండరు. వారంతా నాన్ రెసిడెంట్ ఆంధ్రాస్. వారికి ఏనాడైనా ప్రజలు ఎప్పుడు గుర్తుకొస్తారంటే, ఆ ప్రజలతో పని పడినప్పుడే. ఆయన సైకిల్ తొక్కడానికి ఇద్దర్ని, దాన్ని తోయటానికి మరో ఇద్దర్ని పొత్తులో తెచ్చుకొని రా కదలిరా అని పిలుస్తున్నాడు.




## జగన్ రెడ్డి పార్టీని మూసేసి రాష్ట్రం విడిచి పారిపోవడం ఖాయం




మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరవున పోటీచేయడానికి ఎవరూ దొరక్క జగన్ రెడ్డి తన పార్టీని మూసేసి రాష్ట్రం విడిచి పారిపోవడం ఖాయమని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. భారత దేశంలో తానే గొప్ప ధనవంతుడిని కావాలన్న తన కోరికను నెరవేర్చుకోవడానికి రాష్ట్రాన్ని లూఠీ చేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి విచ్చలవిడి దోపిడీ, అధికారం తలకెక్కిన అహంకారంతో వైసీపీ నేతలు పక్కచూపులు చూస్తున్నారన్నారు. బ్రిటీష్ వారికంటే దారుణంగా సీఎం జగన్ రెడ్డి తయారయ్యారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు గుప్పించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యాపారం పేరుతో భారత్‌కు వచ్చి, సొంత సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ వారు మొత్తం దేశాన్ని ఆక్రమించి ఇక్కడి సంపద కొల్లగొట్టారన్నారు. అదే విధంగా జగన్ రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చాక ఎలాగైనా రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని గత ఎన్నికల్లో నోటికొచ్చిన అబద్ధాలన్నీ చెప్పారన్నారు. మోసపు హామీలతో ఒక్క ఛాన్స్ అని ప్రజల్ని నమ్మించి, ముఖ్యమంత్రి అయ్యాక వారి తలల మీద కూర్చున్నారని మండిపడ్డారు. తన అధికారం, సంపదలో వాటా అడుగుతారని ఆఖరికి సొంత తల్లి, చెల్లిని కూడా తరిమేశారన్నారు. తండ్రి తర్వాత తండ్రి అయిన బాబాయ్‌ను చంపించడానికి కూడా వెనుకాడలేదన్నారు.

## ఎల్‌కే అద్వాణీకి పవన్ అభినందనలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతరత్న అవార్డుకు ఎంపికైన ఎల్‌కే అద్వానీకి జనసేన అధినేత పవన్ కళ్యాణ్అ భినందనలు తెలిపారు. భారత రాజకీయాల్లో అద్వానీ తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నారని కొనియాడారు. శనివారం ఎక్స్(ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నతమైన భారతరత్న పురస్కారానికి అద్వానీని ఎంపిక చేయడం సంతోషదాయకమని తెలిపారు. సుదీర్ఘమైన ప్రజాజీవిత అనుభవం కలిగిన అద్వానీకి తన తరవున జనసేన పక్షాన హృఎదయపూర్వక అభినందనలు తెలిపారు. అద్వానీ పేరు వినగానే ఎవరికైనా రథయాత్ర గుర్తుకు వస్తుందని అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం చేపట్టిన రథయాత్ర భారత రాజకీయ, పాలన వ్యవస్థల్లో కీలక మలుపును తీసుకువచ్చిందని గుర్తుచేశారు. అయోధ్యలో శ్రీరాముని ఆలయం నిర్మితమైన వేళ అద్వానీని భారతరత్న పురస్కారానికి ఎంపిక చేయడం ఆనందదామకమని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికీ పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు.

## సజ్జలకు ఏ ప్రాతిపదికన క్యాబినెట్ హెూదా కల్పించారు?



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వ సలహాదారులకు కోట్ల రూపాయలు ముట్టచెవుతున్నారంటూ ఇటీవల ఆరోపణలు చేసిన జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తన మాటల దాడిని కొనసాగిస్తున్నారు. సీఎం ఉపన్యాసాలు రాయడమే సలహాదారు పని అని వ్యాఖ్యానించారు. సలహాదారులకు రూ.14 వేలు ఇస్తామని మొదట చెప్పారని, కానీ, సలహాదారు సజ్జల రూ.2.40 లక్షల జీతం తీసుకుంటున్నారని ఆరోపించారు. సజ్జలకు ఏ ప్రాతిపదికన క్యాబినెట్ హోదా కల్పించారని నాదెండ్ల ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారుకు మంత్రి ప్రోటోకాల్, ఆ స్థాయిలో ఖర్చులు ఏంటని నిలదీశారు. సలహాదారుల నియామకాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టిందని గుర్తుచేశారు.

## అభివృద్ధే ధ్యేయంగా పాలన అందించాం



విజయనగరం, సూర్య బ్యూరో ప్రతినిధి : సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృఎద్ధే ధ్యేయంగా గత నాలుగున్న రేళ్లుగా కార్యక్రమాలు అమలు చేశామని, తమ పనితనం బాగుందని, యీ ప్రభుత్వం తమకు మేలు చేసిందని భావిస్తేనే తమను ఆదరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మహిళల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి, వారి పిల్లలకు నాణ్యమైన చదువుల కోసం ఈ నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గతంలో ఏ ప్రభుత్వమూ ఆలోచించని విధంగా కార్యక్రమాలు చేపట్టారని, దీనిని గుర్తించాలన్నారు. గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వ పాలనకు గల తేడాను గుర్తించాలన్నారు. గరివిడిలో శనివారం వై.ఎస్.ఆర్.సంబరాలు నాలుగో విడత కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గరివిడి మండలంలో ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే పలు గ్రామాలకు రోడ్లు వేశామని, మిగిలిన గ్రామాలకు కూడా రోడ్లు వేస్తామన్నారు. మన రాష్ట్రంలోని పేద విద్యార్థులు కూడా గ్లోబల్ సిటిజన్లుగా రూపొందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వారికి ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ట్యాబ్లు, పాఠశాలకు వెళ్లేందుకు అవసరమైన కిట్లు, పాఠశాలలో మంచి నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించడంతోపాటు గ్రామాల్లో ప్రత్యేక వైద్య నిఫుణులతో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేయడం ద్వారా ప్రజల ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రభుత్వానికి గల చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు.

## అద్వాణీకి భారతరత్న అభినందనీయం



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : అకలంక దేశభక్తుడు, పూర్వ ఉప ప్రధాని లాల్ కృఎష్ణ అద్వానిని అత్యున్నత పౌరసత్కారం భారతరత్నతో గౌరవించడం అభినందనీయయని పద్మభూషణ్ అవార్డు గ్రహీత, బహుభాషా కోవిదుడు అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ అన్నారు. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి అభినందనలు తెలిపారు. గతంలో వాజపేయి ప్రధాన మంత్ర ులుగా పనిచేయడానికి పునాదులు వేసిన దివంగత నందమూరి తారక రామారావుకు కూడా భారత రత్న ఇవ్వాలని యార్లగడ్డ కోరారు. కాంగ్రెసేతర పక్షాలను ఏకతాటి పైకి తీసుకువచ్చి ఎన్ టి ఆర్ ఒక వేదిక కల్పించారన్నారు. బడుగు, బలహీన వర్గాల గుండెలలో చోటు సంపాదించుకుని, వెనుకబడిన తరగతుల వారికి రాజకీయ రిజర్వేషన్లు, మహిళలకు ఆస్తి హక్కు వంటి విప్లవాత్మకమైన చర్యలు చేపట్టిన యన్.టి.ఆర్ భారత రత్నకు అన్ని విధాలా అర్హులన్నారు.

# ఉద్యోగుల ప్రాణాలు తీసే జగన్ ప్రభుత్వం

● ఉద్యోగులారా ఆత్మహత్యలొద్దు..ఆత్మస్థైర్యంతో ఉండండి ● నరహంతక వైసీపీ పాలనని అంతమొందిద్దాం రండి
● టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నేతల అవినీతి, అక్రమాలు, వేధింపులతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచీ సాగిస్తున్న అవినీతి, అరాచక పాలనకి వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు బలయ్యారని, ఇవన్నీ జగన్ సర్కారు చేసిన హత్యలేనని లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం కోసం సొంత బాబాయ్ని బలిచ్చిన జగన్ గ్యాంగ్ తమ దోపిడీకి సహకరించని ప్రభుత్వ ఉద్యోగుల అడ్డు తొలగించుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతల అవినీతికి ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు బలి కావాలని ప్రశ్నించారు. జగన్ ఐదేళ్ల పాలనలో వందలాది మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, ఈ వారంలో ముగ్గురు బలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ఫ్యాక్షన్ సైన్యాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోండి, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని నారా లోకేష్ భరోసా ఇచ్చారు. విశాఖ జిల్లాలో వైసీపీ భూ అక్రమాలకు సహకరించలేదని వైసీపీ నేతలే తహసీల్దార్ సనపల రమణయ్యని అత్యంత దారుణంగా చంపేయడం జగన్ పాలనలో ప్రభుత్వ అధికారుల ప్రాణాలకు రక్షణలేదని తేలి పోయిందన్నారు. బాపట్ల జిల్లా చావలి గ్రామ ఆర్బీకేలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తున్న బి పూజిత ఆత్మహత్యకు కారణం వైసీపీ నేతలు ఎరువులు ఎత్తికెళ్లిపోవడమే. బంగారు భవిష్యత్తు ఉన్న ఒక యువతిని బలిగొన్నది వైసీపీ నాయకులే అన్నారు. విజయనగరం జిల్లా రాజాంలో పంచాయతీరాజ్ శాఖలో కాంట్రాక్ట్ బేసిక్ పనిచేస్తున్న జేఈ వల్లూరు రామకృఎష్ణని మాయచేసి వైసీపీ నేతలు సిమెంటు ఎత్తుకెళ్లారు. ఉన్నతాధికారులు సిమెంటు లెక్క చెప్పమంటూ ఒత్తిళ్లు, వైకాపా నేతలు దిక్కున్నచోట చెప్పుకోమని బెదిరించడంతో రామకృఎష్ణ పంచాయతీరాజ్ కార్యాలయంలోనే ఉరివేసుకుని తనువు చాలించారు. ఇది వైసీపీ నేతలు చేసిన హత్య కాదా? అని లోకేష్ ప్రశ్నించారు. మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్ని ఎలా వెంటాడి వేధించి చంపారో దేశమంతా చూసిందని, డాక్టర్ అచ్చెన్న వంటి దళిత మేధావిని అంతమొందించిందీ జగన్ నరహంతక సర్కారేనని ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం ఉద్యమించిన ఉపాధ్యాయులపై కక్ష కట్టి బోధనేతర పనులు అప్పగించడం, 13 యాప్లతో పని ఒత్తిడి పెంచి వందలాది టీచర్ల మరణాలకు కారణమైన జగన్ ఫ్యాక్షన్ సర్కారు అంతానికి ఇంకా 2 నెలలే సమయం ఉందని, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆత్మస్థైర్యంతో ఉండాలని, తప్పులు చేసిన వైసీపీ నేతలు కాలరెగరేసుకుని తిరుగుతుంటే ఏ తప్పూ చేయని మీరెందుకు ఆత్మహత్యలకు పాల్పడాలని లోకేష్ ప్రభుత్వ ఉద్యోగులను ప్రశ్నించారు. త్వరలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులను వేధించిన వైసీపీ నాయకుల్ని కఠినంగా శిక్షిస్తామని లోకేష్ అన్నారు.

### నీతి అయోగ్ స్ఫూర్తితో
## భూ చట్టాన్ని తీసుకొచ్చాం



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : నీతి అయోగ్ చూపించిన మోడల్ ప్రకారం ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను ఏపీకి తీసుకొచ్చామని ఏపీ రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు తెలిపారు. వంశధార సూపరింటిండెంట్ ఇంజనీరు కార్యాలయంలో స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మన మీడియాతో మాట్లాడుతూ 2.5 లక్షల ఎకరాలకు బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రాజెక్ట్ నీరందిస్తుందని తెలిపారు. వంశధార ఫేజ్2 కూడా దాదాపు పూర్తి అయిందన్నారు. ఒరిస్సాతో ఏపీకి ఓ వివాదం ఉండడంతో సీఎం జగన్ ఒరిస్సా ముఖ్యమంత్రితో చర్చించారని తెలిపారు. కానీ ఒరిస్సా మరలా సుప్రీం కోర్టుకు వెళ్లిందన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌పై కేంద్రప్రభుత్వం కొన్ని సూచనలు చేసిందన్నారు. 170 దేశాల్లో ఈ టైటలింగ్ యాక్ట్ ఉందని, ఇంకా చట్టం అమలు చేయలేదన్నారు. ఏపీలో కొన్ని మార్పులు చేయాల్సి ఉందన్నారు. న్యాయవాదులకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని, వారిని తప్పుబట్టడం లేదన్నారు. సర్వే పూర్తి చేసిన తర్వాతే చట్టాన్ని పూర్తి స్థాయిలో ఏపీలో అమలు చేస్తామని చెప్పారు. న్యాయవాదుల సలహాలు, సూచనలు అన్ని తీసుకుంటామని అన్నారు. ఈ అంశంపై న్యాయవాదులతో చర్చిస్తున్నట్లు తెలిపారు.పేదల ఆస్తులను కాపాడటం కోసమే ఈ టైటలింగ్ యాక్ట్ తీసుకొచ్చామని మంత్రి ధర్మాన ప్రసాద్ రావు పేర్కొన్నారు.

**ఆ హత్య వెనుక ఎవరు ఉన్నా విడిచిపెట్టం :** రాష్ట్రంలో లక్షల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామని, వీరందరికీ రిజిస్ట్రేషన్ చేయించాలని సంకల్పంతో ఉన్నామని మంత్రి ధర్మాన ప్రసాద్ రావు తెలిపారు. ప్రజలు సచివాలయానికి వెళ్తే చాలని రిజిస్ట్రేషన్ బాధ్యతలు తామే తీసుకుంటామని అన్నారు. రిజిస్ట్రేషన్‌కు రూపాయి కూడా చెల్లించనవసరం లేదన్నారు. ఎమ్మార్వో హత్య కేసును త్వరగా పరిష్కరించాలని విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కేసును మూడు ప్రత్యేక బృఎందాలు ఏర్పాటు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు.

# జగన్ రెడ్డికి శాంతి భద్రతలపై శ్రద్ధ లేదు

● తహసీల్దార్ రమణయ్య హత్య రాష్ట్రంలోని శాంతి భద్రతలకు అద్దం పడుతోంది ● చట్టబద్ధంగా పనిచేస్తూ వైసీపీ నేతల అవినీతికి అడ్డుతగిలిన అధికారులపై వేధింపులు ● రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాగం ● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం జగన్ రెడ్డికి తన ఆర్థిక భద్రతపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని శాంతి భద్రతలపై లేకపోవటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు. విశాఖ జిల్లా కొమ్మాదిలో తహశీల్దార్ రమణయ్య హత్య దుర్మార్గం, ఈ ఘటన రాష్ట్రంలోని శాంతి భద్రతలకు అద్దం పడుతోంది. మండల మేజిస్టేట్ నే ఇంట్లోకి వెళ్లి హత్య చేశారంటే రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? ప్రశాంతతకు నిలయమైన ఉత్తరాంధ్రలో గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృఎతి లేదు. వైసీపీ వచ్చాక రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాగం అమలవుతోంది. గత ఐదేళ్ల నుంచి విశాఖను భూకబ్జాలు, ప్రజల ఆస్తుల విధ్వంసం, కమీషన్లు, సెటిల్ మెంట్లకు అడ్డాగా మార్చారు. ప్రజలు, అధికారులపై బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, హత్యాయత్నాలు, శిరోముండనాలు వైసీపీ పాలనలో నిత్యకృఎత్యమయ్యాయి. చట్ట ప్రకారం పనిచేస్తూ వైసీపీ నేతల అవినీతి, అరాచకాలకు అడ్డుతగిలిన అధికారులపై వేధింపులు, కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇవాళ తహసీల్దార్ రమణయ్యను హత్య చేశారు, గతంలో ప్రకాశం జిల్లా సంతనూతలపాడు ఎమ్మార్వో లక్ష్మీనారాయణరెడ్డిపై వైసీపీ నేత చెంచు రెడ్డి ఎమ్మార్వో ఆఫీసులో బహిరంగంగా దాడి చేశాడు. మంత్రుల నుంచి వాలంటీర్ల వరకు అధికారులపై దాడులు, బూతులతో విరుచుకుపడుతున్నారు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తన అవనీతికి సహకరించలేదన్న కారణంతో దళిత కలెక్టర్ గంధం చంద్రుడిపై దౌర్జన్యం చేయటమేకాక, బదిలీ చేయించాడు. గుడివాడలో భూకబ్జాను అడ్డుకున్న వీఆర్వోను జేసీబీతో తొక్కి చంపేందుకు కొడాలి నాని అనుచరులు యత్నించారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్ధ్ రెడ్డి శాప్ అధికారులను మీటింగ్ లో అహంకారపూరితంగా ఇష్టమెచ్చినట్టు మాట్లాడి వారిని అగౌరవపరిచారు. కార్ పార్కింగ్ విషయంలో మాజీ మంత్రి పేర్నినాని పోలీసులను బండబూతులు తిట్టాడు. ప్రకాశం జిల్లాలో విద్యుత్ ఉద్యోగిపై వైసీపీ నాయకులు బహిరంగంగా దాడి చేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయ ఉద్యోగులపై వైసీపీ నాయకులు, వాలంటీర్ల దాడులు, దౌర్జన్యాలు లెక్కలేనన్ని. జగన్ రెడ్డి పాలనలో ప్రజల ఆస్తులకే కాదు, వారి ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయింది. ఎప్పుడు ఎక్కడ ఎవరిపై దాడులు జరుగుతాయో, ఎప్పుడు ఎవరు హత్యకు గురవుతారోనని ప్రజలు వణికిపోతున్నారు. రాష్ట్రంలో ఇంతటి ఘోరాలు నేరాలు జరుగుతుంటే హోంమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారు? అసలు హోంమంత్రి ఎవరో వైసీపీ ఎమ్మెల్యేల్లో సగం మందికి తెలియదు. పోలీసుల్ని జగన్ రెడ్డి ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం, ప్రతిపక్ష నేతలను వేధించడానికే ఉపయోగిస్తున్నారు తప్ప శాంతి భద్రతల రక్షణ కోసం కాదు. తహసీల్దార్ రమణయ్య హత్యపై వెంటనే విచారణ చేపట్టి దోషుల్ని శిక్షించాలి. ప్రభుత్వ అధికారులను అడుగుడుగునా వేధిస్తున్న వైసీపీ సర్కార్ ను సాగనంపేందుకు అధికారులు, ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# కసరత్తు కొలిక్కి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అభయహస్తం పథకాలు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తులు ఇప్పటికే స్వీకరించింది. 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన దరఖాస్తు స్వీకరించారు. జనవరి 17 నాటికి దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తయింది. వచ్చిన 1,09,01,255 దరఖాస్తులలో 2.82 లక్షల దరఖాస్తులను తిరస్కరించారు. వాటిని నకిలీవిగా గుర్తించి తిరస్కరించినట్లు అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డ్ నంబర్, రేషన్ కార్డ్ నంబర్ ను నమోదు చేయలేదని వివరించారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తుల డేటాను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు దరఖాస్తుదారులందరికీ న్యాయం చేయడానికి దరఖాస్తులను పునఃపరిశీలించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. మళ్లీ పరిశీలన తర్వాత కూడా డేటా మిస్సయిందని లేదా దరఖాస్తు డూప్లికేట్గా ఉందని ప్రభుత్వం గుర్తిస్తే, ఆ సమయంలో ప్రభుత్వం ఆ దరఖాస్తులను తిరస్కరించనున్నారు.ప్రజా పలానా అధికారిక వెబ్సైట్లో త్వరలో ప్రజా పలానా స్టేటస్ చెక్ చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. దరఖాస్తుదారులు అధికారిక వెబ్సైట్ను సందర్శించడం ద్వారా వారి దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని చెబుతున్నారు. అయితే అప్లికేషన్ నంబర్ మాత్రం ఇంత వరకు ఎవరికి ఇవ్వలేదు. దీంతో స్టేటస్ తెలుసుకోవడం ఎలాగాని చాలా మంది అయోమయానికి గురవుతు న్నారు.ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, డేటా ఎంట్రీ గందరగోళంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై క్షేత్రస్థాయిలో అధికారులకు ఎలాంటి సమాచారం లేదు. ఒక్కో అధికారి ఒక్కో విధంగా సమాధానం చెబుతు న్నారు. సో దీన్ని బట్టి అభయహస్తం హామీల అమలుకు సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే అధికార యంత్రాంగం నుంచి ప్రభుత్వం పెద్ద ఎత్తున సమాచారం సేకరించింది. రాష్ట్రస్థాయిలో ,జిల్లా స్థాయిలో, స్థానిక స్థాయిలో అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.

# మైనారిటీలకు పెద్దపీట

- అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం ● మైనార్టీల పక్షపాతిగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు
- వారి బాగోగులు తాను స్వీకరిస్తా ● రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- సచివాలయంలో మైనారిటీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ ● పలు అంశాలపై లోతుగా చర్చ
- హాజరైన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, వివిధ జిల్లాల మైనారిటీ ప్రతినిధులు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మైనారిటీల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృఎత నిశ్చయంతో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించినట్లు చెప్పారు. శనివారం ఆయన రాష్ట్ర సచివాలయంలో మైనార్టీ ప్రతినిధులకు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ మాత్రమే మైనారిటీల పక్షపాతి అని నిరూపించుకున్నదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో సహకరించిన మైనార్టీ ప్రజానీకానికి ఆయన ప్రత్యేకంగా కృఎతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నన్ని రోజులు మైనార్టీల కోసం అనేక పథకాలను అమలు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు అదే పంపాను కొనసాగిస్తామని కూడా ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. ఈ సందర్భంగా మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా చూడాలని సీఎంకు మైనారిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

మైనారిటీ పాఠశాలల అభివృఎద్ధికి తగిన బడ్జెట్ కేటాయించాలని ప్రతినిధులు కోరారు.

రాష్ట్రంలో వక్ఫ్ భూములను కాపాడటంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని వినతి పత్రం సమర్పించారు.మైనారిటీల సమస్యలను పరిష్కరించే పూర్తి బాధ్యత తనదేనని సీఎం హామీ ఇవ్వడం జరిగింది.సీఎం హామీపట్ల మైనారిటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, వివిధ జిల్లాల మైనారిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సర్కారు తరపున సేవాలాల్ ఉత్సవాలు

- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● పరిశీలిస్తామని హామీ
- సీఎంతో భేటీ అయిన ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :సేవాలాల్ ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహించే విషయం పరిశీలిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ దిశగా సాధ్యాసాధ్యాలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.:సేవాలాల్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి, తగిన నిధులు కేటాయించడంతోపాటు ప్రభుత్వం తరవున సేవాలాల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరుతూ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం ఎమ్మెల్యే బాలు నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులు వినతిపత్రం సమర్పించారు .దీనికి ప్రతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# పార్లమెంటుకు బంధు గణం పరుగులు

- డిప్యూటీ సీఎం సతీమణి, జానా కుమారుడు, వివేక్ కుమారుని దరఖాస్తు ● ఖమ్మం, మహబూబా బాద్, వరంగల్, నల్లగొండకు పోటీ ఆధిక్యత
- 17 స్థానాలకు బరిలో 150 మంది ● కాంగ్రెస్‌లో ఆశావాహుల పోటా పోటీ ● నేతలు, కార్యకర్తలతో కళకళ లాడుతున్న గాంధీ భవన్








తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో పార్లమెంట్ స్థానాలకు టికెట్ల దరఖాస్తులకు ఆశావాహులు పోటెత్తారు. శనివారం సాయంత్రం వరకు ఆశావహుల నుండి హస్తం పార్టీ అప్లికేషన్లను స్వీకరించారు. ఇప్పటి వరకు 17 స్థానాలకు గాను 150 మంది అప్లికేషన్స్ దాఖలు చేసుకున్నారు. ఇక, అప్లికేషన్స్ ఇవ్వడానికి చివరిరోజు కావడంతో నిన్న(శుక్రవారం) భారీగా దరఖాస్తులు అందాయి. ఆశావహులు వందకుపైగా అప్లికేషన్స్ ఇచ్చారు. రాష్ట్రంలో ఎంపీ టికెట్ల కోసం ప్రొఫెసర్లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు పోటీ పడుతున్నారు. దరఖాస్తులకు చివరి రోజు కావడంతో నేడు పెద్ద సంఖ్యలో అప్లికేషన్స్ వచ్చాయి. మరోవైపు.. ఖమ్మం కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలో చోటుచేసుకుంటున్నాయి. ఖమ్మం పార్లమెంట్ స్థానానికి తీవ్రమైన పోటీ నెలకొంది. మాజీ సీనియర్లు, కీలక నేతల కుటుంబ సభ్యులు ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి టికెట్ రేసులో ఉన్నారు. అలాగే మాజీ ఎంపీ వి.హన్మంతారావు, మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌లతో పాటు వి.వి.సి గ్రూప్ సంస్థల ఎండీ రాజేంద్ర ప్రసాద్ దరఖాస్తు చేసుకున్నారు. కాగా, ఖమ్మంలోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్యాంప్ ఆఫీస్ నుంచి 500 కార్లతో భారీ ర్యాలీగా ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి మల్లు నందిని గాంధీ భవన్‌కు చేరుకున్నారు. మల్లు నందినికే టికెట్ ఇవ్వాలని విక్రమార్క అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇక, ఖమ్మం ఎంపీ స్థానంలో సోనియా గాంధీ పోటీ చేయకపోతే.. అక్కడ తాను పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ప్రకటించారు. దీంతో, ఖమ్మం అభ్యర్థి ఎవరు అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దరఖాస్తులు చేసిన వారిలో వి. హనుమంతరావు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆకుల లలిత, కె. నగేష్, మంద జగన్నాథం, తదితరులు ఉన్నారు. శేరిలింగంపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి కోసం దరఖాస్తు చేసుకున్న బండ్ల గణేష్.సోనియా, ప్రియాంక ఎవరైనా ఖమ్మం నుంచి పోటీ చేయాలిః మల్లు నందిని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ,ప్రియాంక గాంధీ ఖమ్మం జిల్లా నుండి పోటీ చేయాలని కోరామని మల్లు నందిని తెలిపారు. గాంధీ భవన్‌లో శనివారం ఖమ్మం పార్లమెంట్ స్థానం కోసం దరఖాస్తు చేసుకున్న డిప్యూటీ సీఎం సతీమణి నందిని మల్లు భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ రోజు ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గానికి దరఖాస్తు చేసుకున్నాను. సోనియా, ప్రియాంకా గాంధీ వాళ్ళు పోటీ చేస్తే అందరం కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీతో గెలిపిస్తాం. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ గాని ఖమ్మం నుండి పోటీ చేయకుంటే నాకు అవకాశం ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిపారు. నాకు అవకాశం ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తా, కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటాం, తెలంగాణలో అన్ని కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, దేశంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

**ప్రజా సేవకు అవకాశం ఇవ్వాలి**

గడ్డం కృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గడ్డం కృష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇక్కడికి వచ్చే ముందు కాకా విగ్రహానికి నివాళ్లు అర్పించి దీవెనలు తీసుకొని వచ్చాను. కాకా మనవడిగా వుట్టడం సంతోషమే కాదు బాధ్యత కూడా నాపై వుంది. స్వాతంత్ర, తెలంగాణ ఉద్యమ కారుడు కాకా. ఆయన కుమారుడు మా తండ్రి కూడా తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. వారి వారసత్వంలో రాజకీయాల్లోకి రావాలని భావిస్తున్నాను. 15 ఏళ్లు నా సొంతంగా బిజినెస్ చేశాను. 500 నుండి 1000 మందికి ఉపాధి కల్పించాను. రాజకీయాల్లోకి వస్తే, సర్కార్ తరువున లక్షలాది మందికి ఉపాధి, సేవ చేయవచ్చని వస్తున్నాను. పెద్దపల్లి ప్రజల దీవెనలు కూడా వుంటాయని భావిస్తున్నానని తెలిపారు

# అద్వాణీని అభినందించిన జి. కిషన్ రెడ్డి




న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: కేంద్ర మాజీ హోంమంత్రి, బీజేపీ అగ్రనేత, రాజనీతిజ్ఞుడు కృఎష్ణ అద్వానీకి భారతరత్న అవార్డును ప్రకటించిన సందర్భంగా ఎల్. కె. అద్వానీకి కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి అభినందనలు తెలిపారు. శనివారం జి కిషన్ రెడ్డి ఎల్ కే అద్వానీ నివాసానికి వెళ్లి భారతరత్న ప్రకటించిన సందర్భంగా వులబోకే అందజేసి ఆయనకు ఘనంగా సత్కరించారు. అనంతరం జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పారదర్శకత, సమగ్రతతో పాటుగా విలువలను పాటిస్తూ దశాబ్దాల పాటు కొనసాగిన వారి ప్రజాజీవితం మార్గదర్శనీయమని కొనియాడారు. తన రాజకీయ జీవితంలో ఎల్.కే. అద్వానీతో తో కలిసి నడిచిన ప్రతి క్షణం ఓ కొత్త విషయాన్ని నేర్పుతుందని ఆయన తెలిపారు. రాజకీయ కురువృఎద్ధుడిగా ఆదర్శ పార్లమెంటరీయన్ గా ఎల్.కే. ఆద్వానీకి భారతరత్న ప్రకటించిన ప్రధానమంత్రి మోదీకి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

రాజధానిలో మాంటెక్ సింగ్

# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో భేటీ

**తెలంగాణ అప్పులు, కాంగ్రెస్ ఆర్థిక సంస్కరణలు వంటి కీలక అంశాలపై చర్చ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తో ప్రముఖ ఆర్థిక వేత్త, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లువాలియా శనివారం భేటీ అయ్యారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేంద్ర, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, గడిచిన పదేండ్లలో భారీగా పెరిగిన అప్పులు, వాటి ప్రభావం, కాంగ్రెస్ హయాంలో దేశంలో అనుసరించిన ఆర్థిక సంస్కరణలు, వివిధ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.

# దూడూ బసవన్నలు మనకొద్దు

- కొట్లాడే ఎంపీలు కావాలి ● ఫిబ్రవరి 9 వచ్చింది... రుణమాఫీ ఎక్కడ..? ● మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ● గ్రేటర్‌లో అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించిన నగరవాసులు
- కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టుతూనే ఉంటాం ● పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై కొట్లాడే ఎంపీలు కావాలి..కానీ దూడు బసవన్నలు కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. శనివారం కూకట్‌పల్లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు.500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వ్యక్తి కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. పదేళ్లు మోడీ తమకు సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు. 29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... దూ దూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. కోసం అందరం వస్తాము. ప్రజల తీర్పే శిరోధార్యమన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబంధు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల తరువున పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్ధిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బహుజనులకు కర్పూరి ఠాకూర్ ఆదర్శప్రాయుడు



బహుజనులకు కర్పూరి ఠాకూర్ ఆదర్శనీయమని బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. కర్పూరి ఠాకూర్ కు రాష్ట్రపతి అవార్డు లభించిన సందర్భంగా కృఎతజ్ఞత సభకు ఏర్పాటు చేశారు.నాయి బ్రాహ్మణుల కృఎతజ్ఞత సభకు హాజరైన ఈటల రాజేందర్. వెనుకబడిన తరగతులను గుర్తించి వారికి కూడా రిజర్వేషన్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే ఏ దేశానికీ లేని, అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ ది అని అన్నారు. బీహార్లో పుట్టిన మానవతామూర్తి కర్పూరి ఠాకూర్. డెవలప్మెంట్ ఫర్ ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ అనే అంబేద్కర్ సూచన ప్రకారం కర్పూరి ఠాకూర్ పని చేసి చూపించారు. ఆయన బరించిన బాధలను గుర్తుంచుకుని వాటిని అమలు పరిచి చూపించారు. ప్రధాని నరేంద్రమోదీ కూడా అన్ని కేటగిరీలకు తమ ప్రభుత్వంలో చోటు కల్పించారు.కేంద్ర ప్రభుత్వంలో మైనారిటీలు, ఓబీసీలు, మహిళలు, ఎస్సీలు మంత్రులుగా ఉన్నారు. వెనుకబడిన తరగతులకు, గరీబులకు ఎంతో వెన్నుదన్నుగా నిలిచారు మోదీ. గతంలో పడిన బాధలను దిగమింగుకొని, ఇప్పుడు పౌరులకు ఇలాంటి దుస్థితి పట్టకూడదని మోదీ దృఎఢనిశ్చయంతో ఉన్నారు. బీద ప్రజలు, వెనుకబడిన తరగతులకు దావత్లిచ్చి, డబ్బులిచ్చి ఓట్లు వేయించుకోవాలనే దురాశతో కొందరు రాజకీయనాయకులు ప్రవర్తిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం వచ్చాక కేంద్రంలో పరిస్థితి మారింది.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

కాప్రా సర్కిల్ - 1,

నిట్ నెం.GHMC/KC/E/1/33/2023-24, తేదీ: 03-02-2024

**పనుల సంఖ్య : 1. పని పేరు:** సివిల్ వర్క్స్ సంఖ్య 1. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 40.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం** : 03-02-2024 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ మరియు సమయం:** 06-02-2024 మ॥ 3.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ వి. హరిలాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్ - 1, GHMC, సెల్: 9989930377. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్ - 1, GHMC

DIPR.RO.No.10060-PP/CL/Advt/1/2023-24 , Dt : 03-02-2024

# కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

- బీసీలను మోసం చేస్తున్న బీజేపీ ● బీసీ బిల్లు పెట్టేందుకు నిర్లక్ష్యమే ● కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రి ఏర్పాటు పై మౌనం ● తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 9 ఎంపీ సీట్లు ఇవ్వాలి ● బీసీ వ్యతిరేక పార్టీలకు తగిన గుణపాఠం తప్పదు ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం కేంద్ర బడ్జెట్ 47 కోట్ల 65లక్షల 768 కోట్లు బడ్జెటులో బీసీల సంక్షేమానికి బిక్షం ఇచ్చినట్లుగా కేవలం 2150 కోట్లు బడ్జెటు మాత్రమే కేటాయించి బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. శనివారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో బీసీ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో బీసీలకు కేటాయించిన మొత్తం చూస్తే, దేశంలో 75 కోట్ల మంది బీసీలకు పంచితే చాక్లెట్లు - బిస్కెట్లు కూడా రావని అన్నారు. బీసీల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధి, ఎలాంటి స్కీములు కేటాయింవులు లేవు. కేంద్రీయ విద్యా సంస్థలలో లక్షలాది బీసీలు చదువుకుంటున్నారు. కానీ వారికి ఫీజు రియంబర్స్మెంట్ లేదు, స్కాలర్ షిప్ లేదు, హాస్టళ్ళు లేవు. ఐఐటి, ఐఐఎం లో వేలాది మంది బీసీలు చదువుకుంటున్నారు. ఐఐటి, ఐఐఎం లో ఒక్కొక్కరు ఒక లక్షా 80 వేల ఫీజు, ఒక లక్షా మెయింటనెన్సు చార్జీలు కట్టలేక అత్యంత వెనుకబడిన కులాల వారు. సీట్లు వచ్చిన చదువు మానుకుంటున్నారు.కేంద్ర స్థాయిలో స్కాలర్ షిప్, ఫీజుల రియంబర్స్మెంట్ స్కీములు, హాస్టళ్ళు లేవు. గురుకుల పాఠశాలలు లేవు. వీటిని నిర్వహిస్తున్న రాష్ట్రాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు. కులవృత్తులకు స్వయంగా ఉపాధి పథకాలకు, జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదు. ఆర్థికంగా ఈ కులాల అభివృద్ధికి ఎలాంటి స్కీములు లేవు. జాతీయ బిసి కార్పొరేషన్ కు బడ్జెట్ కేటాయించకుండా నిర్వీర్యం చేశారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు 9 సీట్లు అన్ని పార్టీలు ఇవ్వాలి. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు 9 పార్లమెంటు సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీకి, బిజెపి పార్టీకి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను కోరారు. పోయిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు చాలా తక్కువ సీట్లు ఇచ్చారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ పోరు యున్నందున గెలువు గుర్రాలు, ఆర్థిక బలం అంటూ బీసీ అభ్యర్థులకు అన్యాయం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలో బలంగా యున్నవి. బిజెపి అధికారంలో యుంది. బి.సి.లకు ఇవ్వడానికి ఎవరు సాకులు అవసరం లేదు. ఈ మూడు పార్టీలు బి.సి.లకు ఇస్తే గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సంఘం జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్, జాతీయ కార్యదర్శి గుజ్జ సత్యం, కోట్ల శ్రీనివాస్, నీలం వెంకటేష్, నందగోపాల్, రామకృష్ణ, ధరప్ప,జయంతి, భాగ్యలక్ష్మి, జ్యోతి తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిజంగా పడిపోతుందా?

● పార్లమెంట్ ఎన్నికలే భవిష్యత్తు రాజకీయాలకు సూచిక ● ఆపరేషన్ ఆకర్ష్ పై సంయమనం పాటిస్తున్న కాంగ్రెస్ బీఆర్ఎస్ ● బిఆర్ఎస్‌పై కసితో ఉన్న కాంగ్రెస్ ● కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటున్న బిఆర్ఎస్ ● ఎన్నికల వేడిలో వేడిగా ఆపరేషన్ ఆకర్ష్ ఆరంభమవుతుందా? ● అదే జరిగితే ఎవరుంటారు ఎవరు వెళ్తారు? ● బిఆర్ఎస్ కాంగ్రెస్ లో టెన్షన్ టెన్షన్ ● రెండు పార్టీలలో ఎమ్మెల్యేలు మారితే అధికారం మారే అవకాశం?



*విద్య వెంకట్*
*తెలంగాణ బ్యూరో, 9391618181*

పార్లమెంట్ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ ఎస్ ల మధ్య మాటలు యుద్ధం ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ పడిపోతుందని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలగొట్టే దమ్ము ఎవరికి ఉందని కేసీఆర్ కుటుంబాన్ని బొక్క బోర్లా పండబెట్టి తొక్కుతామని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా విమర్శలు చేయడంతో తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలకు ముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ మూడోసారి పరాజయం పాలైంది.
తెలంగాణలో ప్రభుత్వం మారి దాదాపు రెండు నెలలు కావోస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యలో మాటల తూటాల వర్షం కొనసాగుతోంది. గత కొద్ది రోజులగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు చూస్తుంటే ఐదేళ్ల పాటు కాంగ్రెస్ గవర్నమెంట్ తెలంగాణలో నిలబడటం కష్టమే అన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. దానికి దీటుగా అటు కాంగ్రెస్ సీనియర్ నేతలు సైతం తమకు 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారంటూ ప్రకటనలు చేస్తూ రాజకీయ కాక పుట్టిస్తున్నారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలవడం తెలంగాణలో కలకలం రేపింది. అయితే తాము అభివృద్ధి నిమిత్తమే సీఎంను కలిశామని, అందులో తప్పేంటి అని ఎదురు ప్రశ్నలు వేయడంతో అంతా నిశబ్ధమయినా ఎక్కడో ఏదో మూల రానున్న రోజుల్లో పొలిటికల్ గేమ్ ఏ మలుపు తీసుకుంటుందో.. అందుకు బీఆర్ఎస్ ముందు పావులు కదువుతుందా లేక కాంగ్రెస్ నుంచి మొదలవుతుందా ఎలాంటి స్ట్రాటజీతో ముందుకు సాగనున్నారను అన్న ఉత్కంఠ మాత్రం అందరిలో ఉంది.
ఎందుకంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేల బలం 64 కాగా, సీపీఐతో కలువుకుని 65 మాత్రమే. బీఆర్ఎస్ కు 39 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఎం.ఐ.ఎం 7, బీజేపీ 8 స్థానాల్లో గెలిచాయి. దీంతో ప్రభుత్వం బొటా బొటి మార్కులతో పాసయినట్లు చెప్పాలి. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కొద్ది మంది ఎమ్మెల్యేలను తమ వైపుకు తిప్పుకుని ప్రభుత్వాన్ని పడగొడుతుందా..లేక బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలను హస్తగతం చేసుకుని కాంగ్రెస్ నిలబడుతుందా అన్న ప్రశ్నలు సర్వత్రా తలెత్తుతున్నాయి. ఈ నెలలోనే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత అన్ని రాజకీయ పార్టీల భవిష్యత్తు ఏంటో తెలనుంది. పార్లమెంట్ లో 12 స్థానాలు గెలుపే లక్ష్యమని బీఆర్ఎస్ ప్రకటించింది. అదే రీతిలో పది నుంచి 14 సీట్లు గెలవాలని కాంగ్రెస్, రెండకల సీట్లే లక్ష్యంగా బీజేపీ ఎన్నికల వ్యూహాలు ఉన్నాయి. అయితే ఈ ఎన్నికల్లో ఎవరికి ఎక్కువ సీట్లను ప్రజలు కట్టబెడతారా అన్నది ఇప్పుడు ఉత్కంఠంగా మారింది. బీజేపీ రామ మందిర నిర్మాణం కలిసి వస్తుందన్న ఆశతో ఉంటే, శాసన సభ ఎన్నికల ఫలితాలే తెలంగాణలో రిపీట్ అవుతాయని, తమకే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్ పట్టం కడతారని కాంగ్రెస్ ధీమాగా ఉంది. శాసన సభ ఎన్నికల్లో కొద్ది మంది ఎమ్మెల్యేలపై ఉన్న ప్రతికూలత వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలయిందని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ పా ర్టీ అయిన బీఆర్ఎస్ కే ప్రజలు ఓటు వేస్తారని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇలా మూడు పార్టీలు తమకు అనుకూల అంశాలతో ఎన్ని సీట్లు గెలుస్తామన్న లెక్కలు వేస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి సహా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు వంటి వారు బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నారు. తాజాగా ఇంద్రవెల్లి సభ నుంచి పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సీఎం రేవంత్ రెడ్డి పూరించారు. మరోవైపు గులాబీ పార్టీ (బీఆర్ఎస్) నుంచి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్ రావు, కవితలు హామీల అమలు పేరుతో టార్గెట్ చేస్తూనే ఉన్నారు. ఇటీవలే 17 పార్లమెంట్ నియోజకవర్గాల రివ్యూ పూర్తి చేసుకున్న గులాబీ పార్టీ ఇప్పుడు అసెంబ్లీ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోంది.
మరోవైపు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫిబ్రవరి 17 తన పుట్టిన రోజు నుంచి పార్టీ కార్యకర్తలకు, ప్రజల మధ్యలోకి వస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో ఫిబ్రవరి నెల నుంచి పొలిటిక్స్ హీట్ పీక్స్ లోకి చేరుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మధ్య మధ్యలో బీజేపీ పార్టీ తనదైన శైలిలో పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 10 నుంచి బీజేపీ తెలంగాణలో బస్ యాత్ర చేపడుతోంది. జాతీయ అగ్రనేతలు పాల్గొనేలా కార్యక్రమాలు సిద్ధం చేస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపైన పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత దృష్టా కమలం పార్టీ విమర్శలు ఎక్కుపెడుతూనే ఉంది. ఏది ఏమైనా తెలంగాణలో రాజకీయాలు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సాగుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల ముందు ఏ పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా లేదు. అటు కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాగినా, ఇటు బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాగినా పార్లమెంట్ ఎన్నికల ముందు పరిస్థితి బూమ్ రాంగ్ అవుతుందా అన్న టెన్షన్ ఇరు పార్టీల్లోను ఉంది.
రెండు పార్టీలు కూడా వేచి చూసే ధోరణితో ఉన్నాయి. బీఆర్ఎస్ ను చీల్చి ఎమ్మెల్యేలను తాము చేర్చుకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అది సానుభూతి మంత్రంగా పని చేస్తుందేమో అన్న ఆలోచనలో హస్తం నేతలు ఉన్నారు. ఇది తమకు ప్రతికూల ఫలితాలు ఇస్తుందేమో అన్న యోచనతో ఎన్నికల తర్వాతే ఏది చేయాలన్నా అన్నట్లు వేచి చూసే ధోరణిలో ఉన్నట్లు ఆ పార్టీ ముఖ్యనేతలు తమ అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజా అభిప్రాయాన్ని కాదని తాము అధికార పార్టీ ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకుంటే ప్రభుత్వం పడిపోతుందని అది పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటర్ పట్టం కట్టేందుకు దోహదం చేయడమే కాకుండా, తమ పార్టీ ప్రతిష్ట మరింత మసకబారే ప్రమాదముందని గులాబీ బాస్ అలోచిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నరు. అందుకే కాంగ్రెస్ పార్టీకి సమయం ఇచ్చి వేచి చూద్దామని ఆ పార్టీ వలలో పడవద్దని తమ ఎమ్మెల్యేలకు సూచించడం జరిగింది. పార్లమెంట్ ఎన్నిక ఫలితాలే ఆపరేషన్ ఆకర్ష్ కు రూట్ మ్యాప్ కానుందా? ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ కావాలంటే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే రూట్ మ్యాప్ గా మారనున్నాయా అన్న చర్చ సాగుతోంది. ఏ పార్టీకి ప్రజలు పట్టం కడతారో ఆ పార్టీ ముందుగా అంటే అది కాంగ్రెస్ అయినా, లేదా బీఆర్ఎస్ అయినా ఛాన్స్ తీసుకునే అవకాశాలు కనబడుతున్నాయి. ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు ఎక్కువ సీట్లు కట్టబెడితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునేందుకు ధైర్యం చేసే అవకాశం ఉంది. ఎక్కువ సీట్లు గెలవకపోయినా.... ఐదేళ్లు ప్రభుత్వం ఉండాలంటే బీఆర్ఎస్ ను చీల్చక తప్పని పరిస్థితి ఆ పార్టీకి ఉంటుంది. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. ఇక బీఆర్ఎస్ విషయానికి వస్తే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన సీట్లు నిలబెట్టుకున్నా గులాబీ పార్టీ కాంగ్రెస్ ను పడగొట్టే ప్రయత్నాలు చేయవచ్చు. ఎందుకంటే చాలా చోట్ల ఎమ్మెల్యేల పై ఉన్న వ్యతిరేకత వల్లే సీఎం పీఠం పొగొట్టుకున్నామన్న భావనలో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. ప్రస్తుత ఎంపీ సీట్లు అన్నీ దక్కించుకోగలగితే కేసీఆర్ తనదైన శైలిలో రాజకీయాలు చేసేందుకు ధైర్యంగా ముందుకు వస్తారని, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కూడా ప్రతికూలంగా ఉంటే ఆచి తూచి రాజకీయాలు చేయాల్సి ఉంటుందని గులాబీ నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా ఐదేళ్ల పాటు ప్రభుత్వాన్ని కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ ను చీల్చక తప్పని పరిస్థితి కాంగ్రెస్ కు ఉంది. అలాగే అధికారంలో లేని పరిస్థితుల్లో ఐదేళ్లు పార్టీని కాపాడుకోవడం కూడా బీఆర్ఎస్ కు తలకు మించిన పనే అవుతుంది. కాబట్టి ఆపరేషన్ ఆకర్ష్ లేట్ అయినా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత ఎవరో ఒకరు స్టార్ట్ చేయడం అనేది ఇరు పార్టీలకు తప్పనిసరి పరిస్థితి. అయితే ముందుగా పావులు ఎవరు కదువుతారు కాంగ్రెస్సా, బీఆర్ఎస్సా అన్నది చూడాలి. అంతే కాకుండా బీజేపీ, ఎం.ఐ.ఎం స్టాండ్ రానున్న రోజుల్లో ఎలా ఉంటుందో అన్నది కూడా ఆసక్తి కరమే. ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మాత్రం తెలంగాణ రాజకీయాల్లో చాలా మార్పులు సంభవించడం మాత్రం ఖాయం. మరోవైపు పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి రావడం కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఒకవైపు ఇండియా కూటమి నుండి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ వెనక తగ్గడం ఒక మైనస్ పాయింట్ అయితే బీహార్ నితీష్ కుమార్ కూటమి ఇండియాలోకి వెళ్లి బిజెపి మద్దతుతో తొమ్మిదవ సారి ముఖ్యమంత్రి కావడం కాంగ్రెస్ కు కొరకరాని కొయ్యగా మారింది. ఇదిలా ఉండగా జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ను అరెస్టు చేయడంతో అక్కడ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. జార్ఖండ్ ఎమ్మెల్యేలు హైదరాబాదులో లియోనా రిసార్ట్ లో క్యాంప్ రాజకీయాలు నడపడం 10 రోజుల్లో నూతన ముఖ్యమంత్రి మెజార్టీ నిరూపించుకోవాల్సి ఉంటుంది. అయితే ఇండియా కూటమి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా రాజకీయాలు మారడంతో కాంగ్రెస్ పార్టీకి ఎంపీలు ఇంపార్టెంట్ గా మారారు.
ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లను గెలుచుకోవడంలో సీఎం రేవంత్ కు టాస్కా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది త్వరలోనే కెసిఆర్ సీఎం అవుతారని తరచూ ప్రకటనలు ఇవ్వడం తో కాంగ్రెస్ పార్టీ కూడా తమకు తగినంత మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ తమ ప్రభుత్వం ఎలా కూలుతుందని అవినీతిలో కూరుకుపోయిన గత ప్రభుత్వ అవినీతిపై ఎంక్వయిరీ చేయడానికి సీఎం, మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన విషయంలో ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వయిరీ ప్రారంభమైంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థిరంగా ఉన్నప్పటికీ ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందొనన్న విధంగా కాంగ్రెస్ నేతలు అలర్ట్ గానే ఉన్నారు. అధికార ప్రతిపక్ష నేతల వాడి వేడి విమర్శలు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోతుందా? నిజంగా నిలబడుతుందా? అనే విషయాలు తేలాలంటే భవిష్యత్తులో కొంతకాలం ఆడాల్సిందేనని చెప్పక తప్పదు.

## ప్రతీకార హత్యలతో పులుల మనుగడ ప్రశ్నార్థకం

నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్టిసిఏ) వివరాల ప్రకారం భారతదేశ పశ్చిమ కనుమల్లో 2010లో 382 పులుల జనాభా ఉండగా, 2022లో 828 వరకు పెరగడం గమనించారు. ప్రపంచ పులుల జనాభాలో 75 శాతం వరకు భారత్లోనే ఉన్నాయని గమనించాలి. సాధా రణంగా ప్రతి ఏట 5 శాతం వరకు పులులు సహజ మరణాలను ఎదు ర్కొంటాయి. ఇటీవల ప్రమాదకరంగా రైతులు తమతో పాటు పశు సంపద ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రతీకార హత్యలకు పూనుకో వడం ఒక పెద్ద సమస్యగా నిలుస్తున్నది. ఆగష్టు 2023లో తమిళనాడు నీలగిరి ప్రాంత అడవుల్లో రైతుల పశువులను చంపుతున్న పులులను విష ప్రయోగం చేయడంతో రెండు పులులు చనిపోవడం ఒక ప్రమాదకర గంభీరమైన సమస్యగా గుర్తించబడింది. ఇదే రకంగా గత ఏడాది మహారాష్ట్రలో కూడా విష ప్రయోగంతో ఒక పులి చనిపోవడం నమోదు అయ్యింది. తమ ప్రాణాలను, పశుసంపదను కాపాడుకోవడానికి విషాన్ని కలిపిన మాంసం వేసిన అమాయక రైతులు 3, 8 ఏండ్ల వయస్సుగల రెండు పులులను చంపేయడం, రైతును గుర్తించి కేసు పెట్టడం జరిగిపోయాయి. 2022లో తమిళనాడు అడవుల్లో 02 పులులు చనిపోవడం, 2023లో వాటి సంఖ్య 13కు పెరగడంతో రైతులు చేపట్టిన ప్రతీకార హత్య(రివెంజ్ కిల్లింగ్)లను ప్రభుత్వ అటవీశాఖ తీవ్రంగా తీసుకున్నది. రైతులు, అటవీ ప్రాంత ప్రజలు చేపడుతున్న ప్రతీకార హత్యలతో పులుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నదని జంతు ప్రేమికులు వాపోతున్నారు. రైతులు చేపడుతున్న ప్రతీకార హత్యలను కట్టడి చేయడానికి పులుల దాడిలో కోల్పోయిన పశుసంపదకు సత్వరమే రైతులకు సరైన ఆర్థిక సహాయం చేయడం ఒక ఉత్తమమైన మార్గమని జంతు ప్రేమికులు సూచిస్తున్నారు. ప్రభుత్వాలు చేస్తున్న పరిహార సహాయాలు అందడానికి మాసాల తరబడి సమయం తీసుకోవడం సముచితంగా లేదని కూడా పర్యావరణ అభిమానులు గుర్తించారు. ఇదే సమయంలో అడవి పందులు, కుందేళ్లు లాంటి వన్యప్రాణులను పట్టేందుకు వేటగాళ్లు వలలు వేయడం కూడా కట్టడి చేయడం మంచి మార్గంగా తోస్తున్నది. చని పోయిన ప్రతి పులి చావుకు కారణాలను తెలుసుకోవడానికి అన్వేషణ చేస్తూ మరణానికి అసలు కారణాలను (సహజ, ప్రతీకార హత్య, వల/బోను వేసి పట్టడం) స్పష్టంగా రుజువు చేసుకోవాలి. అడవుల్లోని బలహీన జంతువులు అడవులను వదిలి సరిహద్దు ప్రాంతాలకు రావడం, మరో మార్గం దొరక్క మేస్తున్న పశువులపై దాడి చేసి ఆకలి తీర్చుకోవడం జరుగుతోంది. పులుల దాడిలో పశువులను కోల్పోతున్న రైతులకు మరో మార్గం లేక పశువుల మృతదేహాల్లో విషాన్ని కలిపి పులులు, ఇతర వన్యప్రాణులను సాధారణంగా ప్రతి పులి మనుగడకు 15 ఘనపు కిమీ అటవీ ప్రదేశం కావాల్సి ఉంటుంది. అడవుల నరికివేతతో 5 ఘనపు కిమీ వైశాల్య అడవులు మాత్రమే అందుబాటులో ఉండడం, పులుల సంఖ్య పెరగడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు వివరిస్తున్నారు. ఒక్కొక్క పులి మనుగడకు వారానికి ఒక సగటు జింక మాంసం అవసరం అవుతుందని గమనించాలి. ఇటీవల నీలగిరి ప్రాంతంలో చనిపోయిన 10 పులుల మరణాలకు కారణాలను అధ్యయనం చేయడానికి, పులుల హత్యలను నిరోధించడానికి నిపుణుల కమిటీ కూడా ఏర్పాటు చేయడం సంతోషదాయకం. వన్యప్రాణుల వేటను కట్టడి చేయడానికి సరైన యంత్రాంగం కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. వన్యప్రాణులకు ఆహారం అందుబాటులో ఉంచడం, నీటి వనరులను కాపాడడం, అటవీ అంచులను పహారా కాయడం, పోలీసులు/విద్యుత్/అటవీ శాఖలు సమన్వయంతో పని చేయడం, గత దశాబ్దంలో అత్యధికంగా 2023లో భారత్లో 177 పులులను కోల్పోవడం నమోదు అయ్యింది. 2023 వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 5,575 పులులు ఉన్నాయి. అందులో అత్యధికంగా భారత్లోనే 3,167, రష్యాలో 480, ఇండోనేషియాలో 371, నేపాల్లో 355, థాయ్లాండ్గా 149, బంగ్లాదేశ్లో 106 పులులు ఉన్నట్లు తేలింది. భారత్లో పులుల సంరక్షణకు 54 టైగర్ రిజర్వ్లు ఉన్నాయి. అందులో తొలి బందీపూర్ రిజర్వ్ నుంచి చివరి టామోర్ పింగ్లా వన్యప్రాణ అభయారణ్యాల వరకు భారతంలో 54 పులుల మనుగడ కేంద్రాలుగా భాసిల్లుతున్నాయి. భారతదేశ పులుల సంరక్షణ కేంద్రాల్లో అతి పెద్దదిగా నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ గుర్తింపు పొందింది. భారత్లోని ఎంపీ రాష్ట్రంలో మాత్రమే అత్యధికంగా 526 పులులు ఉన్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. తమిళనాడులో 306 పులులు ఉండగా వాటిలో సగానికి పైగా నీలగిరి ప్రాంత అడవుల్లోనే ఉన్నాయి. తెలంగాణలో 22, ఆంధ్రప్రదేశ్లో 80 పులుల జనాభా ఉన్నది.
పటిష్ట పర్యవేక్షణ, సరైన సమాచార సేకరణ, వేటగాళ్లపై కఠిన చర్యలు, అడవుల నరికివేతను కట్టడి చేయడం, జీవ వైవిధ్యత ప్రాధాన్యాన్ని సమీప ప్రజలకు అవగాహన పరచడం, నదులు/నీటి వనరుల రక్షణ, నేల కోతను కట్టడి చేయడం లాంటి పలు చర్యలతో పులులతో పాటు ఇతర వన్యప్రాణుల ప్రాణాలకు గొడుగులు పడుతూ జీవవైవిధ్యాన్ని కాపాడుకుందాం.

## వన్నె తగ్గుతున్న భారత రత్న

.భారతరత్న అనెది మనదేశంలో అత్యున్నతమైనసమాజ సేవచేసినవారికి , శాస్త్రవేత్తలకు, చలనచిత్ర రంగంలో పనిచేసినవారికి ఇచ్చి మనం గౌరవించుకునే ఒక గొప్ప గౌరవసూచిక.అలాంటిది గతంలో జవహారలాల్ నెహ్రూకు, ఇందిరా గాంధీకి, అంబెద్కర్‌కి ఇచ్చివారిని గౌరవించుకున్నాము. అయితే ఈమధ్య బారతరత్న వన్నె తగ్గుతుందాఅన్న అనుమానం వస్తుంది .కర్రాబిళ్ళ ఆడుకునే సచిన్ టెండూల్కర్ కి ఎందుకుఇచ్చినట్లు ? ఓట్లకోసం కాదా !తెలుగువారి గౌరవాన్ని గొప్పతనాన్ని ప్రపంచమంతా చాటిననందమూరి తారక రామరావు గారి కి ఇంతవరకు ఎందుకుఇవ్వలేదు ?మొన్న బీహారులో కర్పూరి ఠాగూర్ కి ఇచ్చారు..రాబోయే ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని ఆకులపోళ్ళకు గాలాంవెయ్యటానికేనని జనాలకుతెలుసు.మరిఈరోజు అద్వాణీకి ఎందుకుఇచ్చినట్లు ?
అయన వయసునుచూసి ఇస్తున్నారా ?సమాజానికి ఆయనచేసిన సేవనుచూసి ఇస్తున్నరా ?ఈయనకంటే ఎక్కువ సంవత్సరాలు అనగా దదావు 60 సంవత్సరాలు పార్లమెంటేరియన్ గాపనిచేసిన రంగాకు ఎందుకుఇవ్వలేదు ?రధయాత్రచేసి ప్రజలలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి , పార్లమెంటులొ 1984 వరకు కేవలం రెండుసీట్లు మాత్రమే గల జనసంఘును , 1992 డిసెంబరు 6 తేదీ బాబరీమసీద్ ను కూలగొట్టి ,ఈరొజు పార్లమెంటులొ 303 సీట్లను కూడబెట్టినందుకా ?ఇందుకే భారతరత్న ఇచ్చేట్లైతే , ఈరొజు రామమందిరం పేరుతొ ఉన్మాదాన్ని రెచ్చగొట్టి మరలా బిజెపినే అధికారంలోకి తేవాలను కుంటున్న మోడీ గారికి కూడా భవిష్యత్తులో భారతరత్న వస్తూందేమో !!

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

# ఇంతకీ నిరుద్యోగుల పరిస్థితి గట్టెక్కేనా..?

డా.పోలం సైదులు ముదిరాజ్,
9441930361

● కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత ● ఆందోళనలు ఎన్ని చేసినా పట్టని గత ప్రభుత్వం ● ఉక్కు పాదాల కింద నలిగి పోయిన యువతరం ● రేవంత్ వరుసహామీలతో చిగురించిన నిరుద్యోగుల ఆశలు ● హామీల కార్య రూపం దాల్చేదెప్పుడో ?



తెలంగాణరాష్ట్రంలో నిరుద్యోగవ్యవస్థ గురించి,వారి పరిస్థితుల గురించి ప్రత్యేకంగా వర్ణించాల్సిన అవసరం లేదు.ఎందుకంటే వారిగురించి ప్రస్తావించా లంటే వ్రాస్తే రామాయణం - చెబితే మహాభారతమంతా ఉంటుందటంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.సరిగ్గా చెప్పాలంటే 2009 సంవత్సరం నుండి అలాగే దానికంటేముందు డిగ్రీలు,పీజీలు, పిహెచ్డీలు చేసిన,చేస్తున్నవారి పరిస్థితుల గురించి పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఆ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం,అందులో నిరుద్యోగులు,విద్యార్థులపాత్ర గురించి చర్చించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నది.ఉవ్వెత్తున జరిగిన స్వరాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులపాత్ర కీలకమన్నా విషయం అందరికీ తెలిసిందే.ప్రత్యేక రాష్ట్రసాధనలో భాగంగా జరిగిన నాటికీయపరిణామాలలో జరిగిన సంఘటనల అనుసారంగా ఉద్యమాన్ని ముందుకు నడిపించింది అప్పటి విద్యార్థులేనన్నది ముమ్మాటికి వాస్తవం.ఎట్టకేలకు 2014 జూన్ 2న ప్రత్యేకరాష్ట్రం ఆవిర్భవించాక ఎన్నో ఆశలతో ఎదురుచూసిన నిరుద్యోగలోకానికి వారిఆశలు ఎండమావిగా మిగిలిపోయాయి.దశాబ్దకాలపాలనలో మొదటగా ఇల్లు చక్కపెట్టాలంటే కొంత సమయం వేచి ఉండాలన్నారు తర్వాత కమిటీలు, కమిషన్లు, సర్వేలు,విశ్లేషణలు,సమీక్షలంటూ మరికొంతకాలాన్ని గడిపారు.తర్వాత పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అరకొరా నియామకాలు చేపట్టిన తప్పుడు ప్రశ్నాపత్రాలు,లీకేజీలు,గుట్టురట్టు,కేసులు,కోర్టులు అంటూ జరిగినతతంగం అందరికీ తెలిసిందే.అంతెందుకు మొన్నటి గ్రూప్స్ పరిస్థితి గతప్రభుత్వ హయాంలో 503 గ్రూపు-1 పోస్టుల భర్తీకోసం ఏప్రిల్ 28,2022న నోటిఫికేషన్ జారీచేశారు.ఈ పోస్టులకోసం సుమారు 3.80 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు.మొదటిసారి నిర్వహించిన పరీక్షను పేపర్ లీకేజీ కావడంతో రద్దుచేశారు. రెండోసారి పరీక్ష నిర్వహించి,తుది కీ కూడా విడుదల చేశారు.అయితే కొంతమంది అభ్యర్థులు పరీక్షనిర్వహణలో లోపాలు ఉన్నాయని,అధికారులు పొరపాట్లుచేశారని కోర్టులో కేసువేశారు.ముఖ్యంగా నోటిఫికేషన్లో పేర్కొన్నట్టు బయోమెట్రిక్ హాజరువిధానాన్ని అమలుపరచలేదని పిటిషన్లో పేర్కొన్నారు.విచారణ అనంతరం పరీక్షను రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.దీనిపై టీఎస్పీఎస్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.కేసు విచారణకు రావాల్సిఉంది.అలాగే సుమారు 8,039 గ్రూపు-4 పోస్టులకోసం ఇప్పటికే పరీక్షలు నిర్వహించి,తుది కీ కూడా ప్రకటించారు.ఫలితాలు విడుదల చేయాల్సి ఉంది.మహిళా రిజర్వేషన్పై కోర్టులో కేసు కొనసాగుతోంది.తుదితీర్పు రాకపోవడంతో వీటి ఫలితాలపై సందిగ్ధత నెలకొంది.783 గ్రూపు-2 పోస్టుల భర్తీ కోసం సుమారు 5.51 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.మొదట నిర్ణయించిన ప్రకారం గత ఏడాది ఆగస్టు 29,30 తేదీల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది.పేపర్ లీకేజీ వ్యవహారం బయటపడడంతో వాయిదావేశారు.తిరిగి నవంబరు 2,3 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించారు.అయితే అభ్యర్థుల ఆందోళనతో వాయిదా వేశారు. తర్వాత గ్రూపు-2 పోస్టులకు పరీక్షను షెడ్యూల్ ప్రకారం జనవరి 6, 7 తేదీల్లో జరగాల్సి ఉంది.అప్పటికి కొత్త కమిషన్ ఏర్పాటు కాకపోవడంతో వాయిదా వేశారు.తాజాగా షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంది.అలాగే గ్రూపు-3 పోస్టుల పరీక్షతేదీలు కూడా ప్రకటించాల్సి ఉంది.సుమారు 1,363 గ్రూపు-3 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేస్తే 5.8 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే ఇంకా హాస్టల్ వార్డెన్,డీఎస్సీ వంటి ఉద్యోగాలకు సైతం మరికొంతమంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారు.ఇవియేగాకుండా ఇతర పోస్టుల విషయంలోనూ టీఎస్పీఎస్సీ అధికారులు తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఇందులో ప్రధానంగా లైబ్రేరియన్లు (71),డ్రగ్ ఇన్స్పెక్టర్లు (18),ఇంటర్మీడియట్ జూనియర్ లెక్చరర్లు (1392),అసిస్టెంట్ ఇంజనీర్లు (833),వెటర్నరీ సర్జన్లు (185),టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ (175),ఉద్యాన అధికారులు (22),అకౌంట్స్ ఆఫీసర్లు,పాలిటెక్నిక్ లెక్చరర్లు,ఏఎంవీఐ,వ్యవసాయ అధికారులు,గురుకుల అధ్యాపకుల వంటి పోస్టులకు పరీక్షలు పూర్తిచేశారు.వీటి ఫలితాలను ప్రకటించాల్సి ఉంది.విశ్వవిద్యాలయ నియామకాల గురించి ఊసే లేకపోవడమనేది జగమెరిగిన నగ్నసత్యం.అంటే ఉద్యమకాలంతో కలిపి ఒకటిన్నర,రెండుదశాబ్దాల కాలంనుండి ఎలాంటి నియామకాలు జరగకపోవడం వలన అప్పటినుండి అర్హతసాధించి కొలువులకై వేచిచూసే నిరుద్యోగుల పరిస్థితి ఊహించడానికి కష్టమన్నది వాస్తవం.ఈ పది,పదిహేను సంవత్సరాలకాలంలో సైతం సిబ్బందిలేకున్నా డిగ్రీలపట్టాలను పొందిన మరెందరో నిరుద్యోగయువత ఉద్యోగాలకు సన్నద్ధమవుతూనే ఉన్నారు.తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్య,ఉద్యోగరంగాలలో అత్యంత అణిచివేతకు గురైందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.
ఈ పదేళ్ల కాలంలో ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నత చదువులు చదివినవారు సైతం ఆర్థిక సమస్యలు,తల్లిదండ్రులకు భారంకాలేక 40ఏళ్ళు దాటిన పెళ్లిళ్లుగాక విభిన్న కారణాలతో మానసిక ఆందోళనలకు గురై సూసైడ్ నోట్స్ వ్రాసి ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు అందరికీ తెలిసినవే. ఏదైతేనేమీ మొన్న టి సాధారణ ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలు,ప్రజాపక్షాలు, విద్యావంతులు విద్యా వ్యవస్థ ఎంత నిర్వీర్యమైందో తెలియజేసి ప్రభుత్వంమార్పుకు పనిచేశారు. అందులో విద్యార్థులు,నిరుద్యోగలోకం గట్టి మద్దతునిచ్చి ఎట్టకేలకు ప్రభుత్వాన్ని మార్చి రేవంత్ రెడ్డి చేతిలో పెట్టారు.పలు వేదికలలో విద్యావ్యవస్థ గురించి ఘాటుగానే స్పందించిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన తర్వాత విద్యాశాఖమంత్రి పదవిని ఎవరికి కేటాయించకుండా తనవద్దనే పెట్టుకొని ప్రత్యేకదృష్టి కేంద్రీకరించి సమీక్షలు నిర్వహిస్తూ పలు కీలకనిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.అందులోభాగంగానే గతప్రభుత్వం నియమించిన టిఎస్పిఎస్సిలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలురావడంతో వారిని తొలగించి నూతనంగా సభ్యులను నియమించి మాజీ డిజీపీ మహేందర్రెడ్డి చేతిలో పెట్టారు.అలాగే గతప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ కు అదనంగా మరిన్ని పోస్టులుకలిపి మెగా డీఎస్సీ ప్రకటిస్తామని,గతంలో దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు మరలా చేసుకోవాల్సిన అవసరంలేదని ప్రకటించడం గమనార్హం.ఈ మధ్య ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 7094 స్టాఫ్ నర్సుల నియామకపత్రాల అందజేసే కార్యక్రమంలో మాట్లాడుతూ ఇంకా అదనంగా 15000 పోలీస్ కానిస్టేబుల్ సిబ్బందికి సంబంధించిన నోటిఫికేషన్ వేస్తామని,ఏడాదిలోపు ఎన్నికలముందు హామీనిచ్చినట్లు రెండులక్షల కొలువులు భర్తీచేస్తామని చెప్పడం నిరుద్యోగులలో కొంత మనోధైర్యాన్ని కలిగించిందని చెప్పవచ్చు.అంతా బాగానే ఉన్నది.కానీ అసలైన సమస్య ఇక్కడే పొంచిఉన్నది.గతంలో ఏఒక్క ఉద్యోగనియామక పరీక్ష సజావుగా జరగకుండా కోర్టు మెట్లుఎక్కి తీర్పుకు ఎదురుచూడడం జరిగింది.అలాగే గత ప్రభుత్వం 317 జీవో ద్వారా ఉమ్మడి 10జిల్లాలను 33 జిల్లాలుగాచేసి రాష్ట్రంలోని ఉద్యోగుల స్థానచలనాలకు గురిచేసింది.భార్యభర్తలు ఇద్దరు ఉద్యోగస్తులైనవారు వివిధ దూరప్రాంతాలకు వెళ్లాల్సిరావడంతో కోర్టుమెట్లెక్కగానే అధికాస్త పెండింగ్ లో పడింది.అలాగే రాష్ట్రంలో ప్రభుత్వఉద్యోగులకు ప్రమోషన్లు ఊసే లేకుండా పోయింది.విశ్వవిద్యాలయంలోని బోధనసిబ్బంది నియామకానికి సంబంధించిన ప్రతిపాదనప్రక్రియలో కొంత గందరగోళం ఉన్నది. వీటన్నింటిని సరిచేస్తూ విద్య,ఉద్యోగ వ్యవస్థను ప్రక్షాళనగావించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.ప్రస్తుత సమాజంలో ఏదైనా చేతికొచ్చినప్పుడే జరిగిందను కోవాలి.ప్రత్యేకంగా ప్రభుత్వంలో ఉన్న రాజకీయనాయకుల మాటలను అసలు నమ్మేప్రసక్తే ఉండదు.కర్ణుడి చావుకి అనేక కారణాలన్నట్లు జరగకపోవడానికి సైతం సవాలక్ష కారణాలను చూపడం జరుగుతుంది.గత ప్రభుత్వంలో ఎన్నికలు (సాధారణ,మధ్యంతర, లోకసభ,రాజ్యసభ, శాసనమండలి,స్థానిక సంస్థలు ఎన్నికలు) వచ్చినప్పుడల్లా ప్రచారంల భాగంగా ఎన్నో హామీలను ఇచ్చినప్పటికీ ఎన్నికలు ముగిసినతర్వాత కార్యరూపం దాల్చలేదు.ఇక్కడ పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన సంఘటన నెలకొంటుంది.ఎన్నికల మధ్య కొంత సమయం ఉన్నట్లుగా ఒక ఎన్నిక మగిశాక ఉద్యోగఖాళీలను గుర్తించడానికి కమిటీలను నియమించడం,మరొక ఎన్నికను ముందు నోటిఫికేషన్ వేయడం,ఎన్నికతర్వాత ఏదోఒక కారణంచేత కోర్టు పరిధిలోకి వెళ్లడం,మరో ఏదైనా ఎన్నిక వస్తే ఆ కోర్టు సమస్యపరిష్కారమై పరీక్షలు నిర్వహించడం,దానితర్వాత ప్రశ్నపత్రాలలో తప్పులు,లీకేజీలు కారణాలతో మరల కోర్టుకెళ్లడం ఒక్కొక్కసారి ఎన్నికలకోడ్ అడ్డుపడటం చివరికి గతప్రభుత్వం కొన్ని ఉద్యోగాన్నియామక పోటీపరీక్షలు నిర్వహించినప్పటికి ఫలితాల విడుదలకు అలాగే మరికొన్ని పరీక్షలకు నోటిఫికేషన్ వేసి పరీక్షతేదీలు ఖరారుచేసినప్పటికీ మొన్నటి సాధారణఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు కోడ్ వచ్చి ఆగిపోవడం అందరికీ సుపరిచితమే.ఈ ప్రభుత్వంలో సైతం ప్రస్తుతం లోకసభ ఎన్నికలు జరగనున్నాయి.దానికోసం పలుపార్టీలు అంతర్గతంగా ప్రచారాలను మొదలుపెట్టారు.దానితర్వాత శాసనమండలి,స్థానికసంస్థల ఎన్నికల పర్వం రాబోతుంది.ఈ ప్రభుత్వం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగుల ఆశలపై నీరుజల్లకుండా, గతప్రభుత్వపు తప్పిదాలను పునరావృతం చేయకుండా,ఇచ్చిన హామీ ప్రకారం మాటనిలుపుకొని ప్రజాపాలనకు ఖచ్చితమైన నిర్వచనం చూపుతూ, కార్యరూపం దాల్చి నిరుద్యోగ నిర్మూలనకు పాటుపడుతూ రాష్ట్రాభివృద్ధివైపు అడుగులు వేసి ప్రజామన్ననలు పొందాలని ఆశిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఆసియా పసిఫిక్‌లో మారియట్ ఇంటర్నేషనల్ రికార్డు

2023 ఆసియా పసిఫిక్లోని మారియట్ ఇంటర్నేషనల్కు అద్భుతమైన సంవత్సరంగా గుర్తించబడింది, చైనా ప్రాంతం మినహా 80 కంటే ఎక్కువ ఒప్పందాలు సంతకం చేయబడ్డాయి, మారియట్ ఇంటర్నేషనల్, ఇంక్. బలమైన గ్లోబల్ నెట్ రూమ్ల వృాఎద్దిని మరియు 2023లో ఆర్గానిక్ రికార్డు సంవత్సరాన్ని ప్రకటించిన తర్వాత, కంపెనీ హోటల్ మరియు రెసిడెన్స్ ఓపెనింగ్లు మరియు సంతకాలలో అసాధారణమైన పెరుగుదలను హైలైట్ చేసింది. చైనా ప్రాంతం మినహా ఆసియా పసిఫిక్లో, ముఖ్యంగా జపాన్, భారతదేశం మరియు వియత్నాం వంటి కీలక ప్రయాణ మార్కెట్లలో. 2023 ముగింపులో, మారియట్ ఏపిఈసిలో ఒక మైలురాయిని నెలకొల్పింది.

సంవత్సరంలో దాని పోర్ట్ఫోలియోకు 60కి పైగా ఆస్తులు జోడించబడ్డాయి, ఏపిఈసి ప్రాంతంలో కంపెనీ ఉనికిని 560 కంటే ఎక్కువ ఆపరేటింగ్ హోటళ్లు మరియు నివాసాలకు తీసుకువచ్చింది. మరియు దానితో పోలిస్తే 10 శాతం నికర గదుల వృాఎద్దిని సాధించింది. 2022. కంపెనీ దాదాపు 18,000 గదులకు ప్రాతినిధ్యం వహిస్తూ 13 మార్కెట్లలో సంతకం చేసిన 80కి పైగా డీల్ల రికార్డును కూడా సీల్ చేసింది.




### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా

## కంటి క్యాన్సర్‌పై అవగాహన



విజయవాడ: ఈనెల 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో కంటి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ ఆసుపత్రి స్పెషలిస్ట్, క్యాంపస్ హెడ్ డాక్టర్ అనసూయ గంగూలి కవూర్ వెల్లడించారు. మూడు ఏళ్ల లోపు పిల్లలలో సంభవించే రెటోనోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించు కార్యక్రమం నిర్వహించమన్నారు. రెటో నోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ అత్యంత ప్రాణాంతకమైనదని, పిల్లల దృాఎష్టికి ప్రమాదం కలిగిస్తుందన్నారు. పిల్లల కంటిలో తెల్లని ప్రతిబింబం కంటి క్యాన్సర్ కు సంకేతం కావచ్చునని, అటువంటి పరిస్థితి కనిపిస్తే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. వీలైనంత త్వరితంగా దీనికి చికిత్స చేయటం కీలకమైనదని, ఈ కంటి క్యాన్సర్ గురించి అవగాహన తక్కువ కావటం వలన భారతదేశంలో పిల్లలలో ఏటా 1500 కొత్త కేసులు బయట పడుతున్నట్లు నివేదికలు తెలువుతున్నాయన్నారు. ఈ క్యాన్సర్ కేసులలో అధిక భాగం చివరి దశలో గుర్తించటం మరియు సకాలంలో సరియైన చికిత్స అందించక పోవటం కారణంగా 50 శాతం యువత ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు.

### భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024లో

## మహీంద్రా మొబిలిటీ ఆవిష్కరణ




న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమో టివ్ కంపెనీలలో ఒకటైన మహీంద్రా మ హీంద్రా లిమిటెడ్ , భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2024లో తమ పోర్ట్ఫో లియోను సగర్వంగా ప్రదర్శించింది. మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్కి నిద ర్శనంగా ఈ పోర్టుఫోలియో నిలి చింది. ప్రపంచవ్యాప్తంగా ప్రశంస లు పొందిన వాహనాల శ్రేణితో, గ్లోబల్ ఆటోమోటివ్ ల్యాండ్స్కేప్లో భారతదేశం యొక్క అభివృాఎద్ధి చెందుతున్న పాత్రను మహీంద్రా ఉదాహరణగా చూపుతుంది. మహీంద్రా మహీంద్రా లిమిటెడ్ ఆటో ఫార్మ్ సెక్టార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈఓ రాజేష్ జెజురికర్ మాట్లాడుతూ, ప్రారం భం నుండి 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తిని కలిగి ఉన్న నిజమైన భారతీయ బ్రాండ్గా మహీంద్రా గర్వ పడుతోంది. మా శ్రేణిలో , అధునాతన ఎస్యువిల నుండి అగ్రగామి ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల వరకు వున్నాయి అని అన్నారు.

### క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

## ఈక్విటీ షేర్ల పబ్లిక్ ఆఫర్

CAPITAL SMALL FINANCE BANK

క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ , ఫిబ్రవరి 7, 2024, బుధవారం నాడు రూ. 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ను ప్రారంభిస్తుం ది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ మంగళవారం, ఫిబ్రవరి 6, 2024. ఆఫర్ సభ్యత్వం కోసం ఫిబ్రవరి 7, 2024 బుధవారం తెరవబడు తుంది మరియు శుక్రవారం, ఫిబ్రవరి 9, 2024న ముగుస్తుంది. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 445 నుండి రూ. 468 వరకు నిర్ణయించబడింది. కనిష్టంగా 32 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 32 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు. ఇనీషి యల్ పబ్లిక్ ఆఫర్లో ఈక్విటీ షేర్ల యొక్క తాజా ఇష్యూ రూ. 4,500 మిలియన్ రూ. 450 కోట్లు మరియు షేర్హోల్డర్ల వాటాల విక్రయాల ద్వారా 1,561,329 వరకు ఈక్విటీ షేర్లను విక్రయించవచ్చు.

## ఐఎస్‌సిఆర్ 17వ వార్షిక సదస్సు




హైదరాబాద్ : క్లినికల్ రీసెర్చ్ నిపుణుల సంఘం ఇండియన్ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్ తమ 17వ వార్షిక సమావేశాన్ని హైదరాబాద్లోని హోటల్ నోవాటెల్లో ఫిబ్రవరి 1, 2024న ప్రీ-కాన్ఫరెన్స్ వరా ష్లు మరియు ఫిబ్రవరి 2 3, 2024 తేదీలలో రెండు రోజుల పాటు ప్రధాన సమావేశాలతో నిర్వహిస్తుంది. 'మెరుగైన రోగి ఫలితాల కోసం క్లినికల్ రీసెర్చ్లో మార్పులు' అనే నేపథ్యంతో నిర్వహించే ఈ సదస్సు లో 1800 మంది వ్యక్తుల తో పాటుగా 300 మంది ప్రముఖ స్పీకర్లు మరియు క్లినికల్ పరిశోధకులు, భారతీయ మరియు గ్లోబల్ ఫార్మాస్యూటికల్ మెడికల్ డివైస్ డయాగ్నోస్టిక్స్ కంపెనీలు, రీసెర్చ్ ట్రైనీలు మరియు స్టార్టప్లు ఒకచోట చేరారు మరియు క్లినికల్ రీసెర్చ్ ల్యాండ్స్కేప్లో సానుకూలత కోసం ఉత్ప్రేరకంగా పనిచేస్తూనే, మార్పు, ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందించారు. క్లినికల్ రీసెర్చ్ కమ్యూనిటీ నుండి డాక్టర్ పిపి బాప్సీ, డాక్టర్ ప్రతిమా మూర్తి, డాక్టర్ రాచెస్ ఎల్లా, డాక్టర్ వెంకట్ రామన్ కోలా, ఎ కె ప్రధాన్, మాజీ -జాయింట్ డ్రగ్స్ కంట్రోలర్ (ఇండియా) సిడిఎస్సిఓ మరియు నవనీత్ ప్రతాప్ సింగ్, డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ (ఇండియా) సిడిఎస్సిఓ వంటి పరిశ్రమ నిపుణులు మరియు మేధావులు ఈ రంగంలో తాజా పురోగతులు, సవాళ్లు మరియు అవకాశాల గురించి చర్చించడానికి సదస్సుకు హాజరయ్యారు. సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, జైడస్, ఫైజర్, జీఎస్కె, జాన్సన్ జాన్సన్, సనోఫీ, నోవో నార్డిస్క్, ఆస్ట్రా జెనెకా, నోవార్టిస్, ఐక్యూవిఐఎ, సినియోస్, ఫోర్టియా, ఐకాన్, సింజీన్ మొదలైన ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశేషమైన మైలురాళ్లను అందుకున్న డెలివరూ

హైదరాబాద్ : డెలివరూ యొక్క గ్లోబల్ టెక్ ల్యాండ్స్కేప్లో కీలకమైన డెలివరూ ఇండి యా డెవలప్మెంట్ సెంటర్లో ని హైదరాబాద్ బృాఎందం 2023లో అపూర్వమైన విజ యాలు మరియు ముఖ్యమైన మైలురాళ్లను సాధించింది. ఐడిసి నిలకడగా అత్యుత్తమ సాంకేతిక ప్రతిభను సంపాదించుకుంది మరియు గ్లోబల్ డెలివరూ విజయాల్లో కీలక పాత్ర పోషించిన కీలకమైన సాంకేతికాభివృాఎద్ధిని చేసింది. ఫ్రంట్-ఎండ్, బ్యాక్-ఎండ్, ఫుల్ స్టాక్, మొబైల్, డెవ్ఓప్స , అనలిటిక్స్, ప్రొడక్ట్, డేటా సైన్స్ మరి యు మెషిన్ లెర్నింగ్ వంటి వివిధ రంగాలలో నిపుణులను నియమించుకోవడంపై దృాఎష్టి సారించిన ఐడిసి యొక్క వర్క్ఫోర్స్ అద్భుతమైన రీతిలో 125% వృాఎద్ధిని సాధిం చింది. ఐడిసి 24% అధిక లింగ వైవిధ్య రేటును సాధించింది, ఇది శ్రామిక శక్తి మరి యు ఇంజనీరింగ్ రంగంలో మహిళలకు బలమైన ప్రాతినిధ్యాన్ని నిర్ధారిస్తుంది. 20 23 ప్రారంభంలో, కంపెనీ తమ గ్లోబల్ ఉమెన్ ఇన్ టెక్ ఎంప్లాయీ రిసోర్స్ గ్రూప్లో భాగంగా 'ఇండియా ఉమెన్ ఇన్ టెక్' గ్రూప్ను పరిచయం చేసింది, ఇది లింగ వైవిధ్యా న్ని పెంపొందించడానికి మరియు సాంకేతిక విధులలో మహిళలకు సాధికారత కల్పించడానికి అంకితం చేయబడింది. అదనంగా, ఐడిసి భారతదేశంలోని వివిధ కళాశాలలతో భాగస్వామ్యం చేసుకోవటం ద్వారా టాలెంట్ పైప్లైన్ను వైవిధ్యపరిచే లక్ష్యంతో విస్తృాఎత స్థాయి ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ను ప్రారంభించింది.

## జీ తెలుగులో సూపర్ జోడి రెండో ఎపిసోడ్

హైదరాబాద్ : జీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శ నలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఫిబ్రవరి 4న రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్ తో జీ తెలుగు ప్రేక్షకులను మరింత ఉర్రూత లూగించనుంది. మొదటి ఎపిసోడ్ లాగే రెండో ఎపిసోడ్ కూడా ప్రతిభ, అందం, వినోదం సమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది.

ఎవర్గ్రీన్ యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్తో పాటు ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రమోషన్ లో భాగంగా సూపర్ జోడీ గ్రాండ్ లాంచ్కి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై మరింత గ్లామర్ జోడించారు. ఈ ఎపిసోడ్ కొనసాగిం పుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో నాలుగు సెలబ్రిటీ జోడీ లైన తనూజ-కృాఎష్ణ, పింకీ -శివ, అంజనా-సంతోష్, దిలీప్-య్ఝ్మ ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వ నున్నారు. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ సూపర్ జోడీ రెండో ఎపి సోడ్కి హాజరుకానున్నారు.




## గీతం ఎడ్యు మీట్‌లో ఆర్ట్ అఫ్ లివింగ్ గురుదేవ్ రవి శంకర్ ప్రసంగం




సమాజంలో మానవతా విలువలని పెంచటానికి కలిసి నడుద్దాం కలిసి ఎదుగుదాం ముందుకు సాగుదాం అనే నినాదం తో పాటు మత్తు మందుల వినియోగానికి వ్యతిరేకంగా యువత ప్రతిజ్ఞ చేయాలని పిలువునిస్తూ గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం వేదికగా ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట్ అఫ్ లివింగ్ ఇటీవల నిర్వహించిన ఎడ్యుమీట్ కు భారీ సంఖ్యలో యువత హాజరు అయింది. నగరం లోని వివిధ కళాశాలలు, పక్క గ్రామాల నుంచి యువత పెద్ద సంఖ్య లో హాజరైనది. ఆర్ట్ అఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవ శంకర్ యువతను ఉద్దేశించి చేసిన ప్రసంగం యువతను ఆకట్టుకుంది, నేటి యువత ఒత్తిడి అధికంగా ఎదుర్కొంటున్నదని, ఈ కారణం చేత మత్తుకు బానిస అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యోగా, ధ్యాన మార్గాల ద్వారా అంతర్గత శక్తులని మేలుకొల్పడంతో పాటు ఒత్తిడిలను దూరం చేసుకోవచ్చుని ఆయన సూచించారు. యువత తమలో దాగిన శాస్త్రవేత్తను బయటకు తీయాలని పిలువునిచ్చిన ఆయన ప్రజల మధ్య ఆత్మీయ భావం పెరగాలని అందరూ మనవాళ్లే అనే భావన తో సమాజం లో మంచిని పెంచాలన్నారు. అనంతర డ్రగ్స్ వినియోగం పై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. గీతం అధ్యక్షుడు ఎం భరత్ మాట్లాడుతూ దాదాపు రెండువేల మంది విద్యార్థులు ఆర్ట్ అఫ్ లివింగ్ లో ప్రయోజనం పొందారు చదువు లో సైతం వారు రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవటం , నారాయణ విద్యా సంస్థల చైర్మన్ సింధూర , గీతం జిమ్ సార్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పో ఇండియా - నీతి ఆయోగ్ గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్

కేరళ : ఒప్పో ఇండియా, నీతి ఆయోగ్ భాగస్వామ్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్తో కలిసి, త్రిసూర్ జిల్లా కురియాచిరాలోని సెయింట్ పాల్స్ సీఈహెచ్ఎస్ఎస్ప బ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ఏటీఎల్గా రా ఒక-ఏడాదిలో చేరుకున్న మైలురాయిని గుర్తుచేసుకునేందుకు గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్ను నిర్వహించింది. సెయింట్ పాల్స్, సమీపంలోని సముదాయాలలోని పాఠశాలల విద్యార్థులు గత ఏడాదిలో అభివృాఎద్ధి చేసిన రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ర్యాపిడ్ ప్రోటోటైపింగ్ ప్రాజెక్టను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సాధికారత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని సృాఎష్టించడం, యువతలో ఎంటర్ప్యూనర్షిప్ మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంపై భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న అంశాలకు అనుగుణంగా ఉంది.

నీతి ఆయోగ్లోని అటల్ ఇన్నోవేషన్ మిషన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ దీపాలీ ఉపాధ్యాయ్, కేరళ డెవలప్మెంట్, ఇన్నోవేషన్ స్ట్రాటజిక్ కౌన్సిల్ ప్రోగ్రామ్ కన్సల్టెంట్ బిజు పరమేశ్వరన్ వంటి సీనియర్ ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు అతిథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. త్రిసూర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారులు, ఏటీఎల్ క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.అంజార్, మరియు ఎంపిక చేసిన ఏటీఎల్ మెంటర్లు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థులు స్మార్ట్ గాగుల్స్, ఆర్ఎఫ్ఐడి సాంకేతికతను వినియోగించుకునే హాజరు వ్యవస్థ, స్మార్ట్ కార్ పార్కింగ్ సిస్టమ్, ఆటోమేటెడ్ స్మార్ట్ హోమ్ సొల్యూషన్, కేరింగ్ రోబోట్, రైల్వే యాక్సిడెంట్ ప్రివెన్షన్ సిస్టమ్ మరియు స్మార్ట్ ఫార్మింగ్ సొల్యూషన్ వంటి ప్రాజెక్టులను ప్రదర్శించారు.



### జనవరి 2024లో హ్యుందాయ్ మోటార్

## 57115 యూనిట్ల విక్రయం




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ జనవరి 2024లో 67 615 యూనిట్ల బలమైన మొత్తం అమ్మకాలను నమోదు చేసింది. కంపెనీ 57, 115 యూనిట్లతో దేశీయంగా అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసి, సాధించింది. గత సంవత్సరం కంటే 14% వృాఎద్ధిని సాధించి తద్వారా ముందుకు సాగే అద్భుతమైన మరియు డైనమిక్ సంవత్సరానికి వేదికను ఏర్పాటు చేసింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్, సిఓఓ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, 2024లో హ్యుందాయ్ అత్యధిక నెలవారీ దేశీయ విక్రయాలు 57 115 యూనిట్లను సాధించి 14% వృాఎద్ధిని సాధించింది. గత సంవత్సరం. కొత్తగా ప్రారంభించిన హ్యుందాయ్ క్రెటాకు అధిక కస్టమర్ స్పందన లభించడం ద్వారా ఈ బలమైన వృాఎద్ధికి ఆజ్యం పోసింది, ఇది బుకింగ్ ఓపెన్ అనౌన్స్మెంట్ నుండి ఒక నెలలోపే దాదాపు 50 000 బుకింగ్లను ఇప్పటికే సంపాదించింది మార్కెట్లో అద్భుతమైన రన్ను కొనసాగిస్తూ గొప్ప అమ్మకాల సంఖ్యలతో పాటు దేశంలో ప్రతిష్ఠాత్మకమైన ఆటో అవార్డులను గెలుచుకుంది. ముందుకు వెళుతున్నప్పుడు మేము 2024లో ఆటో పరిశ్రమ ఊపందుకోవడం గురించి జాగ్రత్తగా ఆశాజనకంగా కొనసాగుతామన్నారు.

## బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్‌వేర్ ఫ్యాషన్ ఎన్‌ఎక్స్‌టీ

బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ ఎన్ఎక్స్టిని ఆవిష్కరించింది - ఇది రన్వేకి మించి ఫ్యాషన్ అనుభవాలను పునర్నిర్వచించే అవాంట్-గార్డ్ ఫ్యాషన్ ప్లాట్ఫారమ్. గురుగ్రామ్ మరియు హైదరాబాద్, మరియు భువనేశ్వర్ మరియు పూణేలోని కొత్త పట్టణాలలో ఆవిష్కరించబడిన ఫ్యాషన్ ఎన్ఎక్స్టి ఫ్యాషన్ స్టైల్కి న్యూ లుక్ పరిచయం చేస్తామని హామీ ఇచ్చింది. బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ ఎన్ఎక్స్టి క్యూరేటర్-ఇన్-చీఫ్ ఆశిష్ సోనీ మాట్లాడుతూ, బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్వేర్ ఫ్యాషన్ ఎన్ఎక్స్టి భారతదేశంలో ఫ్యాషన్ అనుభవాల యొక్క అద్భుతమైన పరిణామాన్ని అందిస్తుంది. ఇది భవిష్యత్ ఫ్యాషన్ ట్రెండ్ల ప్రదర్శన మాత్రమే కాదు, ప్రపంచానికి అందించే వేదిక. ఇంతకు ముందెన్నడూ చేయనటువంటి అధిక ఫ్యాషన్ గ్లామరస్ స్టైల్ను కొత్త ప్రేక్షకులకు అందించింది. ఫ్యాషన్ పల్స్ మరియు భారత దేశంలోని యువ ప్రేక్షకుల ఆకాంక్షలను దృాఎష్టిలో ఉంచుకుని మేము ఫ్యాషన్ ఎన్ఎక్స్టి ఫెస్టివల్ అనుభవాన్ని రూపొందించాము.




## ముంబై ఐటిసి మరాఠాలో 3వ అవర్తనా ప్రారంభం




ఐటిసి హోటల్స్ గ్రూప్ ఐటిసి మరాఠా, ముంబైలో దక్షిణ భారత వంటకాలను అవర్తన తిరిగి ప్రారంభించింది. ఆసియాలోని 50 ఉత్తమ రెస్టారెంట్లు 2023లో ప్రకాశవంతంగా మెరుస్తూ, దిగ్గజ అవర్తనా ఇప్పుడు ముంబై పాక హోరిజోన్లోకి ప్రవేశించింది. ఐటిసి హోటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనిల్ చద్దా మాట్లాడుతూ, ముంబైలోని ఐటిసి మరాఠాలో 3వ ఆవర్తనను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది.

కేవలం ఏడు సంవత్సరాల వయస్సులో, బ్రాండ్ అవర్తనా తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరుచుకుంది, ప్రపంచానికి భారతీయ వంట పద్ధతులను ప్రదర్శించింది. మేము ఆవర్తన యొక్క పునఃరూపకల్పనలను వివిధ నగరాల్లోని డైనర్లతో పంచుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు.




### విశాఖ నుంచి కౌలాలంపూర్‌కు

## ఎయిర్ ఏషియా విమానాలు

విమానయాన రంగంలో అప్రతిహతంగా దూసుకుపోతున్న ఎయిర్ ఏషియా తన నెట్వర్క్ను భారతదేశం నుండి మలేషియాకు వ్యాపింప చేస్తూనే ఉంది. అందులో భాగంగా తాజాగా... విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్కు తిరిగి విమానాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఎయిర్ ఏషియా 2024 ఏప్రిల్ 26 నుంచి విశాఖపట్నం నుండి మలేషియా రాజధాని కౌలాలంపూర్కు వారానికి మూడు సార్లు విమానాలను నడపబోతుంది. విశాఖపట్నం నుండి కౌలాలంపూర్కి విమాన బుకింగ్ 14 ఫిబ్రవరి 2024 వరకు కేవలం రూ4,999★ ప్రారంభ ధరతో బుక్ చేసుకోవచచు. అలాగే కౌలాలంపూర్ నుండి కేవలం రియామనీ199★ తో బుక్ చేసుకోవచ్చు. ఇది 26 ఏప్రిల్ 2024 నుంచి 19 మార్చి 2025 మధ్య ప్రయాణం కోసం మాత్రమే. ఈ సందర్భంగా ఎయిర్ ఏషియా ఏవియేషన్ గ్రూప్ సీఈఓ బో లింగం మాట్లాడుతూ... మాకు అతిపెద్ద అంతర్జాతీయ మార్కెట్లలో ఒకటి భారతదేశం. మేము అందరి ప్రయాణాన్ని సరసమైనదిగా మరియు అందరికీ అందుబాటులో ఉండేలా చేయడం వల్ల వినియోగదారుల నుంచి రోజురోజుకి మద్దతు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో మా కనెక్టివిటీని మరింత పెంచుకుంటూ ముందుకు సాగేందుకు మేం సిద్ధం విశాఖపట్నం నుండి కౌలాలంపూర్కు డైరెక్ట్ ఫ్లైట్ అనేది మా విస్తరణ ప్రణాళికలో ప్రధాన అంకం. ఈ ఏడాది భారతదేశం నుండి ఇది మా నాలుగో రూట్ అని చెప్పేందుకు గర్వంగా ఉంది అని అన్నారు.

## వరంగల్‌లో ఫెర్టీ9 ఆరంభం



వరంగల్ : ఫెర్టీ9 తమ వరంగల్ కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావటంతో సంతానోత్పత్తి సంరక్షణలో మహోన్నత యుగంలోకి అడుగు పెట్టండి. ఈ చారిత్రాత్మక పరివర్తన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు మరియు సమగ్ర సంతానోత్పత్తి పరిష్కారాలను అందించడంపై దృాఎష్టి సారించిన అధునాతన సేవలను మిళితం చేస్తుంది. ఈ ప్రాంతంలో పునరుత్పత్తి వైద్య విధానాన్ని మార్చడంలో ఒక మైలురాయిగా ఇది నిలిచింది.


మా అత్యుత్తమ సంతానోత్పత్తి సంరక్షణకు ప్రాతినిధ్యం వహిస్తూ, వరంగల్లో కొత్తగా ప్రారంభించిన మా క్లినిక్ను అందుబాటులోకి తీసుకురావటం పట్ల మేము గర్విస్తున్నాము. సహాయక పునరుత్పత్తి చికిత్సల కోసం అధునాతన సాంకేతికతలపై గణనీయమైన పెట్టుబడి మా అంకితభావాన్ని నొక్కి చెబుతుంది అని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి అన్నారు.

### సెబీకి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ డిఆర్‌హెచ్‌పి

Aadhar Housing Finance Ltd
GHAR BANEGA, TOH DESH BANEGA.


ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తమ ఐపిఒ కోసం డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ని సెబీ వద్ద దాఖలు చేసింది. ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ రూ. 10000 మిలియన్. బిసిపి టోప్కో 7 పిటిఈ లిమిటెడ్ (ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్) ద్వారా రూ. 40,000 మిలియన్ల వరకు అమ్మకానికి ఆఫర్ అందుబాటులో ఉంటుంది. దేశంలోని అల్పాదాయ గృాఎహాల విభాగం (టికెట్ పరిమాణం ఛ1.5 మిలియన్ కంటే తక్కువ)పై కంపెనీ దృాఎష్టి సారించింది. సెప్టెంబరు 30, 2023 నాటికి 91 సేల్స్ ఆఫీసులతో సహా 471 శాఖల విస్తృాఎత నెట్వర్క్ను కలిగి ఉంది. సగటు లోన్-టు-వాల్యూ 57.6% మరియు 58.1% కాగా కంపెనీ రుణాల సగటు టిక్కెట్ పరిమాణం ఛ0.9 మిలియన్లు. ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలలో ఒకటైన బ్లాక్స్టోన్ యొక్క వనరులు, సంబంధాలు నైపుణ్యం నుండి కంపెనీ ప్రయోజనాలను పొందుతుంది.

## సెమీకండక్టర్ హబ్‌గా భారత్



ఈ ఏడాది బడ్జెట్ తో ఆధునిక సాంకేతికతలో సెమీ కండక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని , వివిధ పరిశ్రమలలో అధిక-కంప్యూటింగ్ అప్లికేషన్లకు మూల స్తంభంగా పనిచేస్తాయని సెరెమార్ఫిక్ సీఈఓ వ్యవస్థాపకుడు డాక్టర్ వెంకట్ మట్టెల తెలిపారు. 2024 మధ్యం తర బడ్జెట్ రాబోయే సంవత్సరాల్లో భారత దేశం సెమీకండక్టర్ హబ్గా మారడానికి కేంద్రం తీసుకుంటే పరివర్తనాత్మక చర్యలను మేము అభినందిస్తున్నాము, సెమీకండక్టర్ మరియు డిస్ప్లే తయారీని పెంచడానికి రూ. 6,903 కోట్ల కేటాయింపులు- 130 శాతం పెరుగుదల. ఈ గణనీయమైన పెట్టుబడి పెరుగుదల భారతదేశం తదుపరి సెమీకండక్టర్ పవర్హౌస్గా అవతరించాలనే ప్రపంచ అంచనాతో సరిపోయిందన్నారు. బడ్జెట్ చర్యలు దాని ప్రజల స్థితిస్థాపకత మరియు సృాఎజనాత్మకత ద్వారా ముందుకు సాగే సాంకేతిక ప్రకృాఎతి దృశ్యాన్ని నడిపించడానికి పర్యావరణ వ్యవస్థ యొక్క విశ్వాసాన్ని బలోపేతం చేస్తాయన్నారు.

### గ్లోబల్ ఎక్స్‌పో 2024లో టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రదర్శన




ఢిల్లీ : భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2024లో టయోటా కిర్లోస్కర్ మోటార్ తన అధునాతన గ్రీన్ టెక్నాలజీ ప్రొడక్ట్ లైనప్ యొక్క అద్భుతమైన శ్రేణిని మరియు దాని స్థానికీకరణ కార్యక్రమాలను ప్రదర్శించింది. పెవిలియన్లోని ప్రదర్శన 'గ్రో' అనే థీమ్ చుట్టూ కేంద్రీకృాఎతమై ఉంది. భారతదేశం - భారతదేశంతో వృాఎద్ధి చెందండి', ఉజ్వలమైన మరియు స్థిరమైన భవిష్యత్తు కోసం 'మల్టిపుల్ పాత్వే అప్రోచ్' ద్వారా 'ఆత్మ నిర్భర్ భారత్', 'ఎనర్జీ సెక్యూరిటీ' మరియు 'కార్బన్ న్యూట్రాలిటీ' వంటి కీలక జాతీయ ప్రాధాన్యతలకు కంపెనీ నిబద్ధతను నొక్కి చెబుతుంది.

# కవితా నువ్వు ఎవరి కాళ్లు పట్టుకున్నావు

### లిక్కర్ కేసుపై మంత్రి కొండా సురేఖ సెటైర్లు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజాసొమ్ము దుర్వినియోగం గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లేదని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు మంత్రి సురేఖ మీడియాతో మాట్లాడుతూ... భద్రాద్రి సీతారాములకు కేసీఆర్ మనవడు ఏ హోదాలో పట్టు వస్త్రాలు తీసుకెళ్లారని ప్రశ్నించారు. ఆ సొమ్ము కేసీఆర్ సొంత డబ్బులు కాదని.. ప్రజల సొమ్ము అని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ నేతలు ప్రజల సొమ్మును అప్పనంగా దోచుకు తిన్నారని ధ్వజమెత్తారు. కవిత లిక్కర్ స్కాంలో ప్రజల సొమ్మును దొచుకోలేదా అని ప్రశ్నించారు. కవిత బీజేపీ కేంద్ర అగ్రనేతల కాళ్లు మొక్కి ఆ కేసు నుంచి తప్పించుకోలేదా అని నిలదీశారు. కవిత ఎక్కడ నుంచైనా ఎంపీగా పోటీ చేయొచ్చని.. ఆమెను తెలంగాణ ప్రజలు ఓడగొట్టి ఇంటికి పంవుతారని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కవిత వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. తాము తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా ఉంటామని, బీఆర్ఎస్ నేతలకు అసలే కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై చిల్లర విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కవిత మహాత్మ జ్యోతిరావుపూలే గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పూలే గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బతుకమ్మ, జాగృతి పేరుతో ప్రజల్లో ఉండాలని కవిత చూస్తున్నారని.. ఆమె పప్పులు ఇక ఉడకవని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు.

## రాజకీయ కురువృద్ధుడు అడ్వాణీకి

# భారతరత్న పురస్కారం



న్యూఢిల్లీ... రాజకీయ కురువృఎద్దుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో గౌరవించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. దేశాభివృఎద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు. అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపా. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృఎద్ధికి ఆయన చేసిన కృఎషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్ని ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృఎతిక వునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృఎషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృఎష్టంగా భావిస్తా అని ప్రధాని రాసుకొచ్చారు.

శుభాకాంక్షలు చెబుతూ సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టారు. భారత అభివృఎద్ధి స్వాప్నికుడు, నవభారత నిర్మాణ మార్గదర్శకుడు, ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన దేశభక్తుడు లాల్ కృఎష్ణ అద్వాణీకి భారతరత్న ప్రకటించడం ఆనందదాయకం. ఈసందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. నేను రాజకీయాల్లోకి ప్రవేశించిన నాటినుంచి ఆయన అందించిన మార్గదర్శనం, ప్రత్యేకించి నాపై చూపించిన వుత్ర వాత్సల్యం మరువలేనివి - వెంకయ్య నాయుడు ఎల్.కె.అద్వాణీకి భారతరత్న ప్రకటించడం సంతోషంగా ఉంది. దేశం కోసం ఆదర్శప్రాయమైన కృఎషి, అసాధారణ సేవ, అంకితభావం కనబరిచి ఆయన ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉంది. ఇతరులపై ఆయన చూపించే ఆప్యాయత ఎంతోమందికి ఆదర్శం - చంద్రబాబు నాయుడు

భాజపా వ్యవస్థాపక సభ్యుడు, ఎంతోమందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి, మాజీ ఉప ప్రధాని లాల్ కృఎష్ణ అద్వాణీకి భారతరత్న ప్రకటించడం ఆనందంగా ఉంది. దశాబ్దాల సేవ, నిబద్ధత, నైతికతకు గుర్తింపు లభించింది. జాతీయ సమైక్యత, సాంస్కృఎతిక వునరుజ్జీవనానికి ఆయన చేసిన అవిశ్రాంత కృఎషి అందరిలో ప్రేరణ నింపింది - యోగి ఆదిత్యానాథ్

దేశంలోనే సీనియర్ నాయకుడు, మా మార్గనిర్దేశకుడు ఎల్.కె.అద్వాణీకి భారతరత్న ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం. స్వాతంత్ర్యానంతరం దేశ వునర్నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించారు. రాజకీయాల్లో స్వచ్ఛతకు ప్రత్యక్ష ఉదాహరణ. ఆయన ఎప్పుడూ ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా - నితిన్ గడ్కరీ

## ప్రభుత్వ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ అలీ షబ్బీర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా మహమ్మద్ అలీ షబ్బీర్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. బి.అర్.అంబేడ్కర్ సచివాలయంలో తన కార్యాలయంలో శనివారం ప్రార్ధనల అనంతరం పదవీ బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్.సి, ఎస్.టి. బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీ ని రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమీషన్ చైర్మన్ కృష్ణ మోహన్ రావు, న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు పూల గుచ్చాలతో అభినందించారు.

# మాల్దీవుల్లో సైన్యం ఉపసంహరణకు భారత్ ఓకే

- భారత సైనిక సిబ్బందిని వెనక్కు తీసుకోవాలన్న అధ్యక్షుడు ముయిజ్జు
- సైనిక సిబ్బంది స్థానంలో భారత్‌పౌర సిబ్బందిని రంగంలోకి
- మార్చ్ 10లోగా ఒక వాయుసేన స్థావరంలో పౌర సిబ్బంది మోహరింపు
- మే 10 కల్లా మిగతా రెండు స్థావరాల్లోనూ పౌర సిబ్బంది నియామకం



న్యూఢిల్లీ... మాల్దీవుల్లో భారత సైన్యం ఉపసంహరణకు సంబంధించి ఇరు దేశాలు ఓ అంగీకారానికి వచ్చాయి. మాల్దీవుల్లో భారత వాయుసేన కార్యకలాపాలు కొనసాగేలా పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం ప్రయత్నించేందుకు శుక్రవారం అంగీకరించాయి. మాల్దీవుల్లోని మూడు వాయుస్థావరాల్లో భారత సైనిక బలగాల స్థానంలో పౌర సిబ్బందిని నియమించేందుకు భారత్ అంగీకరించిందని మాల్దీవులు విదేశాంగ శాఖ ప్రకటించింది. మే 10లోవు సైనిక సిబ్బందిని వెనక్కు పిలిపించుకునేందుకు భారత్ అంగీకరించినట్టు తెలిపింది.

మాల్దీవుల్లో చైనా అనుకూల నేత ముహమ్మద్ ముయిజ్జు అధ్యక్షుడయ్యాక భారత్తో ఎడం పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమ దేశం నుంచి సైనిక దళాలను మార్చ్ 15లోగా ఉపసంహరించుకోవాలని ముయిజ్జు భారత్ను కోరారు. ఆ తరువాత ఇరు దేశాల మధ్య న్యూఢిల్లీ వేదికగా జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో అంగీకారం కుదిరింది. మార్చ్ 10 కల్లా మాల్దీవుల్లోని ఓ వాయుసేన స్థావరంలో భారత్ సైనిక సిబ్బంది స్థానంలో పౌర సిబ్బందిని పంపేందుకు భారత్ అంగీకరించింది. మే కల్లా ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేసేందుకు భారత్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఫిబ్రవరి చివరి వారంలో మాలేలో మరో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించేందుకూ ఇరు దేశాలు అంగీకరించాయి.

కాగా, మాల్దీవులతో పలు అంశాలపై చర్చ జరిగిందని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం, సహకారం పెంపొందించే చర్యలు చేపట్టేందుకు అంగీకరించినట్టు పేర్కొంది. ఈ దిశగా చేపట్టిన ప్రాజెక్టులు త్వరిత గతిన పూర్తి చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం మాల్దీవుల్లో 80 మంది భారత సైనిక సిబ్బంది ఉన్నారు. అడ్వాన్స్ లైట్ హెలికాప్టర్లు, ఒక సైనిక విమానం సాయంతో గత కొన్నేళ్లుగా పలు మానవతా మిషన్లు, ఇతర అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే, ఇటీవల భారత్ సైన్యాలను ఉపసంహరించుకోవాలన్న మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు చైనా సైనిక నావను కూడా తమ పోర్టులో ఆగేందుకు అనుమతించారు. మరోవైపు, ఈ దౌత్యవివాదాన్ని అవకాశంగా తీసుకున్న పాకిస్థాన్ మాలేకు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. స్వయంగా ఆర్థికకష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న దాయాది దేశం మాల్దీవులకు ఆర్థిక సాయం చేసేందుకు రెడీ అయ్యింది.

## ఏపీలో రోజు రోజుకీ దిగజారుతున్న రాజకీయం

### మాజీ ఎంపీ హనుమంత రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆంధ్ర ప్రదేశ్ లో రాజకీయం రోజు రోజు కి దిగజారి పోతుందని మాజీ ఎంపీ హనుమంత రావ్ అన్నారు. శనివారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. షర్మిళ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అయ్యినప్పటి నుండి, నాయకులు మతి లేకుండా మాట్లాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుంది, అందుకే వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు, షర్మిళ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు కాదని నాయకులు కామెంట్ చేస్తున్నారు, ఆమె మీద పోస్టర్లు వేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేసింది, జగన్ కు నీతి నిజాయితీ లేదు. సొంత చెల్లెలను కామెంట్ చేస్తుంటే జగన్ మాట్లాడట్లేదు అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వీహెచ్ అన్నారు.

## పంజాబ్ గవర్నర్ రాజీనామా

### రాష్ట్రపతికి రాజీనామా లేఖ పంపిన భన్వరీలాల్ పురోహిత్



చండీగడ్: పంజాబ్ గవర్నర్, చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ భన్వరీలాల్ వురోహిత్ తన పదవులకు రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే వైదొలుగుతున్నట్లు తెలిపారు. ఈమేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు తన రాజీనామా లేఖను సమర్పించారు. భన్వరీలాల్ శుక్రవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఆ మరుసటి రోజే ఆయన రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది.

# ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం

### పాల్గొన్న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



విశాఖ: ఐఎన్ఎస్ సంధాయక్ సర్వే నౌకను భారత రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ శనివారం జాతికి అంకితం ఇచ్చారు. తూర్పు నౌకాదళ ముఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో విశాఖలోని నేవల్ డాక్యార్డులో జరిగిన కార్యక్రమంలో నౌకాదళ అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్క పాల్గొన్నారు. హైడ్రోగ్రాఫిక్ సర్వే జరిపేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాలతో.. కోల్కతాలోని గార్డెన్రీచ్ షిప్ బిల్డింగ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) సంస్థ ఐఎన్ఎస్ సంధాయక్‌ను నిర్మించింది. దీని నిర్మాణానికి 2019లో నాంది పలికి.. 2021 డిసెంబరు 5న జలప్రవేశం చేయించి పనులు పూర్తి చేశారు. ఇది 3,800 టన్నుల సామర్థ్యంతో 110 మీటర్ల పొడవుంది. హెలిపాడ్, సర్వే సాంకేతిక పరికరాలు, రెండు డీజిల్ యంత్రాలు అమర్చారు. సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా కెప్టెన్ ఆర్.ఎం.థామస్ వ్యవహరించనున్నారు.

### కవితకు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు

## పూలే గుర్తుకు రాలేదా : మల్లు రవి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కవితకు పులే గుర్తురాలేదా? మల్లు రవి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజభవన్ కు పులే పేరు పెట్టాక గుర్తొచ్చిందా? ఐదేళ్లు మహిళలకు కేబినెట్ లో అవకాశం ఇవ్వనప్పుడు .. కేసీఆర్ ను కవిత ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు. పులే ఆలోచన విధానానికి వ్యతిరేకంగా కేసీఆర్ పరిపాలన చేశారు. మహిళలకు, బిసి లకు తీరని అన్యాయం చేసింది కేసీఆర్, నిర్మాణత్మకంగ విమర్శలు చేయండి... మాయ మాటలు కాదు అని మల్లు రవి స్పష్టం చేశారు.

## మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ కుంభమేళాగా పేరు గాంచిన మేడారం సమక్క - సారలమ్మ జాతర ఈనెల 21 నుంచి ప్రారంభంకానుంది. జాతర తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నారు. ఈ సందర్భంగా శనివారం మంత్రి సీతక్క మేడారం మహాజాతర ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ జరిగే పనులను మంత్రి పరిశీలించారు. ఆపై కొండాయి గ్రామంలోని గోవిందరాజులు, నాగులమ్మ , సారలమ్మలను మంత్రి సీతక్క దర్శించుకున్నారు. దొడ్ల వద్ద జంపన్నవాగుపై కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. గత సంవత్సరం వరదలకు గోవిందరాజులు, సారలమ్మ, నాగులమ్మ ఆలయ ప్రాంతాలు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. జాతర ప్రాంగణం, వివిధ మరమ్మత్తులకు బడ్జెట్ రిలీజ్ చేశామన్నారు. జాతర పనుల బిల్లులు ఇవ్వడంలో గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందన్నారు. పాత బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు ప్రస్తుత జాతర పనులను ఆపితే ఊరుకునేది లేదన్నారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఫారెస్ట్ అనుమతులు లేకపోవడంతో కొన్ని రోడ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. మరో నాలుగు రోజుల్లో అన్ని రోడ్ల నిర్మాణాలు పూర్తవుతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఉగ్రవాదులకు, కాంగ్రెస్ వారికి తేడా లేదు.. దేశద్రోహం కేసు పెట్టాలి

- దక్షిణ, ఉత్తర దేశాలుగా విభజించాలన్న కాంగ్రెస్ ఎంపీపై బండి సంజయ్ ఆగ్రహం
- అయోధ్య రామాలయాన్ని నిర్మించింది మేమే.. ఏం చేసుకుంటారో చేసుకోండన్న బండి సంజయ్
- అద్వాణీకి భారతరత్న ఇవ్వడంపై హర్షం



కశ్మీర్ను ప్రత్యేక దేశంగా ప్రకటించాలని తీవ్రవాదులు, ఖలిస్థాన్ దేశం కావాలని ఉగ్రవాదులు చెబుతున్నారని... ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ సురేశ్ దేశాన్ని దక్షిణ దేశంగా, ఉత్తర దేశంగా విభజించాలని దారుణమైన వ్యాఖ్యలు చేశారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మండిపడ్డారు. కరీంనగర్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... దేశాన్ని విభజించాలంటూ ఎంపీ డీకే సురేశ్ వ్యాఖ్యానించడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీపై దేశద్రోహం కేసు పెట్టాలన్నారు. ఇండియా కూటమి విచ్ఛిన్నమవుతోందనే ఆందోళనలో ఇలాంటి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

టెర్రరిస్టులకు, తీవ్రవాదులకు, కాంగ్రెస్ నాయకులకు తేడా లేకుండా పోయిందన్నారు. గతంలో రాహుల్ గాంధీ సైతం భారతీయుడిగా చెప్పుకునేందుకు సిగ్గు పడుతున్నానని దేశాన్ని కించపర్చారన్నారు. ఆయన బావ రాబర్ట్ వాద్రా సైతం భారత్ దుర్భల దేశమని భారతీయులను కించపర్చారన్నారు. భారత్కు వ్యతిరేకంగా మాట్లాడే నేతలపై దేశద్రోహం కేసు పెట్టాలన్నారు. భారత్ను ముక్కలు చేయాలని కోరడం ముమ్మాటికీ దేశ ద్రోహమేనని, ప్రజలంతా వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

అయోధ్య రామాలయాన్ని నిర్మించింది మేమే

బీజేపీ మత రాజకీయాలు చేస్తోందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందించారు. అయోధ్యలో రామాలయాన్ని నిర్మించింది తామేనని... ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం స్థానంలో బాబ్రీమసీదును నిర్మిస్తామని చెప్పే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు.

అద్వాణీకి భారతరత్న ఇవ్వడంపై హర్షం

అద్వాణీకి భారతరత్న ఇవ్వడంపై బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎమర్జెన్సీ, అయోధ్య పోరాటంలో పాల్గొన్న అద్వాణీకి భారతరత్న ఇవ్వడం సంతోషకరమన్నారు. ప్రతి సర్వేలోనూ బీజేపీ గెలుస్తుందని, మోదీ తిరిగి ప్రధాని అవుతారని ఫలితాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ నివేదికలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వణుకు వుడుతోందన్నారు. అవార్డులను అమ్ముకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆరోపించారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

### తాటికొండ రాజయ్య పార్టీకి గుడ్‌బై



తెలంగాణ బ్యూరోప్రతినిధిః లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఢీలా పడిన గులాబీ పార్టీకి.. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య గుడ్‌బై చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి రాజయ్య శనివారం రాజీనామా చేశారు. అయితే వరంగల్ పార్లమెంట్ సీటు ఆశించిన రాజయ్యకు.. పార్టీ అధిష్టానం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. కాగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన తాటికొండ రాజయ్యకు.. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ నిరాకరించింది. రాజయ్యకు ఎంపీ అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి.. మాజీ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫాం అందించింది. ఈ ఎన్నికల్లో కడియం శ్రీహరి విజయం కూడా సాధించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఎంపీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించింది. అయితే ముందుగా మాటిచ్చిన పార్లమెంట్ స్థానంపై బీఆర్ఎస్ అధిష్టానం నుంచి ఎలాంటి భరోసా రాకపోవడంతో రాజయ్య అసంతృఎప్తికి లోనైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వచ్చే రోజుల్లో కాంగ్రెస్‌లో చేరి ఎంపీగా పోటీ చేసే ఛాన్స్ ఉంది.

ఇక తెలంగాణ ఏర్పడిన తర్వాత వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని చూసింది. కానీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు ఊహించని షాక్ ఇవ్వడంతో కేవలం ప్రతిపక్షానికి పరిమితమైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అయినా అత్యధిక సీట్లు గెలుచుకోవాలని యత్నిస్తోంది. ఇందుకు తగ్గట్లే అధికార కాంగ్రెస్పై విమర్శలు గుప్పిస్తూ ఓటర్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ సమయంలో మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య పార్టీని వీడటం.. ఆ పార్టీకి షాక్‌గానే చెప్పవచ్చు

## కవితపై ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్సీ కవిత మాట్లాడిన తీరు ,దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇంద్రవెల్లి కి ప్రత్యేకత ఉంది ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వొచ్చేందుకు ఆ ప్రాంతం దోహదపడిన ప్రాంతం, పీసీసీ అధ్యక్షుడు గా రేవంత్ రెడ్డి ఎన్నికైన తర్వాత మొదటి సభ అక్కడే నిర్వహించాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మొదటి సభ అక్కడే నిర్వహించాం. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి, అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు, ముఖ్యమంత్రిగా ఎవరు ఉన్న భద్రత దృష్ట్యా హెలికాప్టర్ వాడుతారు, ప్రైవేట్ కార్యక్రమాలకు మీరు, చాపర్లు, ఏలికాప్టర్లు వాడలేదా అని ప్రశ్నించారు. తొమ్మిదిన్నర ఏండ్లలో మీరు దోచుకున్న అవినీతి సొమ్ము ఎంత ? కాళేశ్వరం ప్రాజెక్టు లో మీరు నొక్కిన డబ్బు ఎంత? మెడిగడ్డ ప్రాజెక్టు లో మీరు తీసుకున్న కమీషన్ ఎంత? మీరు లెక్కలు చెప్పగలరా,మీ లెక్కలన్ని త్వరలో మేము బయటకు తీస్తామని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# గో రూరల్ ఇండియా సంస్థ నిర్వాహకుడి అరెస్టు

### స్వాగతించిన టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బస్సుల్లో ప్రకటనల ఒప్పందం మేరకు చెల్లించాల్సిన రూ.21.73 కోట్లను మోసం చేసిన కేసులో గో రూరల్ ఇండియా సంస్థ నిర్వాహకుడు వి.సునీల్ అరెస్ట్ కావాడాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం స్వాగతిస్తోంది. ఒప్పందాలను ఉల్లంఘించి బకాయిలను ఎగవేసే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ రీజియన్లలో తిరిగే మెట్రో ఎక్స్ ప్రెస్, మెట్రో డిలక్స్ బస్సుల్లో ప్రకటనల కోసం గో రూరల్ ఇండియా అనే యాడ్ ఏజెన్సీ 2015 సెప్టెంబర్ లో టీఎస్ఆర్టీసీతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఆరు సంవత్సరాలకు గాను 2021 సెప్టెంబర్ వరకు అగ్రిమెంట్ చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సకాలంలో లైసెన్స్ ఫీజును ఆ సంస్థ చెల్లించలేదు. హైదరాబాద్ రీజియన్ లో రూ.10.75 కోట్లు, సికింద్రాబాద్ రీజియన్ లో రూ.10.98 కోట్లు బకాయిలున్నాయి. టీఎస్ఆర్టీసీ ఎండీగా సజ్జనర్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత పెండింగ్ బకాయిలపై సమీక్ష జరిపారు. సకాలంలో లైసెన్స్ ఫీజు చెల్లించని సంస్థలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల నేపథ్యంలో గో రూరల్ ఇండియా అనే యాడ్ ఏజెన్సీకి పలుమార్లు లీగల్ నోటీసులను సంస్థ జారీ చేసింది. ఆ నోటీసులకు స్పందించిన యాడ్ ఏజెన్సీ.. రూ.55 లక్షలకు ఇచ్చిన చెక్ లకు ఇచ్చింది. అవి చెల్లలేదు. ఈ మోసంపై అఫ్జల్ గంజ్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్లలో వేర్వేరుగా టీఎస్ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు హైదరాబాద్ సెంట్రల్ క్రైం స్టేషన్ కు బదిలీ అయింది. విచారణ చేపట్టిన దర్యాప్తు అధికారులు గో రూరల్ ఇండియా సంస్థ నిర్వాహకుడు వి.సునీల్ ను శుక్రవారం అరెస్ట్ చేశారు. ఉద్దేశపూర్వకంగా లైసెన్స్ ఫీజులను ఎగవేసే సంస్థలపై నిబంధనల మేరకు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకుంటుంది. బకాయిలు చెల్లించకుండా మోసాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని స్పష్టం చేసింది.

# అందరికీ ఉపయుక్తంగా మీడియా డైరీ

**ఆవిష్కరణ సభలో యూనియన్ నాయకులు ఉద్ఘాటన**

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విస్తృత సమాచారంతో కూడిన మీడియా డైరీ 2024 జర్నలిస్టులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) నాయకులు పేర్కొన్నారు. క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ మీడియా డైరీ ని తీసుకు రావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. సమాచారాన్ని, ముఖ్యమైన సంఘటనలను నిక్షిప్తం చేసుకోవడానికి డైరీ ఎంతో దోహదపడుతుందని నాయకులు అన్నారు. ప్రతి జర్నలిస్టు డైరీ రాయడానికి అలవర్చుకోవాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనియన్ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన జరిగిన డైరీ ఆవిష్కరణ సభలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఐజెయు కార్యదర్శ డి.సోమ సుందర్, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ డైరీని సి.చానల్ అధినేత టీ.వీ రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. విజయవాడ యూనిట్ తొలిసారిగా తీసుకొచ్చిన క్యాలెండర్ ను ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు ఆవిష్కరించారు. డైరీల ఆవిష్కరణకు ముందు రమేష్ బాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, డి.సోమసుందర్, ఐ.విసుబ్బారావు, ఐజెయి కౌన్సిల్ సభ్యులు ఎస్.కే.బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వారి ఎన్నికల ప్రణాళికలో పొందు పర్చాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు తమ సహాయ, సహకారాలు వుటాయని రమేష్ బాబు హామీ ఇచ్చారు. వేదికపై ఏపీడబ్ల్యూజే ఉపాధ్యక్షులు, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచెల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు యేచూరి శివ ఆశీనులయ్యారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు తొలుత స్వాగతం పలికి వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.



# రైతుల సేవలో తరిస్తున్న నూజివీడు సీడ్స్




- కొత్త విత్తనాలతో మరింత ఊతమివ్వాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- వైభవంగా నూజివీడు సీడ్స్ స్వర్ణోత్సవం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తూ, వారి శ్రేయస్సు లక్ష్యంగా కొనసాగుతున్న నూజివీడు సీడ్స్ కృషి అనన్య సామాన్యమని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు శ్లాఘించారు. శనివారం నగరంలో జరిగిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ స్వర్ణోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదట్ లో కేవలం తెల్ల బంగారంగా భావించే పత్తి విత్తనాలకే నూజివీడు సీడ్స్ పేరు బాగా వినిపించేదని, కానీ ఇప్పుడు అన్నదాత అని నోరారా పిలుచుకునే వరి రైతుకు కూడా ఊతం అందిస్తూ, అధిక దిగుబడిని ఇచ్చే, తెగుళ్లను తట్టుకునే సరికొత్త వంగడాల రకాలను అందించడం ద్వారా మొత్తం రైతాంగానికే వెన్నుదన్నుగా నిలవడం ముదావహమని వెంకయ్యనాయుడు అన్నారు. ప్రపంచంలో ఎన్నో రకాల వ్యాపారాలు ఉన్నా, తన మాతృభూమికి సేవ చేయడం కోసం, తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని సంస్థను విజయవంతంగా నడుపుతున్న మండవ ప్రభాకరరావు సేవలు ఎంతైనా ప్రశంసనీయమని ఆయన చెప్పారు. అంతకుముందు నూజివీడు సీడ్స్ లిమిటెడ్ సీఎండీ మండవ ప్రభాకరరావు మాట్లాడుతూ, ఎన్ఎస్ఎల్ కుటుంబాన్ని మరింతగా విస్తరిస్తున్నామని, కేవలం మన దేశంలోని వివిధ రాష్ట్రాలలోనే కాకుండా విదేశాల్లో ఉండే రైతులకు కూడా తమవంతు సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే దేశంలోని పది రాష్ట్రాల్లో 13 ప్రాసెసింగ్ ప్లాంట్లు, 29 కోల్డ్ స్టోరేజి యూనిట్లు ఉన్నాయని, 150 మందికి పైగా శాస్త్రవేత్తలు విత్తన పరిశోధనల్లో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. దాదావు 7,500 మంది పంపిణీదారులు,20వేల మంది రిటైలర్ల ద్వారా తమ విత్తనాలను రైతులకు అందిస్తున్నట్లు వివరించారు. అంతర్జాతీయ విత్తన మార్కెట్లో వృద్ధి 5 శాతమే ఉంది గానీ, తాము మాత్రం ప్రతి యేటా 20 శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

రాబోయే 12 నెలల్లో కొత్తగా 33 విత్తన రకాలను విడుదల చేస్తామని ప్రభాకరరావు వెల్లడించారు. పత్తి, మొక్కజొన్న, హైబ్రిడ్ వరి, నూనె గింజలకు సంబంధించిన కొత్త విత్తనాలు తమ సంస్థ నుంచి వస్తాయని చెప్పారు. తొలుత సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ మండవ వెంకట్రామయ్య చౌదరి మాట్లాడుతూ, తాను నాటిన విత్తనం ఇంతటి మహావృక్షంగా ఎదిగినందుకు.. పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జనియించినపుడె కలుగదు జనులా పుత్రుని కనుగొని పొగడగ.. అన్నట్లు ఉందని అన్నారు. తాను చిన్నతనం నుంచి రైతులను చూస్తూ పెరిగానని, వాళ్ల కష్టాలు తనకు తెలుసని, సరైన వంగడాలు లేక, దిగుబడి రాక, పంటకు పలు రకాల తెగుళ్లు ఆశించి వాళ్ల కళ్ల నుంచి కారే కన్నీళ్లు తనను కదలించాయని అన్నారు. అందుకే వారికి మంచి విత్తనాలు ఇవ్వాలన్న ఉద్దేశంతో నూజివీడు సీడ్స్ సంస్థను స్థాపించినట్లు చెప్పారు. ఇప్పుడు ఈ సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించి, దేశ విదేశాల్లోనూ రైతులకు సేవలు అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా




సంస్థ ఉద్యోగులంతా కలిసి సీఎండీ మండవ ప్రభాకరరావు కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించారు. దీర్ఘకాలంగా పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు సీఎండీ చేతుల మీదుగా పురస్కారాలు అందించారు. పలువురు ఉద్యోగులు తమ సంగీత, నృత్య కార్యక్రమాలతో ఆహూతులను అలరించారు. అలాగే నూజివీడు సీడ్స్ లిమిటెడ్ సంస్థ ప్రస్థానాన్ని మొత్తం వివరించేలా చేసిన నృత్య రూపకం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. తెలుగు, హిందీ పాటలను కూడా ఉద్యోగులు, వాళ్ల కుటుంబసభ్యులు ఎంతగానో ఆస్వాదించారు.

## షర్మిల మాకు ప్రతిపక్షమే! : మంత్రి పెద్దిరెడ్డి



శ్రీసత్యసాయి జిల్లా: చంద్రబాబు కుట్రలో భాగంగానే షర్మిల కాంగ్రెస్లో చేరారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర విభజనకు కారణం చంద్రబాబేనంటూ దుయ్యబట్టారు. ఏపీలో కాంగ్రెస్ చచ్చిపోయిందని.. కాంగ్రెస్ శవాన్ని షర్మిల, రఘువీరారెడ్డి, కేవీపీ, గిడుగు రుద్రరాజు మోస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్లో ఉన్న వారంతా వైఎస్సార్సీపీలోకి వచ్చేశారు. చంద్రబాబు రాజకీయ కుట్రలో భాగంగా షర్మిల సీఎం జగన్పై విమర్శలు చేస్తున్నారు. చంద్రబాబు ఉచ్చులో ఉన్నంత వరకు షర్మిలను ప్రతిపక్షంగానే భావిస్తామని పెద్దిరెడ్డి అన్నారు. చంద్రబాబు పచ్చి మోసకారి. రుణమాఫీ పేరుతో రైతులు డ్వాక్రా మహిళలను మోసం చేశారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేశారు. వైఎస్సార్ ఆసరా, చేయూత ద్వారా మహిళలను ఆదుకున్న ఘనత సీఎం జగన్దే. ఓటు హక్కు లేని వారికీ కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఎందుకు అని వెంకయ్య నాయుడు, చంద్రబాబు అంటున్నారు. మీ పిల్లలను ఏ మీడియంలో చదివించారో చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. కుల, మత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక సీఎం జగన్. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. టీడీపీ నేతలకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని మంత్రి పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు.

## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

- మధ్యాహ్నం 3.30 గంటలకు కేబినెట్ సమావేశం
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం
- అధికారులు అందుబాటులో ఉండాలని సీఎస్ ఆదేశాలు



హైదరాబాద్ ... నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరగనుంది. సచివాలయంలోని ఆరో ఫ్లోర్ కేబినెట్ మీటింగ్ హాల్లో సమావేశం కానున్నారు. కేబినెట్ భేటీ సమయంలో అందరు స్పెషల్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రభుత్వ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రముఖ ఆర్థిక వేత్త, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లువాలియా భేటీ అయ్యారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి కేంద్ర, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, గడిచిన పదేళ్లలో భారీగా పెరిగిన అప్పులు, వాటి ప్రభావం, కాంగ్రెస్ హయాంలో దేశంలో అనుసరించిన ఆర్థిక సంస్కరణలు, వివిధ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.

## ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పవన్ నిర్ణయిస్తారు

**నేడు జనసేనలో చేరనున్న మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి**



గుంటూరు: పవన్ కల్యాణ్ సమక్షంలో ఆదివారం జనసేనలో చేరుతున్నట్టు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ...పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. తనతో పాటు జనసేనలో చేరేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేయాలన్నది పవన్ నిర్ణయిస్తారని చెప్పారు. 2004లో వైఎస్ శిష్యుడిగా రాజకీయాల్లోకి వచ్చా. గత ఎన్నికల్లో వైకాపా తరపున మచిలీపట్నం ఎంపీగా పోటీ చేసి గెలిచా. బందరు పోర్టుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. కేంద్రం నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్ తీసుకొచ్చాం. పోలవరంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు గత ఐదేళ్లుగా అనుకున్నంతగా జరగలేదు. పోలవరం, స్టీల్ప్లాంట్పై పవన్తో చర్చించిన తర్వాత ఆయనతో కలిసి నడవాలని నిర్ణయించుకున్నా. ఒక పార్టీలో ఉన్నప్పుడు ఆ పార్టీకి అనుగుణంగా పనిచేస్తా అని వివరించారు.

**గ్రామ రెవెన్యూ సహాయకుల డి.ఏ పునరుద్ధరణపై**

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## : ఏపీ జేఏసీ అమరావతి

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామ రెవెన్యూ సహాయకులకు గతంలో ఇస్తున్న డి ఏ ను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఏపీజేఏసీ అమరావతి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వ ఉద్యోగులకు ఆరు మాసాలకు ఒకసారి డి ఎ మంజూరు కాగానే, గ్రామ రెవిన్యూ సహాయకులకు కూడా ప్రభుత్వం ప్రతి నెల కేవలం మూడు వందల రూపాయలు మాత్రమే డి ఏ రూపంలో 2017వరకు మంజూరు చేస్తూ ఉండేవారు. దశాబ్దాల క్రితం అయిదు రూపాయలతో మొదలు అయిన డి ఎ, 2017నాటికి మూడు వందలకు చేరింది. ఈ దశలో గత ప్రభుత్వ హయాంలో 2018లో గ్రామ రెవెన్యూ సహాయకులు జీతం 6500 నుండి 10,500 లకు పెంచుతూ, అప్పటివరకు డి ఎ రూపంలో ఇస్తున్న 300 ల విషయం సదరు జీతాలు పెంచిన జీఓలో పొందుపరచలేదు. కానీ జీతాలు పెంచక ముందు నుండే అంటే 2017లోనే అడహక్ డి ఎ 300 పెంచుతూ ఇచ్చిన ఉత్తర్వులు ఉన్నందున, 2018 లో జీతాలు కొరకు ఇచ్చిన జీవో లో ఆ విషయాన్ని పొందు పరచక పోయినప్పటికీ రాష్ట్రంలో వీఆర్ఏ లకు 2018- 2020వ సంవత్సరం వరకు డీఏ 300 లతో కలిపి వారందరికీ జీతాలు చెల్లించే వారు.

ట్రెజరీ శాఖ ద్వారా పై విషయాన్ని తెలుసుకున్న ప్రస్తుత ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా అనగా 2018 నుండి 2020 వరకు చెల్లించిన డి ఎ ను షుమారు 14 కోట్లు రికవరీ చేయడం జరిగింది.

గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పక్షాన అనేక సమావేశాల్లో సిఎస్ కి, మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి, ముఖ్యమంత్రి కార్యాలయం లోని ఉన్నతాధికారుల దృష్టికి అందరికీ అనేక సమయాల్లో వారి దృష్టికి తీసుకుని వెళ్లి రికవరీ ఆపేయాలని, తిరిగి నాటి నుంచి డి ఏ ను పునరుద్ధరణ చేయాలని ఏపీ జేఏసీ అమరావతి పక్షాన గత 2023 లో చేసిన 92 రోజుల ఉద్యమం లో కూడా ఈ అంశాన్ని ప్రధానంగా చర్చించింది.

గ్రామ రెవిన్యూ సహాయకులు రెవిన్యూ శాఖలో అట్టడుగు స్థాయిలో శక్తి వంచన లేకుండా పనిచేస్తూ చాలీ చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని, రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణముగా వారు నిలదొక్కుకోవడానికి వారికి ఇస్తున్న డి ఏ ను నిలుపుదల చేయడం దారుణమని అలాగే గతములో మంజూరు చేసిన డి ఎ ని కూడా రికవరీ చేయడము అనేది ఇంకా దారుణమని దీని వల్ల ఈ చిరుద్యోగులు వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఇటీవల గౌరవ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలతో 13/07/2023 తేదీన నిర్వహించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశములో సిఎస్ మరియు ఇతర ఉన్నతాధకారుల దృష్టికి గట్టిగా తీసుకెళ్ళడము వలన రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వి ఆర్ ఎ ల డి ఏ కు సంబంధించి సానుకూల ఉత్తర్వులు వస్తాయని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో గ్రామ రెవిన్యూ సహాయకులు (వి.ఆర్.ఏ) గా పనిచేస్తున్న 19359 మంది వి. ఆర్. ఏ లు ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతూ, 2018 వ సంవత్సరంలో గత ప్రభత్వంలో ఆపివేసిన వి.ఆర్.ఏ ల కరువు భత్యంను పునరుద్దరిస్తూ తేదీ 2.2.2024 నుండి అమలు లోకి తీసుకువస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఉత్తర్వులు జారీ చేసినందుకు ఏ.పి.జె.ఏ.సి.అమరావతి మరియు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు , విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి యస్. జవహర్ రెడ్డి, సిసియల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, అజయ్ జైన్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ కి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రహ్మయ్య, ఏపీ జేఏసీ అమరావతి సెక్రెటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణ మూర్తి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏపీ గవర్నర్ నజీర్ తలుపు తట్టిన కోడి కత్తి శ్రీను కేసు




విజయవాడ: ఐదున్నరేళ్ళుగా జైలులో మగ్గుతున్న కోడి కత్తి శ్రీనివాసరావును బెయిల్ మంజూరు కూడా చేయకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందని పలు రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు శుక్రవారం ఏపీ గవర్నర్ నజీర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కోడి కత్తి కేసు సంఘటనతో పాటు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని పూర్తి వివరాలను తెలియజేశారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ లపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాల సంఘటనలను కూడా వివరించారు. గవర్నర్ సావధానంగా అన్ని అంశాలను విన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు వర్ల రామయ్య, జనసేన పార్టీ నాయకులు పోతిన మహేష్, సిపిఐ పార్టీ నాయకులు బోడేపూడి శంకర్, మైనారిటీ నాయకులు షబ్లీ, అమరావతి బహుజన జెఏసి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య, సమతా సైనిక సురేంద్ర, పింకీ, మాలమహానాడు నాయకులు, శ్రీను తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు ఉన్నారు.

## 5 నుంచి చంద్రబాబు 'రా కదలిరా' సభలు

ఫిబ్రవరి 5, 6 తేదీల్లో రెండ్రోజుల పాటు మూడు సభలు హాజరు కానున్న చంద్రబాబు టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల నేపథ్యంలో రా కదలిరా సభలకు హాజరవుతూ, మేనిఫెస్టోలోని అంశాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రమిస్తున్నారు. ఈ నెల 5 నుంచి రెండ్రోజుల పాటు జరిగే రా కదలి రా సభలకు చంద్రబాబు హాజరు కానున్నారు. ఫిబ్రవరి 5, 6 తేదీల్లో మూడు చోట్ల రా కదలిరా సభలు నిర్వహించనున్నారు.

# ఆ ముగ్గురే టార్గెట్..!

- మూడు అసెంబ్లీ నియోజకవర్గాలపై జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- ప్రత్యేకంగా ముగ్గురు సీనియర్లకు బాధ్యతలు
- ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో మరోసారి సర్వే





అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి సంబంధించిన మూడు అసెంబ్లీ నియోజకవర్గాలపై జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుకనే మూడు నియోజకవర్గాలను ప్రత్యేకంగా ముగ్గురు సీనియర్లకు బాధ్యతలు అప్పగించి తాను ఓవరాల్ గా సమీక్షలు చేస్తున్నారు. వచ్చేఎన్నికల్లో చంద్రబాబునాయుడును కుప్పంలో, వియ్యంకుడు కమ్ బావమరిది నందమూరి బాలయ్యను హిందుపురంలో, మంగళగిరిలో నారా లోకేష్ ను ఓడించాలన్నది జగన్ పట్టుదలగా ఉంది. రెండు నియోజకవర్గాల్లో టీడీపీని ఓడించటం, ఒక నియోజకవర్గాన్ని నిలబెట్టుకోవటమే జగన్ టార్గెట్. కుప్పంలో చంద్రబాబును ఓడించటానికి జగన్ చాలా ప్లాన్లే వేస్తున్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. లోకల్ బాడీ ఎలక్షన్స్లో నియోజక వర్గం మొత్తాన్ని స్వీప్ చేయటంతో రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ఓడించవచ్చనే ధైర్యం జగన్ కు వచ్చింది. అందుకనే ఇక్కడ క్యాండిడేట్ గా భరత్ ను చాలాకాలం క్రితమే ప్రకటించి ఎంఎల్సీని కూడా చేశారు. రెగ్యులర్ గా నియోజకవర్గంలో తిరిగే బాధ్యత రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి అప్పగించారు. హిందువురంలో రెండు ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి నందమూరి బాలయ్య చేతిలో వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో నవీన్ నిశ్చల్, 19లో షేక్ మహ్మద్ ఇక్బాల్ పోటీచేశారు. ఇక్కడ సమస్య ఏమిటంటే నియోజకవర్గంలోని నేతల్లోని అనైక్యతే. నవీన్ అంటే చాలామందికి పడదు. అలాగే చాలామంది వ్యతిరేకించిన ఇక్బాల్ నే జగన్ అభ్యర్థిని చేశారు. దాంతో చాలామంది పార్టీ గెలుపుకు పనిచేయకపోవటంతో బాలయ్య గెలుస్తున్నారు. నేతలందరినీ ఏకతాటిపైకి తెచ్చి బాలయ్యను ఓడించే బాధ్యతను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డిపైన పెట్టారు. ఏడాదిన్నరగా పెద్దిరెడ్డి హిందువురంపైనే ప్రత్యేక దృష్టిపెట్టారు. లోకల్ నేత, కురబ సామాజికవర్గానికి చెందిన దీపికను పెద్దిరెడ్డే అభ్యర్థిగా ఎంపికచేశారు. అలాగే బోయ సామాజికవర్గానికి చెందిన శాంతమ్మను ఎంపీగా ఎంపికచేశారు. నియోజకవర్గంలో బోయ, కురబ సామాజికవర్గం ఓట్లు చాలాఎక్కువ. అందుకనే పెద్దిరెడ్డి వ్యూహాత్మకంగా పై రెండు సామాజికవర్గాలకే టికెట్లు వచ్చేట్లు చేశారు. దీపిక భర్త రెడ్డి సామాజికవర్గం నేత. ఇక మంగళగిరిలో మూడోసారి వైసీపీని తిరిగి గెలిపించే బాధ్యత రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డికి అప్పగించారు. అభ్యర్థిగా చేనేత సామాజికవర్గానికి చెందిన గంజి చిరంజీవిని ప్రకటించారు.

ఈ నియో జకవర్గంలో బీసీలు ప్రత్యేకించి చేనేతలు చాలా ఎక్కువున్నారు. రెండోసారి లోకేష్ ను ఓడించాల్సిందే అని విజయసాయికి జగన్ స్పష్టంగా చెప్పారు. అందుకనే ఎంపీ ప్రత్యేకంగా మంగళగిరిలో క్యాంపేస్తున్నారు. మరి ముగ్గురు నేతల్లో ఎవరు సక్సెస్ అవుతారో చూడాలి. ఆ వైసీపీ నేతలకు సూపర్ ఛాన్స్ : రాబోయే ఎన్నికలపై ఫుల్ వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఫుల్ ఫోకస్ పెట్టారు. తన గెలువు వేట కొనసాగిస్తున్నారు. ఈ మేరకు సర్వేలు చేయించి వాటి ఆధారంగా అభ్యర్థులను కన్ఫర్మ్ చేస్తున్నారు.నియోజకవర్గాల వారీగా పలు సామాజిక సమీకరణలను ఆయన లెక్కల్లోకి తీసుకుని ఇన్చార్జ్లను నియమిస్తున్నారు. పలు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో సిట్టింగ్లను మార్చి కొత్తవారికి ఛాన్స్ కల్పించారు. కొంతమంది ఎమ్మెల్యేలను ఎంపీలుగా, ఇంకొంతమంది ఎంపీలను ఎమ్మెల్యేలుగా పోటీలకు దించుతున్నారు. ఇప్పటి దాకా మొత్తం నాలుగు జాబితాలో రిలీజ్ చేసిన వైసీపీ 58 అసెంబ్లీ స్థానాలు, 10 పార్లమెంట్ నియోజక వర్గాల్లో కొత్తవారిని నిమమించింది. పలు నియోజకవర్గాల్లో పార్టీ చేసిన మార్పులపై స్థానిక నేతల నుంచి వ్యతిరేకత వస్తోంది. కొత్త ఇన్చార్జ్లకు క్యాడర్ సహకరించని పరిస్థితి ఉంది. అందువల్ల ఈ మార్పులు, చేర్పులు చేసిన నియోజకవర్గాల విషయంలో పార్టీ హైకమాండ్ పునరాలోచన చేస్తున్నట్టు సమాచారం.

## రాజధాని రైతులకు ప్లాట్లు..

**ఈ-లాటరీకి సీఆర్డీఏ ప్రకటన**

**ప్రత్యామ్నాయ ప్లాట్లను ఇచ్చేందుకు నిర్ణయం**

అమరావతి: రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లను ఈ-లాటరీ ద్వారా కేటాయించాలని సీఆర్డీఏ నిర్ణయించింది. దీని కోసం ఇప్పటి వరకు రెండు సార్లు ప్రకటన జారీ చేసినా రైతుల నుంచి ఎలాంటి స్పందన లేదు. దీంతో మూడో విడత ఈ-లాటరీ నిర్వహించేందుకు ప్రకటన జారీ చేసింది. గ్రామాల వారీగా నివాస, వాణిజ్య స్థలాలు కేటాయించేందుకు ప్రకటనలు ఇస్తోన్న సీఆర్డీఏ వైఖరికి నిరసనగా రైతులు గైర్హాజరవుతున్నారు. దీంతో మరో అవకాశం కల్పిస్తున్నట్టు సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలోని ఐనవోలు, నేలపాడు, శాఖమూరు, తుళ్లూరు, అనంతవరం గ్రామాలకు ఫిబ్రవరి 5న, కురగల్లు, నెక్కల్లు, నిడమర్రు, గ్రామాలకు ఫిబ్రవరి 6న, వెలగపూడి, ఉద్దండరాయునిపాలెం, మందడం, కొండమరాజపాలెం గ్రామాలకు ఫిబ్రవరి 7న, నవులూరు, లింగాయపాలెం, వెంకటపాలెం, రాయవూడి గ్రామాల రైతులకు ఫిబ్రవరి 8న ఈ-లాటరీ ప్రక్రియ నిర్వహిస్తామని సీఆర్డీఏ తెలియజేసింది. మరోవైపు రైతులు ఆందోళన చెందుతున్నట్టుగా మాస్టర్ ప్లాన్లో ఎలాంటి మార్పులూ చేయలేదని.. 16 గ్రామాల రైతులకు లేఆవుట్ ప్లాన్లు అందుబాటులో ఉంచుతున్నట్టు ప్రకటనలో తెలిపింది

## ఇక టీఎస్ కాదు.. టీజీ

**తెలంగాణలో వాహనాల నంబర్ ప్లేట్లు మార్పు**

హైదరాబాద్: వాహనాల నంబర్ ప్లేట్లు మార్చే ఆలోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇప్పటి వరకు అన్ని నంబర్ ప్లేట్లకు ముందు టీఎస్ ఉండగా దాన్ని టీజీగా మార్చనునట్లు తెలిసింది. రేపటి కేబినెట్ భేటీలో టీఎస్కు బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గం ఆమోదం తెలపనున్నట్లు తెలుస్తోంది. కాగా, రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సీఎం రేవంతడ్డి అధ్యక్షతన ఆదివారం సచివాలయంలో జరగనుంది. కేబినెట్ భేటీలో ప్రధానంగా రెండు గ్యారంటీల అమలుకు సంబంధించి చర్చించనున్నట్లు సమాచారం.

రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి కూలంకషంగా చర్చించి, అమలు చేసే తేదీని కూడా నిర్ణయించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. అయితే ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ రెండింటితో పాటు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వ్యయం ఎంత అవుతుంది.? ఎంతమందికి లబ్ధి చేకూరుతుందన్న అంశాలపై నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా 4వ తేదీన జరిగే సమావేశంలో ఏ రెండింటిని అమలు చేయాలనే దానిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అలాగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఎప్పటి నుంచి, ఎప్పటివరకు నిర్వహించాలో కూడా నిర్ణయిస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఈ మేరకు కేబినెట్ భేటీలో ఆమోదం తీసుకునే అవకాశాలున్నాయి. ఈనెల 8న బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై ఆరు రోజులు జరిగే అవకాశం ఉందని, 9న బడ్జెట్ ప్రవేశపెట్టవచ్చని తెలుస్తోంది.



# రాజకీయ కురువృద్ధుడికి భారత రత్న

**సంఘ్ కార్యకర్తగా అఖండ భారతావనిపై మమకారం**

**విభజిత పాక్ నుంచి వచ్చి భారత్‌లో స్థిర నివాసం**

**ఎల్‌కె అద్వానీకి అత్యున్నత పురస్కారం**

**కేంద్ర ప్రకటనపై సర్వత్రా హర్షాతిరేకం**

**ఎల్.కె. అద్వానీ భారతీయ జనతా పార్టీ భీష్ముడు, రాజకీయ కురువృద్ధుడు, పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ ఉప ప్రధాని, ఇలా చెప్పుకుంటే పోతే అద్వానీపై ఒక పెద్ద జాబితానే తయారవుతుంది. సుదీర్ఘ ప్రస్థానంలో అద్వాణీ దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేశారు. కరడు గట్టిన దేశ భక్తుడిగా, హిందుత్వవాదిగా ప్రజా జీవితాన్ని ప్రారంభించిన అద్వానీ, తన సహచరుడైన మహానేత వాజ్‌పేయీ అడుగుజాడల్లో సిసలైన ప్రజాసేవకుడిగా ఎదిగారు. కాంగ్రెస్ ప్రభంజనంలోనూ కమలదళానికి ఊపిరులు ఊది, సిసలైన సారథిగా కార్యకర్తలు, ప్రజల హృదయాల్లో స్థిరపడిపోయారు. అందుకే ఆయన ఎప్పటికీ భారతరత్నమే.**



ఎల్‌కే అద్వాణీగా సుపరిచితులైన అద్వాణీ అసలు పేరు లాల్ కృష్ణ అద్వాణీ. సింధీ హిందూ కుటుంబానికి చెందిన కెడీ అద్వాణీ, గ్యానీదేవి దంపతులకు 1927 నవంబరు 8న నాటి అఖండ భారత్, నేటి పాకిస్థాన్‌లోని కరాచీలో జన్మించారు. కరాచీలోని సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్లో పాఠశాల విద్యను అభ్యసించిన అద్వాణీ, నేటి పాకిస్థాన్‌లోని హైదరాబాద్ లో డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించారు.

ముంబయిలోని గవర్నర్ లా కాలేజీలోనూ చదువుకున్నారు. చిన్నప్పుడే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)లో చేరిన అద్వాణీ, 1947లో కరాచీ విభాగానికి కార్యదర్శిగా పనిచేశారు. సంఘ్ కార్యకర్తగా భారతదేశంపై మమకారంతో ఆయన కుటుంబంతో సహా 1947 సెప్టెంబరు 12న భారత్‌కు వచ్చి స్థిరపడ్డారు.

## ఆర్ఎస్ఎస్ పత్రికలో జర్నలిస్టుగా

1965 ఫిబ్రవరి 25న అద్వాణీ, కమలను వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. సంఘ్ సభ్యుడిగా దేశ విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి వలస వచ్చినవారికి సేవ చేయడం కోసం ఎక్కువకాలంరాజస్థాన్‌లో అద్వాణీ గడిపేశారు. అనంతరం శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జన్ సంఘ్‌లో చేరారు. 1957లో వాజ్‌పేయి సహా జన్‌సంఘ్ ఎంపీలకు సహాయకారిగా ఉండేందుకు ఆర్ఎస్ఎస్, దిల్లీకి రమ్మని పిలవడం వల్ల అద్వాణీ హస్తినలో అడుగు పెట్టారు. 1960లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో నడి చిన ఆర్గనైజర్ పత్రికలో జర్నలిస్టుగా చేరిన అద్వాణీ, నేత్ర అనే కలం పేరుతో సినిమా వ్యాసాలను కూడా రాసేవారు.

## గాంధీనగర్ నుంచి ఏడుసార్లు లోక్సభకు

భారతీయ జన సంఘ్‌లో చేరినప్పటికీ, క్రియాశీల రాజకీయాల్లో చేరేందుకు అద్వాణీకి కొంత సమయం పట్టింది. వాజ్‌పేయీ సహకారంతో 1966లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికలలో జన సంఘ్ తరపున ఎన్నికైన అద్వాణీ, మరుసటి సంవత్సరమే దిల్లీ మెట్రోపాలి టన్ కౌన్సిల్ అధ్యక్షుడయ్యారు. 1970-72 మధ్య భారతీయ జనసంఘ్ దిల్లీ విభాగం అధ్యక్షుడిగా ఎన్నికైన అద్వాణీ, 1970లో రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి దేశ ప్రజాస్వామ్య సౌధం పార్లమెంటులో అడుగు పెట్టారు. 1973 నుంచి 76 వరకు జన్‌సంఘ్ అధ్యక్షుడిగా పనిచేసిన అద్వాణీ, 1974 నుంచి 76 వరకు రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 4 సార్లు రాజ్యసభకు ప్రాతినిథ్యం వహించిన అద్వాణీ, గుజరాత్‌లోని గాంధీనగర్ స్థానం వరసగా ఏడు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.

## కేంద్ర మంత్రిగా తొలిసారి బాధ్యతలు

1975 జనవరి 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి RSSపై నిషేధం విధించారు. అదే సమయంలో వాజ్ పేయీ తో కలిసి బెంగళూరులో ఉన్న అద్వాణీ అరెస్టయ్యారు. 1976 జనవరి18న ఎన్నికల ప్రకటన వెలువడడం వల్ల జైలు నుంచి విడుదలైన అద్వాణీ, జయప్రకాశ్ నారాయణ స్థాపించిన జనతా పార్టీలో 1977 నుంచి 80 వరకు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, అద్వాణీ సమాచార, ప్రసార శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1977 నుంచి 79 వరకు ఆ పదవిలో పనిచేశారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణా మాలతో జనతా పార్టీ ప్రభుత్వం కుప్పకూలింది.

1980లో దిల్లీలోని ఫిరోజ్ షా కోట్ల మైదానంలో సమావేశమైన 3 వేల 500 మంది నేతలు 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ పేరుతో నూతన పార్టీని ఏర్పాటు చేశారు. అలా వాజ్‌పేయీ, అద్వాణీ, భైరాన్ సింగ్ షెకావత్, మురళీ మనోహర్ జోషి వంటి నేతల చొరవతో భారతీయ జనతా పార్టీ దిల్లీలో పురుడు పోసుకుంది.

## రథయాత్రతో కీలక మలుపు

అయోధ్యలో రామమందిర నిర్మాణం పేరుతో అద్వాణీ చేపట్టిన రథయాత్ర భారతదేశ రాజకీయాలనే మలుపు తిప్పాయి. అద్వాణీని కమలదళ రథసారథిని చేసింది రథయాత్రే. పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినమైన 1990 సెప్టెంబర్ 25న సోమనాథ్ ఆలయం నుంచి అయోధ్య వరకు తలపెట్టిన అద్వాణీ రథయాత్రకు అనూహ్య మద్దతు లభించింది. అయితే నాటి బిహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, అద్వానీ రథయాత్రకు పగ్గాలు వేయడం వల్ల ఆగిపోయింది. అప్పటికే అద్వానీకి విశేష ప్రజాదరణ లభించింది. 1992 డిసెంబర్ 6న అయోధ్యలో జరిగిన కరసేవ ఘటన తర్వాత అద్వానీని అరెస్ట్ చేశారు. కొన్నేళ్ల క్రితం వరకు అద్వానీ దేశ రాజకీయాల్లో కీలకంగా వ్యవహించారు. అద్వానీ మొట్టమొదటి సారిగా 1986లో అటల్ బిహారీ వాజపేయి నుంచి పార్టీ పగ్గాలు స్వీకరించి 1991 వరకు, రెండోసారి 1993 నుంచి 1998 వరకు పార్టీ అధిపతిగా పనిచేశారు. 1998లో జరిగిన ఎన్నికల తర్వాత బీజేపీ మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అద్వాణీ కేంద్ర హోంమంత్రిగా పనిచేశారు. ఏడాదికే ఎన్డీఏ సర్కార్ కుప్పకూలింది. 1999లో మళ్లీ ఎన్నికలు జరగ్గా బీజేపీ వాజ్‌పేయీ నేతృత్వంలో మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2004 వరకూ బీజేపీ పాలన సాగగా అద్వాణీ కేంద్ర హోంమంత్రిగా, దేశ ఉపప్రధానిగా పనిచేశారు. ఇదే సమయంలో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రిగా, కేంద్ర సిబ్బంది శిక్షణా మంత్రిత్వ శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలను కూడా అద్వాణీ నిర్వహించారు చివరగా 2004 నుంచి 2005 వరకు పార్టీని నడిపించి ఆ తర్వాత రాజ్‌నాథ్‌సింగ్‌కు తన స్థానాన్ని అప్పగించాడు. తన అధ్యక్ష పదవీ కాలంలో పార్టీకి మెరుగైనస్థితిలోకి తీసుకొని వచ్చి భారతీయ జనతా పార్టీ 'ఉక్కుమనిషి'గా పేరుగాంచాడు.

**- ఎంవిఎస్ సత్య, హైదరాబాద్**













## అద్వానీ పయనం ఇలా...

**దేశ విభజన తర్వాత 1947 సెప్టెంబర్ 12న భారత్‌కు అద్వానీ వలస వచ్చారు.**
**1957లో ఆర్ఎస్ఎస్ పిలుపుతో ఢిల్లీకి అద్వానీ.**
**1960లో ఆర్గనైజర్ పత్రికలో జర్నలిస్ట్‌గా విధుల్లో చేరారు.**
**1967లో ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక.**
**1970లో తొలిసారిగా రాజ్యసభకు ఎన్నిక.**
**1973-76లో జన్‌సంఘ్ అధ్యక్షుడిగా అద్వానీ ఎన్నికయ్యారు.**
**1977లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం**
**1977 మురార్జీ దేశాయ్ ప్రభుత్వంలో సమాచార ప్రసార శాఖామంత్రిగా నియామకం**
**1980 రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.**
**1990 సోమనాథ్ నుంచి అయోధ్య వరకు రథయాత్ర నిర్వహించారు**
**1998 వాజపేయ్ మంత్రివర్గంలో హెూంమంత్రిగా వ్యవహరించారు**
**2002 ఉప ప్రధానమంత్రిగా నియామకం.**
**2004 లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు**
**2005 జిన్నాకు అనుకూలంగా వ్యాఖ్యలు చేసినందుకు పార్టీ అధ్యక్ష బాధ్యతలు వదలిపెట్టాల్సి వచ్చింది**
**2007 ప్రధాన మంత్రి అభ్యర్థిగా పార్టీ నిర్ణయించింది**
**2008 "మై కంట్రీ, మై లైఫ్" పేరుతో స్వీయచరిత్రను విడుదల చేశాడు.**

## క్రియాశీల రాజకీయాలకు దూరం



2004 ఎన్నికల్లో బీజేపీ ఓటమి పాలుకాగా అద్వాణీ ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు. ఇదే క్రమంలో వాజ్‌పేయీ రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకోగా బీజేపీ అధినేతగా అద్వాణీ ముందుండి పార్టీని నడిపించారు. 2009 ఎన్నికల్లో బీజేపీ ప్రధాని అభ్యర్థిగా అద్వాణీ నిలబడినా పార్టీ పరాజయం చవిచూసింది. తర్వాత జరిగిన పరిణామాల్లో నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన బీజేపీ 2014 ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 2014 ఎన్నికల్లో గాంధీనగర్ నుంచి గెలిచిన అద్వాణీ బీజేపీ పార్లమెంటరీ బోర్డులో నిర్ణయాత్మక పాత్రను పోషించారు. ఆ తర్వాత 75 ఏళ్లుపైబడిన వారిని ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంచాలని నిర్ణయించడం వల్ల అద్వాణీకి బీజేపీ విశ్రాంతినిచ్చింది. 2019 పార్లమెంటు ఎన్నికలకు గాంధీనగర్ నుంచి అద్వాణీకి బదులుగా అమిత్ షా పోటీ చేయడం వల్ల అగ్రనేత క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరమయ్యారు.

## అద్వానీ చేసిన యాత్రలివి




**అయోధ్య చేరకుండానే యాత్ర! :** రోజుకు దాదాపు 300 కిలోమీటర్ల మేర అద్వాణీ రథయాత్ర దేశంలోని వివిధ గ్రామాల మీదుగా సాగింది. ఈ క్రమంలో హిందూ, ముస్లింల మధ్య ఉత్తర భారత ంలో గొడవలు జరగడం వల్ల అద్వాణీపై నాటి వీపీ సింగ్ ప్రభుత్వం విమర్శలు గుప్పించింది. అక్టోబరు 23న బిహార్‌లోని సమిష్టిపుర్‌లో అద్వాణీని నాటి బిహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అరెస్ట్ చేయించారు. ఫలితంగా అయోధ్య చేరకుండానే యాత్ర నిలిచిపోయింది. ఉత్తర్ ప్రదేశ్‌లో 15 వేల మంది బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. తదనంతర పరిణామాల్లో బాబ్రీ మసీదు ఘటన జరగడం వల్ల అద్వాణీని కూడా అరెస్ట్‌చేశారు. కానీ అద్వాణీ రామ రథ యాత్రకు ప్రజలు నీరాజనం పట్టారు. ఆయనకు దేశంలో విశేష ప్రజాదరణ దక్కింది. ఫలితంగా 1989లో 86గా ఉన్న బీజేపీ ఎంపీల సంఖ్య రథయాత్ర తర్వాత 1991లో జరిగిన ఎన్నికల్లో 120కి పెరిగింది.


**4 అంచెల్లో జనాదేశ్ యాత్ర :** 80వ రాజ్యాంగ సవరణ బిల్లు, ప్రజాప్రాతినిధ్య చట్ట సవరణ బిల్లులను వ్యతిరేకిస్తూ 1993 సెప్టెంబరు 11న అద్వాణీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ జనాదేశ్ యాత్రను దేశ వ్యాప్తంగా నిర్వహించింది. 4 అంచెల్లో జనాదేశ్ యాత్రను నిర్వహించారు. మైసూర్ నుంచి అద్వాణీ, జమ్మ నుంచి భైరాన్ సింగ్ షెకావత్, పోర్ బందర్ నుంచి మురళీ మనోహర్ జోషి, కోల్‌కతా నుంచి కల్యాణ్ సింగ్ ఈ యాత్రను నిర్వహించారు. 14 రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాల మీదుగా 1993 సెప్టెంబరు 25న భోపాల్ చేరుకున్న నాలుగు యాత్రలు భారీ ప్రదర్శనగా ముగిశాయి. ఆ రెండు బిల్లులకు పార్లమెంటులో ఆమోదం లభించకపోవడం వల్ల జనాదేశ్ యాత్ర లక్ష్యం నెరవేరింది.

**భారతీయ జనతా పార్టీ స్వర్ణ జయంతి రథ యాత్ర:** స్వాతంత్ర్యం సమ-ంపార్జించి 50ఏళ్లు అయిన సందర్భంగా భరతమాత స్వేచ్ఛ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులు, స్వాతంత్ర్య సమరయోధులకు నీరాజనం పట్టేందుకు 1997మే 18న భారతీయ జనతా పార్టీ స్వర్ణ జయంతి రథ యాత్రను నిర్వహించింది. స్వతంత్ర్య సంగ్రామంలో కీలక ఘటనలు, ఉద్యమాలు జరిగిన చారిత్రక ప్రదేశాలమీదుగా ఈ యాత్ర సాగింది. 1997 మే 15 నుంచి 1997 జులై 15 వరకూ 4 దశల్లో 59 రోజులు స్వర్ణ జయంతి రథ యాత్ర నిర్వహించారు. 21రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా 15 వేల కిలో మీటర్ల మేర స్వర్ణ జయంతి రథయాత్రను అద్వాణీ నేతృత్వంలో బీజేపీ నాయకులు నిర్వహించారు.

**భారత్ ఉదయ్ యాత్ర:** 1997 నుంచి 2004 వరకూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, 2004 సార్వత్రిక ఎన్నికలకు ముందు మార్చి, ఏప్రిల్ నెలల్లో భారత్ వెలిగిపోతోందనే అర్థం వచ్చే "భారత్ ఉదయ్ యాత్ర"ను నిర్వహించింది. ఐదు నెలల ముందే ప్రజాతీర్పు కోరుతూ 2004 మార్చి10న తమిళనాడులోని కన్యాకుమారిలో చేపట్టిన భారత్ ఉదయ్ యాత్ర మార్చి 25 నాటికి పంజాబ్‌లోని అమృత్‌సర్ చేరుకుంది. ఐదు రోజుల విరామం తర్వాత రాజ్‌కోట్ నుంచి తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 14 నాటికి పూరీకి చేరుకుంది. అయితే ఆ ఎన్నికల్లో ఎన్‌డిఏ సర్కార్ ఓటమి పాలుకాగా కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి విజయం సాధించింది.

**భారత్ సురక్షా యాత్ర :** తీవ్రవాదుల నియంత్రించడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏ సర్కార్ విఫలమైందని ఆరోపిస్తూ 2006 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ భారత్ సురక్షా యాత్రను చేపట్టింది. ఈ సురక్షా యాత్రను రెండు దశలుగా నిర్వహించారు. లాల్ కృష్ణ అద్వాణీ గుజరాత్‌లోని ద్వారక నుంచి దిల్లీకి, నాటి బీజేపీ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ ఒడిశాలోని పూరీ నుంచి దిల్లీకి యాత్రను నిర్వహించారు .6వేల కిలోమీటర్ల మేర అద్వాణీ యాత్రను నిర్వహించగా రాజ్‌నాథ్ 5 వేల 500 కిలోమీటర్లు నిర్వహించారు. మొత్తం 17 రాష్ట్రాల మీదుగా 11 వేల 500 కిలోమీటర్ల మేర భారత్ సురక్షా యాత్ర జరిగింది.

**జన్ చేతన యాత్ర :** విదేశాల్లో ఉన్న నల్లధనం వెనక్కి తేవాలని, దేశంలో సుపరిపాలన రావాలనే నినాదంతో 2011 అక్టోబరు 11న బిహార్‌లోని శరణ్ జిల్లాలోని సితాబ్ దయారా గ్రామం నుంచి బీజేపీ అగ్రనేత అద్వాణీ జన్ చేతన యాత్రను నిర్వహించారు. 7600 కిలోమీటర్లు సాగిన ఈ అవినీతి వ్యతిరేక యాత్ర నవంబరు 20న దిల్లీలో ముగిసింది. ఈ యాత్రలో భాగంగా అప్పటి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అద్వాణీ, యూపీ, ఉత్తరాఖండ్, పంజాబ్, గోవా, గుజరాత్‌లలో 14 రోజులు పాటు గడిపారు.



## జైస్వాల్ డబుల్ సెంచరీపై అతి ప్రచారం వద్దు: గంభీర్

విశాఖ టెస్టులో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (209) ఇంగ్లండ్ పై అద్భుత డబుల్ సెంచరీ సాధించడం పట్ల మాజీ ఆటగాడు గౌతమ్ గంభీర్ స్పందించాడు. జైస్వాల్ కెరీర్ లో తొలి డబుల్ సెంచరీ సాధించడం పట్ల గంభీర్ అభినందించాడు. అయితే, జైస్వాల్ ఇంకా కుర్రవాడేనని, అతడి డబుల్ సెంచరీకి మితిమీరిన ప్రచారం కల్పించవద్దని హితవు పలికాడు. అతడిని ఆకాశానికి ఎత్తివేస్తే, అది అతడి ఆటతీరుపై ప్రభావం చూపుతుందని, అంచనాలు పెరిగి తీవ్ర ఒత్తిడితో ఆట గాడితప్పుతుందని అభిప్రాయపడ్డాడు. ప్రతి ఒక్కరికీ నేను చెప్పేది ఏంటంటే... జైస్వాల్ ను మరీ ఎక్కువగా పొగడవద్దు... అతడి సహజసిద్ధమైన ఆట ఆడనివ్వండి అని పిలుపునిచ్చాడు.

భారత క్రికెట్ రంగంలో మనకు ఓ లక్షణం ఉంది. ఎవరైనా ఆటగాడు బాగా ఆడితే అతడికి అతిగా ప్రచారం కల్పిస్తాం. ముఖ్యంగా మీడియా గురించి చెప్పాలి. ఆటగాళ్లకు బిరుదులు తగిలించి, హీరోలను చేసేస్తుంది. గతంలో ఇలాంటివి చూశాం. ఆటగాడిపై ఒత్తిడి నెలకొంటే అతడి సహజసిద్ధమైన ఆట ఆడలేడు. మనం సంయమనంతో వ్యవహరించి, జైస్వాల్ ను ఎదగనిద్దాం, అతడి ఆటను ఆస్వాదిద్దాం అంటూ గంభీర్ సూచించాడు.

# రఫ్ఫాడించిన బుమ్రా

## ఇంగ్లాండ్ 253 ఆలౌట్ - 171 రన్స్ లీడ్‌లో భారత్



భారత్ ప్రస్తుతం 171 పరుగుల లీడ్లో కొనసాగుతోంది.

అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 55.5 ఓవర్లలో 253 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ క్రాలీ (76 పరుగులు), కెప్టెన్ బెన్స్టోక్స్ (47 పరుగులు) ఇద్దరే రాణించారు. ఇక టీమ్ఇండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్ల ప్రదర్శనతో అదరహో అనిపించాడు. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ 3, అక్షర్ పటేల్ 1 వికెట్ దక్కించుకున్నారు.

రెండో రోజు లంచ్కు ముందు ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ తొలి నుంచే ధాటిగా పరుగులు చేసింది. బజ్బాల్ వ్యూహాన్ని అమలు చేస్తూ ఇంగ్లాండ్ బ్యాటర్లు చకచకా పరుగులు సాధించారు. ఈ క్రమంలో 59 పరుగుల వద్ద బెన్ డకెట్ (21)ను కుల్దీప్ ఔట్ చేసి టీమ్ఇండియాకు బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత కూడా ఇంగ్లాండ్ జోరు కొనసాగించింది. మరో ఓపెనర్ జాక్ క్రాలీ (76) హాఫ్ సెంచరీతో స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. ఇక అక్షర్ క్రాలీని బోల్తా కొట్టించి పెవిలియన్ చేర్చాడు.

ఆ తర్వాత వికెట్ల పతనం మొదలైంది. బుమ్రా వరుసగా వికెట్లు సాధిస్తూ గేమ్ను భారత్వైపు మలిచాడు. 27.5 వద్ద ఒలీ పోప్ (23)ను క్లీన్ బౌల్డ్ చేసిన విధానమైతే రెండో రోజుకు హైలైట్గా నిలిచింది. బుమ్రా సంధించిన యార్కర్ను ఎదుర్కోలేక పోప్ క్లీన్ బౌల్డయ్యాడు. బంతి వేగానికి లెగ్ సైడ్ స్టంప్ ఒక మీటర్ అవల పడింది. ఇక కెప్టెన్ బెన్ స్టోక్స్ మళ్లీ గేరు మార్చాడు. వేగంగా పరుగులు చేశాడు. కానీ, స్టోక్స్ను కూడా బుమ్రా అద్భుత బంతితో బౌల్డ్ చేశాడు. ఆఖర్లో హర్ట్లీ (21), అండర్సన్ (5)ను ఔట్ చేసి ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్కు ఫుల్ స్టాప్ పెట్టాడు. ఈ మ్యాచ్లో బుమ్రా ఏకంగా 6 వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టాడు. దీంతో టెస్టు కెరీర్లో ఓ ఘనత సాధించాడు. బుమ్రా టెస్టుల్లో 150 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. 34 మ్యాచ్లో బుమ్రా ఈ ఘనత సాధించాడు. 49.2 వద్ద స్టోక్స్ను క్లీన్బౌల్డ్ చేయడంతో బుమ్రా ఈ ఫీట్ అందుకున్నాడు.

విశాఖపట్టణం టెస్టులో ఇంగ్లాండ్ ఫస్ట్ ఇన్నింగ్ ముగిసింది. తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లాండ్ 253 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. రెండో రోజు ఆట ముగిసేసమయానికి భారత్ 171 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

భారత్- ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్లో టీమ్ఇండియా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. రెండో రోజు ఆఖరి సెషన్లో ఆట ప్రారంభించిన భారత్ స్కోర్ వేగం పెంచింది. జైశ్వాల్ (15), రోహిత్ శర్మ (13) క్రీజులో ఉన్నారు. రెండో రోజు ఆట ముగిసేసమయానికి భారత్ 5 ఓవర్లకు 28–0 తో నిలిచింది. దీంతో

## లోయర్ ఆర్డర్ ఆటగాళ్ల మెరుపు ఇన్నింగ్స్.

# ఎంఐ ఖేల్ ఖతం



సౌతాఫ్రికా టీ20 లీగ్-2-24లో ఎంఐ కేప్టౌన్ ప్రయాణం ముగిసింది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండా టోర్నీ నుంచి నిష్క్రమించింది. ప్రిటోరియా క్యాపిటల్స్తో శనివారం నాటి మ్యాచ్లో ఓడిపోయి ఈ పరాభవాన్ని మూటగట్టుకుంది. కేప్టౌన్ వేదికగా న్యూలాండ్స్లో క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో టాస్ గెలిచిన ఎంఐ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు వాన్ డర్ డసెన్(46 బంతుల్లో 60), రెకెల్టన్(35) శుభారంభం అందించగా.. మిడిలార్డర్ మాత్రం పూర్తిగా విఫలమైంది.వన్డౌన్ బ్యాటర్ లివింగ్స్టోన్(6), సామ్ కరన్(3), డెవాల్డ్ బ్రెవిస్(9) సింగిల్ డిజిట్ స్కోర్లకే చేతులెత్తేయగా.. కీరన్ పొలార్డ్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మొత్తం 16 బంతులు ఎదుర్కొన్న ఈ కరేబియన్ ఆల్రౌండర్ 33 పరుగులు సాధించాడు. మిగతవాళ్లలో ఎవరూ కూడా చెప్పుకోదగ్గ స్కోరు చేయలేదు. దంచికొట్టిన లోయర్ ఆర్డర్ ప్లేయర్లుఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లలో ఎంఐ కేప్టౌన్ 9 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. ప్రిటోరియా క్యాపిటల్స్ బౌలర్లలో కెప్టెన్ వేన్ పార్నెల్ అత్యధికంగా నాలుగు వికెట్లు తీయగా.. ఆదిల్ రషీద్ రెండు, ఈథన్ బాష్ రెండు, అకెర్మాన్ ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన 19.4 ఓవర్లలోనే టార్గెట్ను పూర్తి చేసింది. టాపార్డర్ విఫలం కాగా.. లోయర్ ఆర్డర్లో ఆటగాళ్లు దంచికొట్టడంతో ప్రిటోరియాకు ఈ విజయం సాధ్యమైంది.

ఆరోస్థానంలో బ్యాటింగ్ చేసిన తునిస్ డి బ్రూయిన్ 33 బంతుల్లో 42 పరుగులతో చెలరేగగా.. ఆ తర్వాతి స్థానంలో వచ్చిన సెనూరన్ ముత్తుస్వామి 18 బంతుల్లోనే 38 పరుగులతో అజేయంగా నిలిచాడు. కెప్టెన్ పార్నెల్ కూడా మెరుపు ఇన్నింగ్స్(6 బంతుల్లో 12) ఆడాడు.

**కేప్టౌన్ రాతమారలేదు**

దీంతో నాలుగు వికెట్ల తేడాతో ఎంఐ కేప్టౌన్పై గెలిచిన ప్రిటోరియా క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. పొలార్డ్ బృందం మాత్రం గతేడాది తరహాలోనే నిరాశగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక ఇప్పటికే డిఫెండింగ్ చాంపియన్ ఈస్టర్న్కేప్, పర్ల్ రాయల్స్, డర్బన్ సూపర్జెయింట్స్ ప్లే ఆఫ్స్లో అడుగుపెట్టాయి. క్యాపిటల్స్తో పాటు సూపర్ కింగ్స్ కూడా నాలుగో స్థానం కోసం పోటీపడుతోంది.

## భారత్ - పాక్ మ్యాచ్ : 60ఏళ్ల తర్వాత చరిత్రాత్మక పోరుకు వేళాయె



భారత్ – పాక్ మ్యాచ్ ఎప్పుడు జరిగినా, ఎక్కడ జరిగినా అభిమానులకు ఎంతో ఆసక్తి ఉంటుంది. క్రికెటే కాదు ఇరు జట్ల మధ్య ఆట ఏదైనా సరే ఉద్వేగం, ఆ ఉత్సాహం దాదావు ఒకేలా ఉంటుంది. అలాంటిది పాకిస్థాన్ గడ్డపై సుదీర్ఘ విరామం తర్వాత భారత్ ఆడుతుంటే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కచ్చితంగా మజాను ఇస్తుంది. అయితే ఇప్పుడు డేవిస్ కప్ టెన్నిస్ టోర్నీ కోసం చాలా ఏళ్లు తర్వాత పాకిస్థాన్తో సమరానికి సై అంటోంది భారత్.

వివరాళ్లోకి వెళితే. పాకిస్థాన్లో భారత్ టెన్నిస్ జట్టు అడుగుపెట్టి దాదావు 60 ఏళ్లైంది! ఎందుకంటే రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతల కారణంగా చాలా ఏళ్లుగా ఆ దేశానికి భారత్ వెళ్లలేదు. కానీ ఇప్పుడు ఎట్టకేలకు పాక్ గడ్డపై డేవిస్ కప్ సమరంలో పాల్గొనేందుకు రెడీ అయింది. ప్రపంచ గ్రూప్–1 పోరులో భాగంగా ఇస్లామాబాద్ వేదికగా 3–4 తేదీల్లో పాకిస్థాన్తో తలపడనుంది. ఇప్పటివరకు ఆ జట్టుతో ఏడుసార్లు తలపడిన భారత్ ఒక్కసారి కూడా పరాజయాన్ని అందుకోలేదు.

దీంతో గ్రాస్ కోర్టులో జరుగుతున్న ఈ పోరులో ఇప్పుడు భారతే ఫేవరెట్గా బరిలో దిగుతోంది. మొదటి రోజు రామ్కుమార్ రామనాథన్కు తోడు శ్రీరామ్ బాలాజీ సింగిల్స్లో తలపడనున్నాడు. నికీ పూంచా రూపంలో మరో సింగిల్స్ ప్లేయర్ అందుబాటులో ఉన్నప్పటికీ గ్రాస్ కోర్టులో అతడి కన్నా బాలాజీనే మెరుగని టీమ్ మేనేజ్మెంట్ భావించింది.

ఇకపోతే పాకిస్థాన్ను మరీ కొట్టి పారేయలేం. అసిమ్ ఖురేషి, అకీల్ ఖాన్ రూపంలో ఆ జట్టులో అనుభవజ్ఞులైన ప్లేయర్స్ ఉన్నారు. శనివారం తొలి సింగిల్స్ మ్యాచ్లో రామ్కుమార్తో అసిమ్ ఖురేషి, రెండో సింగిల్స్లో శ్రీరామ్ బాలాజీతో అకీల్ ఖాన్ పోటీపడనున్నారు.

ఆదివారం డబుల్స్లో సాకేత్ మైనేని–యుకి బాంబ్రి ద్వయం బర్కతుల్లా–ముజామిల్ మొర్తజాతో తలపడనున్నారు. అదే రోజు రివర్స్ సింగిల్స్లో రామ్కుమార్తో అకీల్, శ్రీరామ్తో ఖురేషి తలపడతారు. ఇస్లామాబాద్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ను నేరుగా ఎంపిక చేసిన 500 మంది అతిథులు, అభిమానులు మాత్రమే చూడబోతున్నారు. చివరిగా 1964లో పాకిస్థాన్లో ఆడినప్పుడు భారత్ 4–0తో ఘన విజయం సాధించింది. ఇక 2019లో తటస్థ వేదికలో ఆడినప్పుడు ఆఖరిగా అంతే తేడాతో దాయాదిని ఓడించింది.

# మపాకా... మజాకా...

**ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి**

**అండర్-19 వరల్డ్కప్‌లో దూసుకొస్తున్న యువ తారలు**

**సాధ్యం కాని రికార్డును సొంతం చేసుకున్న**

**సౌతాఫ్రికా పేస్ బౌలర్ క్వేనా మపాకా**



అండర్–19 వరల్డ్కప్ లో యువ తారలు దూసుకొస్తున్నారు. ఇప్పటికే భారత్ తరవున ముషీర్ ఖాన్ వరుస సెంచరీలతో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. ఇప్పుడు దక్షిణాఫ్రికా బౌలర్ సరికొత్త చరిత్ర లిఖించాడు. అండర్ 19 ప్రపంచకప్ చరిత్రలో ఇప్పటివరకూ ఏ క్రికెటర్కు సాధ్యం కాని రికార్డును సౌతాఫ్రికా పేస్ బౌలర్ క్వేనా మపాకా నెలకొల్పాడు. శ్రీలంకతో జరిగిన జరిగిన మ్యాచ్లో మసాకా ఆరు వికెట్లు నేలకూల్చి ఈ ఘనత సాధించాడు. ఈ ప్రపంచకప్లో మసాకాకు ఇది మూడోసారి అయిదు వికెట్ల ప్రదర్శన. అండర్–19 ప్రపంచకప్ చరిత్రలో ఇప్పటివరకు ఏ బౌలర్ సింగిల్ ఎడిషన్లో మూడుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శనలు చేయలేదు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్లో 34 పరుగులు ఇచ్చి అయిదు వికెట్లు తీసిన మసాకా... వెస్టిండీస్పై 38 పరుగులు ఇచ్చి అయిదు వికెట్లు తీశాడు. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఐదు మ్యాచ్లు ఆడిన మపాకా 18 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్గా కొనసాగుతున్నాడు. 17 ఏళ్ల లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అయిన మపాకా బుల్లెట్ వేగంతో నిప్పులు చెరిగే బంతులు సంధిస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను నిశ్శేష్ఠులను చేస్తున్నాడు. ఇటీవలే జస్ప్రీత్ బుమ్రా కంటే వేగంగా యార్కర్లు సంధిస్తానని మసాకా సవాల్ కూడా చేశాడు.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే...

మపాకా ఆరు వికెట్లతో చెలరేగడంతో ఈ మ్యాచ్లో శ్రీలంకపై దక్షిణాఫ్రికా 119 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసింది. ప్రిటోరియస్ (71), రిలే నార్టన్ (41 నాటౌట్) రాణించారు. లంక బౌలర్లలో విశ్వ లహీరు, తరుపతి, వడుగే తలో రెండు వికెట్లు పడగొట్టారు. మమాత్రవు లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక మపాకా ధాటికి 113 పరుగులకే కుప్పకూలి చిత్తుగా ఓడింది. మపాకా ఆరు, రిలే నార్టన్ నాలుగు వికెట్లు పడగొట్టాడు.

చెలరేగుతున్న ముషీర్

ఈ ప్రపంచకప్లో ఇప్పటికే రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో కదం తొక్కిన ముషీర్ ఖాన్ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ప్రస్తుత వరల్డ్కప్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గానూ ముషీర్ నిలిచాడు. ఇప్పటివరకు 4 మ్యాచ్లు ఆడి 81.25 సగటున 2 సెంచరీలు, ఓ హాఫ్ సెంచరీలతో 325 పరుగులు చేశాడు.

రెండు శతకాలు.. ఒక అర్ధ శతకం

అండర్ 19 ప్రపంచకప్లో ఐర్లాండ్పై 118 పరుగులు చేసిన ముషీర్... న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో 131 పరుగులు చేశాడు. ఈసెంచరీలతో ముషీర్ ఒకే ప్రపంచకప్ ఎడిషన్లో ఒకటికంటే ఎక్కువ సెంచరీలు చేసిన రెండో భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా సీనియర్ ఆటగాడు శిఖర్ ధవన్ మాత్రమే సింగిల్ వరల్డ్కప్ ఎడిషన్లో రెండు సెంచరీలు చేశాడు. ఇప్పుడు రెండు సెంచరీలు చేసిన ముషీర్.. శిఖర్ రికార్డును సమం చేశాడు. న్యూజిలాండ్పై సెంచరీతో ముషీర్ మరో ఘనతను కూడా సాధించాడు.


# హెడ్‌ను పక్కన పెట్టిన ఆసీస్..

వరల్డ్ కప్ ఫైనల్లో అదరగొట్టిన ట్రావిస్ హెడ్ను ఆసీస్ జట్టు పక్కన పెట్టింది. టెస్టుల నుంచి రిటైర్ అవుతానంటూ బోర్డుకు విజ్ఞప్తి చేసిన బంగ్లా ఆటగాడు తస్కిన్. పాక్ క్రికెట్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలపై ఆందోళన వ్యక్తంచేసిన ఆ జట్టు మాజీ సారథి మిస్బా.. ఇలాంటి క్రికెట్ విశేషాలు మీ కోసం..



వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో సెంచరీతో ఆసీస్ను గెలిపించిన ట్రావిస్ హెడ్ను టెస్టు సిరీస్కు మేనేజ్మెంట్ పక్కన పెట్టేసింది. ఫామ్ కోల్పోయిన హెడ్కు విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయించినట్లు బోర్డు ప్రతినిధులు పేర్కొన్నారు. విండీస్తో రెండో టెస్టులో గోల్డెన్ డక్గా పెవిలియన్కు చేరాడు. రెండు ఇన్నింగ్స్లోనూ పరుగులు చేయలేకపోయాడు. విండీస్తో తొలి వన్డేలోనూ కేవలం నాలుగు పరుగులకే ఔటై నిరాశపరిచాడు. దీంతో అతడిని పక్కన పెట్టేసిన బోర్డు.. జట్టులోకి మరో ఆటగాడి పేరును ఇంకా చేర్చలేదు. దేశవాళీ క్రికెట్లో అదరగొట్టేస్తున్న జేక్ ఫ్రేజర్ మెక్గుర్క్ను తీసుకొనే అవకాశం ఉంది.

## ప్లీజ్.. నాకు అనుమతి ఇవ్వండి: తస్కిన్




టెస్టు క్రికెట్ నుంచి వీడ్కోలు పలకాలని బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ తస్కిన్ అహ్మద్ భావిస్తున్నాడు. కేవలం పరిమిత ఓవర్ల క్రికెట్పై దృష్టిసారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు బీసీబీ ఛైర్మన్ జలాల్ యునుస్ ఓ ప్రకటన చేశారు. తస్కిన్ నుంచి మాకు ఓ విజ్ఞప్తి వచ్చింది. సుదీర్ఘ ఫార్మాట్ను ఆడేందుకు సుముఖంగా లేనని చెప్పాడు. ఇప్పుడు బీపీఎల్ జరుగుతోంది. ఇది ముగిశాక అతడితో ప్రత్యేకంగా భేటీ అవుతాం. ఈవిషయంపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం అని యునుస్ వెల్లడించారు.

## పీసీబీ ప్రణాళికలేంటో అర్థం కావడం లేదు: మిస్బా



స్వల్పకాలిక ప్రణాళికలతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలు ఎలాంటి ఫలితాలు ఇస్తాయోనని మాజీ కెప్టెన్ మిస్బా ఉల్ హక్ ఆందోళన వ్యక్తంచేశాడు. ఒకసారి బోర్డు పాలసీలను చూస్తే మీకే అర్థమవుతుంది. విదేశీ కోచ్ల సంగతి పక్కనపెట్టండి. స్వదేశీ కోచ్లే పీసీబీతో పని చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఎప్పుడైనా సరే దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలి. ఆటగాళ్లకు, సెలక్టర్లకు తగినంత సమయం ఇస్తేనే మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. దురదృష్టవశాత్తూ పాక్ క్రికెట్లో మాత్రం నాయకత్వం మారినప్పుడల్లా అన్నీ మారిపోతాయి అని మిస్బా వ్యాఖ్యానించాడు.

# నేను బ్రతికే ఉన్నా...



వెరైటీ పబ్లిసిటీ స్టంట్... పబ్లిసిటీ స్టంటా.. అంటూ అందరూ నోర్లు తెరుస్తున్నారు. బాలీవుడ్ నటి, మోడల్ పూనమ్ పాండే మరణించిందన్న వార్త అందరినీ షాక్ కు గురి చేసిన విషయం తెలిసిందే. నిన్నటి నుంచి సోషల్ మీడియా అంతా ఎక్కడ చూసినా ఆమె ఫొటోలు, వీడియోలే కనిపించాయి. అందరూ ఆర్ఐపి పోస్టులు పెడుతూ సంతాపం తెలిపారు. చాలా మంది సర్వైకల్ క్యాన్సర్ కోసం కూడా తెలుసుకున్నారు. తాజాగా పూనమ్ పాండే నుంచి ఒక షాకింగ్ మెసేజ్ వచ్చింది. తాను బతికే ఉన్నానంటూ పోస్ట్ పెట్టింది పూనమ్. తనకు ఎలాంటి క్యాన్సర్ లేదని పేర్కొంది. సర్వైకల్ గురించి అవగాహన కల్పించ డం కోసమే అలా చేశానని వీడియో రిలీజ్ చేసింది. మీ అందరితో ఒక ముఖ్యమైన విషయాన్ని పంచుకోవాలని నేను భావిస్తున్నాను. నేను బతికే ఉన్నాను. గర్భాశయ క్యాన్సర్తో నేను ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో లేదు. కానీ ఈ వ్యాధిని ఎలా ఎదుర్కోవాలో తెలియక పోటవటం వల్ల వేలాది మంది మహిళలు చనిపోయారు కొన్ని ఇతర క్యాన్సర్ల మాదిరిగా కాకుండా సరైన చికిత్స తీసు కుంటే గర్భాశయ క్యాన్సర్ పూర్తిగా నివారించదగినది. హెచ్పివి వ్యాక్సిన్ ను ముందస్తుగా తీసుకుంటే దీనిని ఎదుర్కోవచ్చు. ఈ వ్యాధితో ఎవరూ తమ ప్రాణాలను కోల్పోకుండా చూసుకునే మార్గాలు వైద్యశాస్త్రంలో ఉన్నాయి. గర్భాశయ క్యాన్సర్ విషయంలో ప్రతి మహిళ తీసుకోవలసిన చర్యల గురించి అందరికీ తెలిసేలా చేద్దాం అని పూనమ్ పాండే తెలిపింది. అయితే పూనమ్ మృతి విషయంలో మొదటి నుంచి అందరిలో అనుమా నాలు రేకెత్తాయి. ఆమె నిజంగానే చనిపోయిందా అనే చర్చ జోరుగా సాగింది. ఎందుకంటే ఎవరైనా సెలబ్రిటీలు మరణిస్తే వారి ఇంటికి నటులు, బంధుమిత్రులు వస్తారు. మీడియా అంతా అక్కడే ఉంటుంది. కానీ పూనమ్ పాండే ఇంటి దగ్గర అలాంటిదేమీ కనపడలేదు.

# మార్చి 1న ఆపరేషన్ వాలెంటైన్



టాలీవుడ్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మేడిన్ బాలీవుడ్ ప్రాజెక్ట్ 'ఆపరేషన్ వాలెం టైన్' అద్భుతమైన పోస్టర్లు, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ యాక్షన్ థ్రిల్లర్గా ప్రామిస్ చేసిన గ్రిప్పింగ్ టీజర్, రిపబ్లిక్ డేకి ముందు దేశభక్తి జ్వాలని రగిలించిన ఫస్ట్ సింగిల్ వందేమాతరంతో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్ర కొత్త విడుదల తేదీని అనౌన్స్ చేశారు మేకర్స్. ఆపరేషన్ వాలెంటైన్ మార్చి 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. మిక్కీ జె మేయర్ స్కోర్ చేసిన మొదటి సింగిల్ వాఘా బోర్డర్లో లాంచ్ చేశారు. మరో నెలలో సినిమా థియేటర్లలోకి రానుంది కాబట్టి, ప్రమోషన్స్ను మరింత దూకుడుగా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్గా కనిపించనుంది. ఆపరేషన్ వాలెంటైన్ చిత్రం దేశం లోని వైమానిక దళ వీరుల అలుపెరగని పోరాటాని, దేశాన్ని రక్షిం చడంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్ల అద్భుతంగా చూపించబో తుంది. ఆపరే షన్ వాలెంటైన్ కుశక్తి ప్రతాప్ సింగ్ హుడా దర్శకత్వం వహించారు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేష నల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు, గాడ్ బ్లెస్ ఎంటర్టైన్మెంట్, నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు.

## ఈగల్ క్లాసిక్ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్



మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 9న ఈగల్ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ 'ఈగల్' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ధమాకా మాస్ ఎంటర్ టైనర్ ఐతే.. ఈగల్ చాలా క్లాసిక్ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్. ఇందులో ఎంటర్ టైన్మెంట్ ఫేస్ మాస్ వుంది. ఈగల్ కంటెంట్ అద్భుతంగా వుంటుంది. ఆడియన్స్ ని అలరించే చాలా మంచి ఎలిమెంట్స్ వున్నాయి. ఖచ్చితంగా ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. రవితేజ గారు సరికొత్తగా కనిపించబోతున్నారు. కథ, మెసేజ్, యాక్షన్, సాంగ్స్ అన్నీ ఎక్స్ ట్రార్డినరీ వుంటాయి. రవితేజగారితో మాకు ఎక్స్ ట్రార్డినరీ రిలేషన్ షిప్ వుంది. ఆ రిలేషన్ షిప్ తోనే ఆయనతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాం. కార్తీక్ ఘట్టమనేని గారితో ఎప్పటినుంచో మా అనుబంధం వుంది. ధమాకా జరుగుతున్న సమయంలోనే ఈ ప్రాజెక్ట్ ప్లాన్ చేశాం. 'ఈగల్' ని అద్భుతంగా తీశారు. మా నిర్మాణంలో మరో సినిమా చేస్తున్నాం. త్వరలోనే అనౌన్స్ చేస్తాం. పరిశ్రమ మేలుని దృష్టిలో పెట్టుకొని ఆ నిర్ణయం తీసుకున్నాం. ట్రేడ్ విషయానికి వస్తే అప్పుడు మేము సెకండ్ బెస్ట్.. ఇప్పుడు నెంబర్ వన్. మిగతా చిత్రాలు వేటి రీచ్ వాటికి వున్నాయి. మినిమం 15 సినిమాలు విడుదలౌతాయి. ఇవి పోస్ట్ ప్రొడక్షన్ లో వున్నాయి. ప్రొడక్షన్ లో దాదాపు 6 చిత్రాలు వున్నాయి. ఇవి కాకుండా ఈటీవీవిన్ కోసం కొన్ని చిత్రాలు నిర్మాణం అవుతున్నాయి. అలాగే దాదాపు నాలుగు సినిమాలు అమెరికాలో చేస్తున్నాం. ప్రతి నెల మా నుంచి ఒక చిత్రం విడుదల కానుంది. ఈ ఏడాది 50 చిత్రాల మైలు రాయిని అందుకుంటామని భావిస్తున్నాం.

## హీరో హీరోయిన్ ఫస్ట్లుక్



దివ్యా ఖోస్లా కుమార్ యొక్క తదుపరి తెలుగు, హిందీ చిత్రం 'హీరో హీరోయిన్', ప్రకటన నాటి నుండే అందరి దృాఎష్టిని ఆకర్షిస్తోంది. కొన్ని రోజుల క్రితం విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ కు అపూర్వమైన స్పందన లభించింది. త్వరలోనే పెద్ద స్క్రీన్లపై ఈ చిత్రాన్ని చూడటా నికి ఆసక్తిని కనబరుస్తున్నారు. మేకర్స్ దివ్య 2 వ లుక్ పోస్టర్ను విడుదల చేయడంతో పాటు హైదరాబాద్లో ఈ చిత్రం యొక్క మొదటి షెడ్యూల్ షూటింగ్ను ప్రారంభించారు. టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ,' 'ప్యాడ్మాన్,' మరియు 'పరి' వంటి విప్లవాత్మక చిత్రాల రూపకల్పన ద్వారా పేరుగాంచిన ప్రముఖ నిర్మాత ప్రేరణా అరోరా 'హీరో హీరోయిన్,' ఈ తెలుగు-హిందీ చిత్రం రూపొందిస్తున్నారు. సురేష్ కృష్ణ దర్శకత్వం వహిం చిన ఈ చిత్రం ఆన్-స్క్రీన్ రొమాన్స్ నిజ జీవిత ప్రేమగా మారే స్క్రిప్ట్ లేని ప్రయాణాన్ని అన్వేషిస్తుంది. కొన్ని రోజుల క్రితం సూపర్ గ్లామరస్ దివ్యా ఖోస్లా కుమార్తో కూడిన మొదటి పోస్టర్ను విడుదల చేయడంతో అభిమానులు మరియు పరిశ్రమలో ఉత్సాహం స్పష్టంగా కనిపించింది దివ్య యొక్క ఫస్ట్ లుక్ చిక్ మరియు క్లాస్సి దివాను అందించగా, రెండవ పోస్టర్ మనలను మీనా కుమారి మరియు వైజయంతిమాల యుగంలో పూర్తి గాంభీర్యంతో వెనక్కి తీసుకువెళ్లడం ఖాయం, ముగుస్తున్న కథనంతో గ్లామర్ను సజావుగా మిళితం చేసే విజువల్ ట్రీట్ను వాగ్దానం చేస్తుంది.

## షరతులు వర్తిసాయి టీజర్



చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న షరతులు వర్తిస్తాయి సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా టీజర్ విడుదల కార్యక్రమాన్ని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ముఖ్య అతిథిగా హైదరాబాద్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు వేణు ఊడుగుల, మామిడి హరికృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ - మామిడి హరికృష్ణగారితో నాకు బలగం సినిమా చేసిన టైమ్లో పరిచయం ఏర్పడింది. ఒకసారి రవీంద్రభారతికి తీసుకెళ్లి వాళ్లు చేసే ట్రైనింగ్ కార్యక్ర మాలు చూపించారు. సినిమా ఇండస్ట్రీలోకి రావాలనుకునే ఔత్సాహికులకు వాళ్లు కల్చరల్ డిపార్ట్ మెంట్ ద్వారా ఇస్తున్న ట్రైనింగ్, ఇతర కార్యక్రమాల గురించి తెలిసి హ్యాపీగా ఫీలయ్యా. మేము మా దగ్గరకు వచ్చే రైటర్స్, డైరెక్టర్స్కు అవకాశాలు ఇస్తుంటాం. అయితే వీళ్లు మంచి ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమాలు చేపట్టారు. ఒక మంచి కాన్సెప్ట్ తీసుకుని షరతులు వర్తిసాయి సినిమాను రూపొందించారు. సాంగ్, టీజర్ చూశాను. బాగున్నాయి. బలగం కంటే ఎక్కువగా తెలంగాణ నేటివ్ తో తెరకెక్కించారు. ఇదొక మంచి సినిమా అవుతుందని ఆశిస్తున్నా. మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

## ముఖ్యగమనిక సక్సెస్ కావాలి

- బన్నీవాసు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తం శెట్టి హీరోగా నటిస్తోన్న సినిమా 'ముఖ్య గమనిక'. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో లావణ్య హీరోయిన్గా నటిస్తోంది. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'ఆ కన్ను చూపుల్లోనా..'కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీవల రిలీజైన ముఖ్య గమనిక టీజర్ యూట్యూబ్లో 12లక్షలకి పైగా వ్యూస్ సాధించింది. దీంతో ప్రేక్షకుల్లో ట్రైలర్పై మరింత ఇంట్రెస్ట్ క్రియేటైంది...తాజాగా ఈ మూవీ ట్రైలర్ను బ్లాక్బస్టర్ ప్రొడ్యూసర్ బన్నీవాసు రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా...ప్రముఖ నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ - "నేను ఈ రోజు ఇక్కడికి వచ్చానంటే మొదటి కారణం విరాన్..రెండో కారణం ఒక కొత్త టీమ్ అంతా కలిసి సినిమా చేశారు కాబట్టి..నేను, ఈ రోజు గీతా ఆర్ట్స్ ఫ్యామిలీ అని పిలుచుకునే ఐదారు మంది నిర్మాతలం అందరం కూడా ఒక రోజు ఇలా వచ్చిన వాళ్లమే..ఈ రోజుల్లో సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్స్ చాలా ఉంది. దాని ద్వారా సినిమాను రీచ్ అవడం ఈజీ అయింది.. కాని నేను ఇలాంటి ఒక స్టేజీ మీద నిలబడడానికి దాదాపు 17 సంవత్సరాలు పట్టింది.

## లక్కీ భాస్కర్ ఫస్ట్ లుక్



ప్రఖ్యాత నటుడు, మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి వారసుడిగా కెరీర్ను ప్రారంభించిన దుల్కర్ సల్మాన్.. అనతి కాలంలోనే తన ప్రత్యేకతను చాటుకొని, వివిధ భాషల ప్రేక్షకుల మనసు గెలుచుకొని పాన్-ఇండియా నటుడిగా ఎదిగారు. గత 12 సంవత్సరాలుగా తన నటనతో ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న దుల్కర్.. ఇప్పటికే చిరస్థాయిగా నిలిచిపోయే పలు చిత్రాలను అందించారు. దుల్కర్ సల్మాన్ తన తదుపరి చిత్రం 'లక్కీ భాస్కర్' కోసం.. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అద్భుతమైన చిత్రాలను అందించే ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్తో చేతులు కలిపారు. వినోదభరితమైన మరియు హృాఎదయాన్ని కదిలించే కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రచయిత, దర్శకుడు వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నటుడిగా దుల్కర్ సల్మాన్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, 'లక్కీ భాస్కర్' నుండి తాజాగా మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు. మగధ బ్యాంక్లో క్యాషియర్గా పని చేస్తున్న లుక్లో దుల్కర్ కనిపిస్తున్నారు. 80ల కాలం నాటి బొంబాయి(ముంబై) నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోందని మేకర్స్ తెలిపారు.

## ఎమోషనల్ జర్నీగా యాత్ర-2



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేదల కష్టనష్టాలను తెలుసుకుని వాటిని తీర్చటానికి చేసిన పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా యాత్ర. దీనికి కొనసాగింపుగా రూపొందిన చిత్రం యాత్ర 2. వై.ఎస్.ఆర్ పాత్రలో మలయాళ స్టార్ మమ్ముట్టి నటించగా ఆయన తనయుడు వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వై.ఎస్. జగన్ పేదల కోసం చేసిన పాదయాత్ర ఆధారంగా యాత్ర 2 చిత్రాన్ని రూపొందించారు. ఫిబ్రవరి 8న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా యాత్ర 2 ట్రైలర్ను మేకర్స్ విడుదల చేశారు. పుట్టుకతో చెవుడు ఉందన్న దాని వల్ల మాటలు కూడా రావు. ఏదో మెషిన్ పెడితే వినపడి మాటలు వస్తాయని డాక్టర్లు చెప్పారన్నా, మాకు అంత స్థోమత లేదు అంటూ ఓ పేద మహిళ వై.ఎస్.ఆర్ దగ్గర తన సమస్యను చెప్పుకుంటుంది. అయితే ఆయన సెక్రటరీ ఓ వ్యక్తి మీదనే అంత ఖర్చు పెడితే రాష్ట్ర బడ్జెట్ ప్రకారం కష్టమని చెబుతారు. నువ్వు చెప్పింది కరెక్టేనయ్యా నాకు అర్థమైంది. కానీ మనం చేయలేమనే మాట ఈ పాపకి అర్థమయ్యేలా చెప్పు అనే ఎమోషనల్ సీన్తో ట్రైలర్ ప్రారంభమైంది. ఆ తర్వాత వై.ఎస్.ఆర్ మరణం.. తర్వాత జరిగిన పరిణామాల క్రమంలో జగన్ ఓదార్పు యాత్ర, దాని వల్ల ఆయన ఎదుర్కొన్న పరిస్థితులను చూపెడుతూ చివరల్లో ఓ కళ్లు కనపడని వ్యక్తి వై.ఎస్.జగన్ పాత్రధారి జీవాతో మాట్లాడుతూ నువ్వు మా వై.ఎస్.ఆర్ కొడుకువన్నా..మాకు నాయకుడిగా నిలబడు అని చెప్పటం.. నేను విన్నాను.. ఉన్నాను అంటూ జీవా చెప్పే మరో ఎమోషనల్ డైలాగ్తో ట్రైలర్ పూర్తవుతుంది. 20009 నుంచి 2019 మధ్య కాలంలో వై.ఎస్.జగన్ ఎదుర్కొన్న రాజకీయ, మానసిక సంఘర్షణలను యాత్ర 2లో చక్కగా ఆవిష్కరించారని, ఎమోషన్స్ పీక్స్లో హృాదయాలను కదిలించేలా ఉండబోతున్నాయని ట్రైలర్తో అర్థమవుతుంది. మహి వి రాఘవ్ దర్శకత్వంలో త్రీ ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్, శివ మేక సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం యాత్ర 2 చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాగ్రౌండ్ స్కోర్, మది సినిమాటోగ్రఫీ సన్నివేశాలను మరో రేంజ్లో ఎలివేట్ చేస్తున్నాయి.

## అంబాజీపేట మ్యారేజి బ్యాండు

### విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు



యంగ్ హీరో సుహాస్ తన ఖాతాలో మరో సూపర్ హిట్ మూవీ చేర్చుకున్నారు. ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ అంబాజీపేట మ్యారేజి బ్యాండు ఇవాళ ప్రేక్షకుల ముందుకొచ్చి అన్ని చోట్ల నుంచీ సక్సెస్ ఫుల్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు దుశ్యంత్ కటికినేని రూపొందిం చారు. శివాని నాగరం హీరోయిన్గా నటించగా..శరణ్య ప్రదీప్, నితిన్కీ రోల్స్ చేశారు. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా సక్సెస్ మీట్ను హైదరాబాద్ గీతా ఆర్ట్స్ కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ - అంబాజీపేట మ్యారేజి బ్యాండు టీమ్ నా దగ్గరకు వచ్చి మనం సక్సెస్ సెల బ్రేషన్స్ చేసుకోవాలి అన్నప్పుడు చాలా సంతోషమేసింది. ఈ సినిమా రషెస్ చూసినప్పుడు, నిన్న ఫస్ట్ కాపీ చూశాక ఇది చాలా మంచి సినిమా, సక్సెస్ కావాలి అనిపించింది. యాక్షన్, ఇతర అనవసర ఎలిమెంట్స్ లేకుండా స్వచ్ఛంగా ఒక కథ చెప్పారు. ఇటీవల కాలంలో అక్కా తమ్ముడి మధ్య ఎమోషన్స్ తో సినిమా రాలేదు. శరణ్య అక్క క్యారెక్టర్ లో అద్భుతంగా నటించింది. ఇంటర్వెల్ టైమ్కు సుహాస్ యాక్టింగ్ చూస్తుంటే ఈ కుర్రాడు ఏం నటిస్తున్నాడు రా అనిపించింది. అంత సహజంగా నటించాడు. మనకున్న అతి కొద్ది మంది న్యాచురల్ యాక్టర్స్లో సుహాస్ ఉంటాడు. చాలా పైకి వస్తాడు. ఇక చేయబోయే సినిమాలు కూడా గుడ్ ప్రాజెక్ట్స్ చేస్తున్నాడు. శివాని కూడా తన క్యారెక్టర్స్ కు తగినట్లు చేసింది.

## హనీమూన్ ఎక్స్ప్రెస్లోని రెండో పాట



ఎన్ ఆర్ ఐ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్యరావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్ గా నటించిన చిత్రం హనీమూన్ ఎక్స్ప్రెస్. తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కె కె ఆర్ మరియు బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీని నిర్మించారు. అయితే కళ్యాణి మాలిక్ పుట్టిన రోజు సంద ర్భంగా ఆయన స్వరపరిచిన మరో రొమాంటిక్ పాట 'ప్రేమ' ను బాహుబలి విజయేంద్ర ప్రసాద్ గారు విడుదల చేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అందమైన ప్రేమ గీతానికి అనురాగ్ కులకర్ణి తన గాత్రంతో ప్రాణం పోశారు. అయితే ఈ వేడుకకి పలువురు సినీప్రముఖులు ఆర్పిపట్నాయక్, గోపిమోహన్, చైతన్యప్రసాద్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమ్మర్ లో లవ్ గురు

వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్ చేస్తూ సౌత్ ఫిలిం ఇండస్ట్రీలో హీరోగా ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన తొలిసారి రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్లో నటి స్తున్న రోమియో మూవీ తెలుగులో లవ్ గురు పేరుతో ప్రేక్షకుల ముం దుకు రాబోతోంది. ఈ సినిమాలో మృణాళిని రవి హీరోయిన్గా నటిస్తోంది. లవ్ గురు సినిమాను విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొ రేషన్ బ్యానర్ పై మీరా విజయ్



ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మిస్తు న్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇవాళ లవ్ గురు సినిమా రిలీజ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. సమ్మర్ లో ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. శోభనం రోజు గదిలో భర్త ఆశ్చర్యపోతూ చూస్తుండగా..భార్య రమ్ కలిపి ఇవ్వడాన్ని పోస్టర్ లో రివీల్ చేశారు. భార్య భర్తలుగా విజయ్ ఆంటోనీ, మృాఎణాళిని రవి క్యారెక్టర్స్ ఎలా ఉండబోతున్నాయి అనేది ఇలా సింబాలిక్ గా పోస్టర్ ద్వారా చూపించారు. త్వరలో లవ్ గురు సినిమా రిలీజ్ డేట్ ను చిత్రబృాఎందం ప్రకటించనున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.